అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 12-10-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 281 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

డిసెంబర్ 27న సింగరేణి ఎన్నికలు

- హైకోర్టు ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సింగరేణి కార్మిక సంఘం (గుర్తింపు సంఘం) ఎన్నికలను డిసెంబర్ 27న నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఓటర్ల లిస్టును నవంబర్ 30 నాటికి సిద్ధం చేయాలని ఆదేశించింది. ఓటర్ల లిస్టును కేంద్ర కార్మిక శాఖకు సింగరేణి యాజమాన్యం అందజేయాలని ఆదేశించింది. ఎన్నికలు వాయిదా వేయాలన్న ప్రభుత్వ వినతిని అనుమతిస్తున్నామని, మార్పు చేసిన తేదీలకు అనుగుణంగా చేస్తామని ...13లో



కలెక్టర్లు, ఎస్పీలపై బదిలీ వేటు

నేటి సాయంత్రానికి ప్యానెల్ పంపాలని ఈసీ ఆదేశం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలువురు కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లపై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అధికారులు ఈ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. దానికి తోడు పలు రాజకీయపార్టీలు కూడా ఉన్నతాధికారుల్ని బదిలీ చేయాలని సీఈసీకి ఫిర్యాదు చేశాయి. ఈనేపథ్యంలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్ని బదిలీ చేయాలనీ, దీనికి సంబంధించి గురువారం సాయంత్రం ఐదు గంటల లోపు ఆయా అధికారుల్ని ప్యానెల్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది.

బదిలీ వేటుకు గురైన వారిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీశ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ ...2లో

సారూ.. మాకేం చేశారు?

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

జీతాలు ఆలస్యం

- 3 డీఏలు పెండింగ్
- సీపీఎస్ రద్దుపై దాటవేత
- కంటితుడుపుగా 5 శాతం ఐఆర్
- బదిలీలు, ఉద్యోగోన్నతుల్లేక ఉపాధ్యాయుల్లో అసంతృప్తి
- రెండో పీఆర్సీ కమిటీ ఏర్పాటుపై మాత్రమే సానుకూలత
- ఎన్నికల్లో ఏం చేస్తారో?



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంప్లాయీ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందని సీఎం కేసీఆర్, మంత్రులు పలు సందర్భాల్లో చెప్తుంటారు. కానీ ఉద్యోగుల్లో మాత్రం ఆ భావన కనిపించడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకటో తేదీన జీతాలు వచ్చే పరిస్థితి ఉండేదనీ, ప్రత్యేక రాష్ట్రంలో ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఉద్యోగులు వాపోతున్నారు. ఒక్కో జిల్లాలో ఒక్కో తేదీన జీతాలొస్తున్నాయి.

ఇంకోవైపు ఎంప్లాయీ ఫ్రెండ్లీ ప్రభుత్వంలో మూడు కరువు భత్యం (డీఏ)లు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగులకు గతేడాది జులై నుంచి 3.64 శాతం, ఈ ఏడాది జనవరి నుంచి 3.64 శాతం, జులై నుంచి 3.64 శాతం కలిపి మొత్తం 10.92 శాతం డీఏను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉన్నది. కానీ సర్కారు వాటిని ఇప్పటి వరకు పెండింగ్‌లోనే ఉంచింది. ఆ డీఏలు మంజూరు చేశాక, పీఆర్సీ కమిటీ ఏర్పాటు, మధ్యంతర భృతి (ఐఆర్)పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఉద్యోగులంతా ఆశించారు. కానీ ప్రభుత్వం ఉద్యోగులందరికీ షాక్ ఇచ్చింది. డీఏల ప్రస్తావన లేకుండానే రెండో పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడంతోపాటు ఐదు శాతం ఐఆర్‌ను ప్రకటించింది. పీఆర్సీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూనే ఐదు శాతం ఐఆర్ పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిపై పునరాలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఐఆర్ సవరణకు అవకాశం లేదు. దీంతో ఉద్యోగులకు ఐదు శాతం ఐఆర్ అమలయ్యే అవకాశమున్నది. అక్టోబర్ జీతంతో ఐఆర్‌ను కలిపి నవంబర్‌లో ప్రభుత్వం చెల్లించనుంది. అయితే తొమ్మిదో పీఆర్సీలో 22 శాతం ఐఆర్, 39 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించారు.

పదో పీఆర్సీలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 27 శాతం ఐఆర్ ఇచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం 43 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించింది. తెలంగాణ మొదటి పీఆర్సీలో ఐఆర్ లేకుండానే 30 శాతం ఫిట్‌మెంట్‌ను ఇచ్చింది. ఇప్పుడు ఎన్నికలు కీలకం కావడంతో అధికార పార్టీపై ఉద్యోగుల్లో ఉన్న అసంతృప్తిని కొంతమేర తగ్గించుకునేందుకు ఐదు శాతం ఐఆర్‌ను ప్రకటించడం గమనార్హం. ఇంకోవైపు ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత నాణ్యమైన వైద్య చికిత్సనందించేందుకు రాష్ట్ర ...13లో

ఉపాధ్యాయుల్లోనూ అసంతృప్తి ఎక్కువే...

రాష్ట్రంలో ఉపాధ్యాయుల్లోనూ బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై అసంతృప్తి ఎక్కువగానే ఉన్నది. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ అసంపూర్తిగా ముగిసింది. అవి పూర్తవు తాయో, లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఇంకోవైపు317 జీవో సమస్య తీవ్రంగా ఉన్నది. స్థానికులుగా ఉన్న ఉపాధ్యాయులను ...13లో

ఇజ్రాయిల్ వైఖరే కారణం

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల విమర్శ

- అనేక దేశాల్లో పాలస్తీనాకు విశాల ప్రజా మద్దతు



జెరూసలేం : గాజాలో తాజాగా నెలకొన్న పరిణామాలు, హమస్ సాగిస్తున్న పోరుకు ప్రధాన బాధ్యత ఇజ్రాయిల్ ఆక్రమణ శక్తులదేనని ప్రపంచవ్యాప్తంగా గల కమ్యూనిస్టు పార్టీలు పేర్కొన్నాయి. పాలస్తీనా పీపుల్స్ పార్టీ ఆదివారం ఒక ప్రకటన చేస్తూ, పాలస్తీనా ప్రజలు తమ చట్టబద్ధమైన హక్కులను పొందకపోతే ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతి, భద్రత, సుస్థిరతలు సాధించలేమని తాజా ఘర్షణలు రుజువు చేశాయని పేర్కొంది. నెతన్యాహు ప్రభుత్వం అనుసరిస్తున్న నేరపూరితమైన ఆక్రమణ విధానాన్ని ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ (ఎంకెఐ) తీవ్రంగా విమర్శించింది. తూర్పు జెరూసలేంతో సహా వెస్ట్ బ్యాంక్‌లో అక్రమ ఆక్రమణలను తక్షణమే ఇజ్రాయిల్ నిలుపుచేయకపోతే ఈ ప్రాంతంలో శాంతి వుండదని బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి రాబర్ట్ గ్రిఫిత్ పేర్కొన్నారు. గాజా స్ట్రిప్‌ను నులిమివేయడానికి పాల్పడుతున్న చర్యలను తక్షణమే విరమించాలన్నారు. పాలస్తీనియన్లకు ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులు సంఘీభావ ...2లో

నియంత భయపడుతున్నారు

- ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతల అరెస్టులు మరిన్ని జరగొచ్చు
- ఇలాంటి చర్యల ద్వారా 'ఇండియా'ను బలహీనపరచలేరు:

శివసేన నేత సంజయ్ రౌత్



ముంబయి : లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు మరికొందరు ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేస్తాయని శివసేన (ఠాక్రే) నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ ఆరోపించారు. 'ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తరహాలోనే రాబోయే రోజుల్లో మరికొందరు ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేస్తారు. రాజకీయవేత్త అయిన సంజయ్ సింగ్ ఎలాంటి మచ్చ లేని వ్యక్తి. అలాంటి వ్యక్తిని అరెస్ట్ చేశారు. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రతిపక్ష నేతల పట్ల ఎలా వ్యవహరించారో ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా అలాగే చేస్తోంది' అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ ...13లో

ఈసీ కీలక నిర్ణయం

- రాజస్థాన్ ఎన్నికల తేదీ 23 నుంచి 25కు మార్పు



న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీల్లో మార్పు చేసింది. నవంబర్ 23న జరగాల్సిన పోలింగ్ తేదీని నవంబర్ 25కు మారుస్తూ బుధవారం మధ్యాహ్నం ఓ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాలకు ఈ నెల 9న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిప్రకారం.. రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 23న జరగాల్సి ఉంది. ఇదేరోజు ఆ రాష్ట్రంలో దేవ్ ఉథాని ఏకాదశి. దాంతో ఆ రాష్ట్రంలో 50వేల కంటే ఎక్కువ ...13లో

ఎలక్షన్ కోడ్‌లో జోరుగా మద్యం అమ్మకాలు

రోజుకో కొత్త బెల్ట్ షాపు ఏర్పాటు

- వైన్ షాపుల కనుసన్నల్లోనే దందా
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు



నవతెలంగాణ-నరసింహుల పేట

ఎన్నికల సమీపిస్తుండటంతో గ్రామీణ ప్రాంతాలు, తండాల్లో బెల్ట్ షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మహబూబాబాద్ జిల్లా గ్రామాలు, శివారుల్లో ఈ దందా జోరుగా సాగేది. ఇప్పుడు నరసింహుల పేట చౌరస్తా ...13లో

ఫైరింజన్ సిద్ధం చేస్తున్న కాంగ్రెస్

జానారెడ్డి ఆధ్వర్యంలో ఫోర్మెన్ కమిటీ... అసంతృప్తిని చల్లార్చడమే లక్ష్యం

- నెలాఖరులోగా అభ్యర్థుల జాబితా
- 18న తుదిమెరుగులు దిద్దనున్న స్క్రీనింగ్ కమిటీ
- కొంత మంది అభ్యర్థులకు మౌఖిక ఆదేశాలు
- ముహూర్తం చూసుకుని రంగంలోకి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నది. అభ్యర్థులను ప్రకటించిన తర్వాత జరగనున్న పరిణామాలను అంచనా వేస్తున్నది. అందుకనుగుణంగా పావులు కదుపుతున్నది. నేతల అసంతృప్తిని బుజ్జగించేందుకు ఫైరింజన్‌ను (బుజ్జగింపుల కమిటీ) సిద్ధం చేస్తున్నది. పదేండ్లు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు 'డూ ఆర్ డై' అన్న రీతిలో ఉన్నాయి. మొత్తంగా టికెట్ దక్కని నేతల నుంచి తీవ్ర అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడే అవకాశం ఉంది. దీనిని చల్లార్చేందుకు పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కే జానారెడ్డి ఆధ్వర్యంలో ఫోర్మెన్ కమిటీని నియమించింది. తెలంగాణ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, నేతల మధ్య సయోధ్య కోసం హైకమాండ్ ఆయనకు ట్రబుల్ షూటర్‌గా కీలక బాధ్యతలు అప్పగించింది. జానారెడ్డితోపాటు ...5లో

ప్రభుత్వంలో కుల, లింగ వివక్ష

పుదుచ్చేరిలో దళిత మహిళా మంత్రికి అవమానం

- పదవికి రాజీనామా చేసిన చందిర ప్రియాంగ
- బీజేపీ-ఏఐఎన్ఆర్‌సి సంకీర్ణ ప్రభుత్వంపై విమర్శలు



యానాం : కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అఖిల భారత ఏఐ ఎన్ఆర్ కాంగ్రెస్-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో మహిళా మంత్రికి అవమానం ఎదరైంది. తనపై కుల, లింగ వివక్ష చూపుతున్నారని పుదుచ్చేరి రవాణా శాఖ మంత్రి ఎస్. చందిర ప్రియాంగ తన పదవికి రాజీనామా చేశారు. 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీలో ఏకైక మహిళా శాసనసభ్యురాలు చందిర ప్రియాంగ. ఈమె దళిత సమాజిక తరగతికి చెందినవారు. దీంతో దళిత సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళపై ఇలాంటి వివక్ష చూపటం పట్ల రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఆమె తన రాజీనామా లేఖను తన కార్యదర్శి ద్వారా ముఖ్యమంత్రి ఎన్. రంగసామి కార్యాలయానికి పంపారు. లేఖ తమకు అందిందనీ, అయితే అది ఆమోదించబడిందా లేదా తిరస్కరించబడిందో వెల్లడించలేదని సీఎంఓలోని వర్గాలు తెలిపాయి.

పుదుచ్చేరిలోని కారైకల్ ప్రాంతంలోని నెడున్‌కాడు రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన చందిర ప్రియాంగ సోషల్ మీడియాలో తన రాజీనామాను ప్రకటిస్తూ ఒక ప్రకటనను పోస్ట్ చేశారు. ఆమె గత 40 ఏండ్లలో పుదుచ్చేరిలో మొదటి మహిళా మంత్రి. 2021 జులైలో మంత్రివర్గంలో ఏకైక మహిళా సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, చందిర ప్రియాంగపై వివక్ష చూపటం పట్ల ఏఐఎన్ఆర్‌సీ-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రాజస్థాన్‌లో బీజేపీకి తలనొప్పి

- కాషాయపార్టీలో టికెట్ల లొల్లి

వివరాలు 5లో

ఇవేం ఎండలు!

- 40 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రలు
- సాధారణం కంటే ఐదారు డిగ్రీలు అధికం
- ఈ నెలలో లోటు వర్షపాతం




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో పొలిటికల్ హీటే కాదు వాతావరణమూ వేడెక్కింది. చలికాలంలోనూ ఎండాకాలం మాదిరిగా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. చలి స్థానాన్ని ఉక్కపోత ఆక్రమించింది. 40 డిగ్రీలకు చేరువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇది ...13లో

న్యూస్‌క్లిక్‌పై ఇక సీబీఐ వంతు

ప్రబీర్ నివాసం, కార్యాలయంలో సోదాలు

- దాడిని తీవ్రం చేసిన కేంద్రం



న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్ పై కేంద్ర ప్రభుత్వం దాడిని తీవ్రం చేసింది. గతంలో ఈడీ, ఆదాయపు పన్ను శాఖ దాడులు చేసి, దర్యాప్తు చేశాయి. న్యాయస్థానాల ముందు ఒక్క ఆరోపణనూ రుజువు చేయలేకపోయాయి. ఆ తర్వాత ఢిల్లీ పోలీసులు దాడి చేశారు. ఇప్పుడు సీబీఐ వంతు వచ్చింది. సీబీఐ రంగంలో దిగి న్యూస్‌క్లిక్ ...13లో

60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదు

- మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పాలించిన 60 ఏండ్లలో ఆ పార్టీ నేతలు ఎదిగారే తప్ప ప్రజలకు చేసిందేమి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్యా నాయక్ తన అనుచరులతో హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఫేక్ సర్వేలతో పిచ్చి ప్రయత్నాలు చేసి చిత్తుగా ఓడిపోవడం కాంగ్రెస్‌కు కొత్తేమి కాదని ఎద్దేవా చేశారు. ఏమి చేయని కాంగ్రెస్‌కు ...13లో

ఈసారైనా ఓట్లు రాల్చేనా?

50 రోజులు..40 సభలంటూ బీజేపీ హడావిడి

- 2018లో అగ్రనేతలు ప్రచారం చేసినా డిపాజిట్లు గల్లంతు
- రాష్ట్రానికి మళ్లీ క్యూ కట్టనున్న కేంద్ర మంత్రులు, సీఎంలు
- త్వరలో యూపీ, అస్సాం సీఎంల రాక





నవతెలంగాణ- హైదరాబాద్

ప్రధాని మోడీ.. కేంద్ర మంత్రి అమిత్‌షా వరుస పర్యటనలతో రాష్ట్రంలో హడావిడి చేస్తున్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాలు, అధ్యక్షుడి మార్పు తర్వాత పడినపోయిన గ్రాఫ్‌ను జాకీలు పెట్టి మరీ లేపాలని చూస్తున్నారు. 50 రోజులు..40 సభలంటూ సుడిగాలి పర్యటనలకు తెరలేపారు. అయినా, క్షేత్రస్థాయిలో పట్టులేమి ఆ పార్టీని కలవరపెడుతున్నది. యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మతో పాటు బీజేపీ పాలితరాష్ట్రాల ఇతర సీఎంలు, కేంద్ర మంత్రుల పర్యటనలు, సభలు తమకు ఓట్లు రాలుస్తాయని రాష్ట్ర నాయకత్వం కొండంత ఆశలు పెట్టుకున్నది. తెలంగాణలో 2018 ముందస్తు ఎన్నికల్లో మోడీ, అమిత్‌షా, గడ్కరీ, నడ్డా, యోగీ ఆదిత్యనాథ్, తదితర అగ్రతనేతలు, కేంద్ర మంత్రులతో ఇలాగే ఎన్నికల ప్రచారంలో తెగ తిప్పించారు. తీరా ఫలితాలు వచ్చాక చూస్తే మోడీ, అమిత్‌షా, యోగి పర్యటించిన నియోజకవర్గాల్లోనూ బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కలేదు. 2014లో ఏడు శాతం ఓట్లతో ఐదు అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్న ఆ పార్టీకి 2018కి వచ్చేసరికి ఓట్ల శాతం కూడా తగ్గింది. ఆ ఎన్నికల్లో 6.98 శాతం ఓట్లతో ఒక స్థానానికి మాత్రమే పరిమితమైంది. ఆ తర్వాత దుబ్బాకలో అధికార పార్టీలో గ్రూపు తగాదాలు, ఎంఐఎం హ్యాండివ్వడం, వంటి కారణాలతో పాటు బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు సొంత బలంతో రెండు వేల ఓట్ల లోపు ఓట్లతోనే గెలిచారు. కేసీఆర్ బీఆర్‌ఎస్ నుంచి అన్యాయంగా బయటకు గెంటేశాడు అనే ఒకే ఒక్క సానుభూతి, సొంత పలుకుబడితో ఈటల రాజేందర్ హుజూరాబాద్‌లో విజయం సాధించారు. అంతేగానీ, ఈ రెండు ఉప ఎన్నికల్లో బీజేపీని చూసి జనం ఓట్లేయలేదనీ, వ్యక్తిగత ఇమేజ్‌తో వారిని ప్రజలు ఆదరించారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దక్షిణ తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాలని అదే పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో రాజీనామా చేయించి మునుగోడు ఉప ఎన్నికలో ఆయన్నే తమ పార్టీ అభ్యర్థిగా పోటీచేయించిన కమలం పార్టీ చావుదెబ్బ తిన్న విషయం విదితమే. అమిత్‌షా వచ్చి ప్రచారం చేసినా అక్కడ ఆపార్టీ గెలవలేదు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు పడ్డాయి. నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీకి పడ్డ ఓట్లు నాలుగు శాతానికి మించలేదు. ఈ ఎన్నికల్లో కేంద్రమంత్రులు తెగ హడావిడి చేసినా బీజేపీకి ఓటు షేరింగ్ ఏమాత్రం పెరగలేదు.

ఈసారీ అలాగేనా?

తాజాగా 50 రోజులు..40 పర్యటనలు, బహిరంగ సభలు అంటూ బీజేపీ రాష్ట్రంలో మళ్లీ తెగ హడావిడి చేస్తున్నది. షెడ్యూల్ రాగానే అన్ని పార్టీల కంటే ముందే తొలిసభను ఆదిలాబాద్‌లో నిర్వహించింది. అగ్ర నేతలను పూర్తిగా రంగంలోకి దింపాలని భావిస్తోంది. త్రిమూర్తుల(ప్రధాని మోడీ, అమిత్ షా, నడ్డా) పర్యటనలు ఇక నిత్యం ఉంటాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. కేంద్ర మంత్రులతో ఒక్కో రోజు రెండు నియోజకవర్గాల్లో సభలు నిర్వహించేలా బీజేపీ ప్లాన్ చేసుకుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను సైతం విడుదల చేసింది. ఈనెల 14వ తేదీన రంగారెడ్డి అర్బన్ జిల్లా శేరిలింగంపల్లితో పాటు గ్రేటర్ పరిధిలోని మరో నియోజవర్గంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పర్యటించనున్నారు. 15న కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి ముషీరాబాద్‌తో పాటు మరో నియోజకవర్గంలో ప్రచారం చేయనున్నారు. 16న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హుజూరాబాద్, మహేశ్వరం నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల సభల్లో పాల్గొంటారు. 19న మధిర శాసనసభ నియోజకవర్గ పరిధిలో కేంద్ర మంత్రి నారాయణస్వామి పర్యటిస్తారు.

భారీ బహిరంగ సభలతో శ్రేణుల్లో జోష్ తీసుకురావాలని బీజేపీ ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది కనిపించడంలేదు. 2018లో లాగానే ఫలితాలు పునరావృతం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ జోష్‌తో తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ అమాతం పడిపోయిన సంగతి తెలిసిందే. నేతల అధిపత్యపోరు, అధ్యక్ష మార్పుతో పార్టీ మరింత పతనమైంది.

అదే సమయంలో బీజేపీ-బీఆర్‌ఎస్ ఒక్కటే అన్న భావన ప్రజల్లోకి బలంగా వెళ్లిపోయింది. నేతల మధ్య సమన్వయం లేకుండా, పార్టీకి క్షేత్రస్థాయిలో పట్టులేకుండా వలస నేతల తోక పట్టుకుని ముందుకెళ్లడం ఏటికి ఎదురీదటం లాంటిదేనని బీజేపీ కార్యకర్తలే గుసగుసలాడుతున్నారు. గతంలో అగ్రనేతలు పర్యటించిన అనేక నియోజకవర్గాల్లో కనీసం డిపాజిట్లు కూడా దక్కని విషయం విదితమే. కొన్ని చోట్ల నోటా కంటే తక్కువ ఓట్లు పడటం గమనార్హం.

ఒడిశా రైలు ప్రమాదంలో...
గుర్తు తెలియని 28 మృతదేహాలకు అంత్యక్రియలు పూర్తి

భువనేశ్వర్ : సుమారు నాలుగు క్రితం ఒడిషాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మరణించిన 28 మంది గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలకు బుధవారం అంత్యక్రియలు పూర్తి చేశారు. మంగళవారం సాయంత్రం ప్రారంభమైన ఈ దహన ప్రక్రియ బుధవారం ఉదయం 8 గంటలకు ముగిసిందని భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సులోచన దాస్ తెలిపారు. సుమారు నాలుగు నెలలుగా భద్రపర్చబడిన మృతదేహాలు మంచుగా మారాయని, భరత్‌పూర్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించినట్లు చెప్పారు. మృతదేహాల డిఎన్‌ఎను భద్రపర్చినట్లు తెలిపారు. ఒడిషాలోని బాలాసోర్ జిల్లాలో జూన్ 2న జరిగిన మూడు రైళ్ల ప్రమాదంలో 297 మంది మృతి చెందారు.

కలెక్టర్లు, ఎస్పీలపై బదిలీ వేటు

(మొదటిపేజీ తరువాయి)

అమోయ్ కుమార్, యాదాద్రి- భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కష్ణారెడ్డి, నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ రంగనాథ్, నిజామాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, రవాణాశాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ టీకే శ్రీదేవి, ఎక్సైజ్ శాఖ సంచాలకుడు ముషారఫ్ అలీతో పాటు 9 జిల్లాల నాన్‌కేడర్ ఎస్పీల బదిలీకి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖకు ప్రత్యేక కార్యదర్శులను నియమించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది.

ఉన్నత విద్యా కమిషన్ పరిధిలోకి మెడికల్, లా కాలేజీలు రావు

- కేంద్ర విద్యా శాఖ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ : ఉన్నత విద్యా నియంత్రణా సంస్థను ఏర్పాటు చేసేందుకు త్వరలో పార్లమెంట్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఇసిఐ) బిల్లును ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు. అయితే, మెడికల్, లా కాలేజీలు మాత్రం ఈ పరిధిలోకి రావని చెప్పారు. హెచ్‌ఇసిఐకి మూడు ప్రధాన పాత్రలు వుంటాయని, అవి నియంత్రణ, అక్రిడిటేషన్, వృత్తిపరమైన ప్రమాణాలు నిర్దేశించడమని పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. నిధులు అందచేయడమనేది నాల్గవ పాత్రగా చూసినా, అది హెచ్‌ఇసిఐ పరిధిలో వుండదని చెప్పారు. నిధులకు సంబంధించిన స్వయంప్రతిపత్తి అనేది విద్యా మంత్రిత్వ శాఖ పాలనా పరిధిలో వుంటుందన్నారు.

నగర కొత్వాల్‌గా ముగ్గురిలో ఒకరికి అవకాశం

నవతెలంగాణ స్పెషల్ కరస్పాండెంట్



అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని కేంద్ర ఎన్నికల కమిషన్ నగర పోలీస్ కమిషనర్ సీ.వీ.ఆనంద్‌తో పాటు పలు జిల్లాల ఎస్పీలను బదిలీ చేయడంతో వారి స్థానంలో ఎవరిని నియమిస్తారని ఊహాగానాలకు తెరలేచింది. ముఖ్యంగా రాష్ట్రంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పోస్టు తర్వాత పోలీస్ శాఖలో అత్యంత కీలకమైన పోస్టు నగర పోలీస్ కమిషనర్‌ది. ముఖ్యంగా ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కమిషనర్‌ను బదిలీ చేయాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన నేపథ్యంలో ఆయన స్థానంలో ఏ సీనియర్ ఐపీఎస్ అధికారికి ఈ పోస్టు దక్కుతుందోనన్న చర్చ ఐపీఎస్ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరించే నిజాయితీపరుడైన సీనియర్ ఐపీఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ నుంచి అంతర్గతంగా సూచనలు కూడా రాష్ట్ర సర్కారుకు అందినట్టు తెలుస్తోంది.

ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం నగర పోలీస్ కమిషనర్‌గా నియమించదగ్గ ఐపీఎస్ అధికారుల్లో ముగ్గురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ సందీప్ శాండిల్య, రాష్ట్ర రైల్వే పోలీస్ విభాగం అదనపు డీజీ శివధర్ రెడ్డి, రాష్ట్ర హెూంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ వీరు కాని పక్షంలో రాష్ట్ర సీఐడీ అదనపు డీజీ మహేష్ భగవత్, రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్ ల పేర్లు కూడా కమిషనర్ పోస్టుకు వినిపిస్తున్నట్టు తెలిసింది.

ఢిల్లీకి కిషన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధిష్టానం నుంచి వచ్చిన అత్యవసర పిలుపుతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న ఆయన్ను ఆ పార్టీ హైకమాండ్ పిలవడంతో బీజేపీ మొదటి జాబితా విడుదల చేసేందుకు అవసరమైన చర్చ చేసేందుకేనని సమాచారం.

బీజేపీలోకి ఆరేపల్లి మోహన్

బీఆర్‌ఎస్‌కు ఇటీవల రాజీనామా చేసిన మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ కమలం కుండువా కప్పుకోనున్నారు. ఆయనతో పాటు జనగామ నియోజకవర్గానికి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ భిక్షపతి, ముదిరాజ్ జేఏసీ నాయకులు చక్రధర్, రామగుండం నియోజకవర్గానికి చెందిన జడ్పీటీసీ కందుల సంధ్యారాణి బీజేపీలో చేరనున్నట్టు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఐక్యరాజ్య సమితి షెల్టర్లలో 18వేల మంది పాలస్తీనియన్లు



గాజా : దాదాపు 23లక్షల మంది ప్రజలు నివసించే అతిచిన్న గాజా ప్రాంతంపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు విరుచుకుపడుతుండడంతో బుధవారం 18వేల మందికి పైగా పాలస్తీనియన్లు ఐక్యరాజ్య సమితి షెల్టర్లలో తల దాచుకున్నారు. గాజాను ఇజ్రాయిల్ అష్ట దిగ్బంధనం చేయడంతో లోపల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పౌర భవనాలు, పాఠశాలలు, మసీదులపై దాడులతో పాటూ పలు చోట్ల పాలస్తీనియన్లు, సాయుధ ఇజ్రాయిల్ బలగాల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. గత 16ఏళ్ళ నుండి ఇజ్రాయిల్ దారుణమైన దాడులకు కేంద్రంగా మారిన గాజా నుండి తప్పించుకోవడానికి పాలస్తీనియన్లకు వేరే దారి లేకుండా పోయింది. సురక్షిత ప్రాంతాలుగా భావించబడే ఐక్యరాజ్య సమితి ఆశ్రయాలు కూడా తాజా పోరాటంలో దాడులకు లక్ష్యాలుగా మారుతున్నాయి. ఆదివారం నాటి దాడిలో తమ ఆశ్రయ కేంద్రం ఒకటి నేరుగా దాడికి గురైందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఆ మరుసటిరోజు ఆశ్రయ కేంద్రాలుగా ఉపయోగిస్తున్న ఐదు పాఠశాలల భవనాలు దాడులకు దెబ్బతిన్నాయి. ఎంతమంది మరణించారో వివరాలు అందలేదు. గాజాను పూర్తిగా దిగ్బంధించామని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ తెలిపారు. అయితే ఆహారం, విద్యుత్, నీరు, ఇంధనం వంటి సరఫరాలను ఆపివేయడం వల్ల లోపల వున్న ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషనర్ వోల్కర్ తుర్క్ హెచ్చరించారు. గాజాలో పరిస్థితులు చూస్తుంటే ఉత్తర ఐర్లాండ్‌ను పూర్తిగా దిగ్బంధించాలంటూ బ్రిటీష్ ఆదేశించిన రోజులు గుర్తుకువస్తున్నాయని మార్క్ సెడాన్ అనే రచయిత వ్యాఖ్యానించారు.

హమాస్ కార్యకర్తలను టెర్రరిస్టులుగా ప్రస్తావించాలి ! : బీబీసీపై వస్తున్న ఒత్తిడి

ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణ రాజకీయాలు బ్రిటన్‌పై ప్రభావం చూపుతున్నాయి. హమాస్‌ను మిలిటెంట్లు లేదా పోరాట యోధులుగా కాకుండా టెర్రరిస్టులుగా ప్రస్తావించాలంటూ బీబీసీపై ఒత్తిడి వస్తోంది. ఇక్కడ డౌనింగ్ స్ట్రీట్‌లో యూదు కమ్యూనిటీని ఉద్దేశించి ఇమ్మిగ్రేషన్ మంత్రి రాబర్ట్ జెన్‌రిక్ ప్రసంగించారు. హమస్ చర్యలను ఖండించారు. ఈనాడు అక్కడ ఏం జరుగుతోందో యావత్ ప్రపంచం చూస్తోంది. అయితే మీడియాలో వస్తున్నట్లుగా వారు మిలిటెంట్లు లేదా ఫైటర్లు కాదు, వారు టెర్రరిస్టులు, హంతకులు, ఆటవికులు. బీబీసీ లేదా మనం టెలివిజన్ తెరపై చూస్తున్న మరెవరైనా సరే వారిని టెర్రరిస్టులుగానే సంబోధిం చాన్నారు. బీబీసీ తన మార్గదర్శకాలను మార్చుకోవాలని కోరుతూ యూదు గ్రూపులు సాంస్కృతిక శాఖ మంత్రి లూసీ ఫ్రాజర్‌ను కోరిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ప్రస్తుతానికైతే, బీబీసీ దీనికి చలించడం లేదు. 2019లో చివరిసారిగా బీబీసీ తన సంపాదకీయ మార్గదర్శకాలను ఆధునీకరించింది.

ఇజ్రాయిల్ వైఖరే కారణం

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటనలిస్తున్న వేళ.. అనేక దేశాల్లో విశాల ప్రజా మద్దతు కూడా లభిస్తోంది. పాలస్తీనియన్లకు మద్దతుగా అమెరికా, యూరప్, బ్రిటన్, అరబ్ దేశాల్లోని పలు నగరాలు, పట్టణాల్లో ఆదివారం భారీ ప్రజా ప్రదర్శనలు జరిగాయి. మరోవైపు ఇజ్రాయిల్ వరుస బాంబు దాడులతో గాజాను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆదివారం అత్యవసరంగా సమావేశమైంది, కానీ ఎలాంటి చర్యలూ తీసుకోలేక విఫలమైంది. ఐక్యరాజ్య సమితిలో రష్యా రాయబారి వాసిలీ నెబెంజియా మాట్లాడుతూ, తక్షణమే కాల్పుల విరమణ జరగాలని కోరారు. అర్థవంతమైన చర్చలు జరగాలన్నారు. దశాబ్దాల తరబడి ఇలాంటి చర్చలు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఎదురైందన్నారు. చైనా రాయబారి ఝాంగ్ జున్ కూడా రెండు దేశాల ఏర్పాటే ఈ సమస్యకు పరిష్కారమని స్పష్టం చేశారు.





మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాల్లో...

బీజేపీని చిత్తుగా ఓడించాలి

ఇండియా కూటమి విజయానికి కృషి చేయాలి... పార్టీని బలోపేతం చేయాలి

మహారాష్ట్రలో జరిగిన బహిరంగ సభలో సీపీఐ(ఎం) నేతల పిలుపు

ముంబయి : బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమి విజయానికి కృషి చేయాలని సీపీఐ(ఎం) నేతలు పిలుపునిచ్చారు. వర్లీ ఆదివాసీ తిరుగుబాటు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాల్లో మంగళవారం భారీ ర్యాలీ, బహిరంగసభ జరిగింది. వర్లీ ఆదివాసీ తిరుగుబాటు, తరువాత జరిగిన పోరాటాల ఘనమైన వారసత్వాన్ని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేసుకున్నారు. కేంద్రంలోని బీజేపీ-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, గిరిజన వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల, మత నియంతృత్వ స్వభావం, రాష్ట్రంలో బీజేపీ నేతత్వంలోని ప్రభుత్వ విధానాలను విమర్శించారు. అటవీ సంరక్షణ చట్టం (ఎఫ్‌సీఏ), అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ) అమలులో నిర్లక్ష్యం, షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల పొడిగింపు చట్టం (పెసా)ను నీరుగార్చడంలో ఆదివాసీ వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల సవరణలతో కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందని విమర్శించారు. న్యూస్‌క్లిక్, పత్రికా స్వేచ్ఛపై జరిగిన దారుణమైన దాడి, ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తిల అరెస్టులను ఖండించారు. బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని, రాబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం), ఇండియా కూటమి విజయానికి కృషిచేయాలని, పార్టీని అన్ని బహుజన ఫ్రంట్‌లను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 1945 అక్టోబర్ 10న వర్లీ ఆదివాసీ తిరుగుబాటులో ఐదుగురు అమరవీరులను బ్రిటిష్ పాలకులు కాల్చిచంపారు. అలాగే 1996 అక్టోబర్ 10న ప్రజా నాయకుడు గోదావరి పరులేకర్‌ను పాల్ఘర్ జిల్లాలోని తలసరి వద్ద దహనం చేసిన రోజు. ఈ రెండు సందర్భాలను పురస్కరించుకుని పాల్ఘర్, థానే జిల్లాల్లోని దాదాపు అన్ని మండలాల నుంచి 30,000 మందికి పైగా ప్రజలు ఈ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత రద్దీగా ఉండే ముంబయి-అహ్మదాబాద్- జైపూర్-ఢిల్లీ జాతీయ రహదారిని పాల్ఘర్ జిల్లా దహను మండలం.. చరోటి వద్ద గంటపాటు దిగ్బంధించారు. సీపీఐ(ఎం), ఏఐకేఎస్, సీఐటీయు, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఏఆర్ఎం థానే, పాల్ఘర్ జిల్లా కమిటీలు సంయుక్తంగా ఈ కార్యక్రమం జరిగింది. దీనికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే వినోద్ నికోల్ అధ్యక్షత వహించగా, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు, ఏఐకేఎస్ అధ్యక్షుడు అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ నార్కర్, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, జిల్లా కార్యదర్శి కిరణ్ గహలా, రాష్ట్ర కమిటీ సభ్యులు రడ్కా కలంగ్డా, లక్ష్మణ్ డోంబ్రే, చందు ధంగ్డా, భరత్ వలంబ, లహానీ దౌడా, ప్రాచీ హతివ్లేకర్ ప్రసంగించారు.

దళితబంధుకు అనర్హుల ఎంపిక..

- సర్పంచ్‌ని నిలదీసిన గ్రామస్తులు
- రోడ్డుపై బైటాయించిన మహిళలు



నవతెలంగాణ- ఆత్మకూరుఎస్

దళితబంధు పథకానికి అనర్హులను ఎంపిక చేయడాన్ని నిరసిస్తూ బుధవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్‌ఎస్ మండలం నెమ్మికల్ గ్రామంలో సర్పంచ్‌ను గ్రామస్తులు నిలదీశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నెమ్మికల్ సర్పంచ్ గంపల సతీష్, ఉప సర్పంచ్ రేణికుంట్ల ఉపేందర్, వార్డు సభ్యులు కలిసి తమ అనుచరులు, బంధువులకే దళితబంధు ఇచ్చుకున్నారని ఆరోపించారు. గ్రామానికి వచ్చిన దళితబంధు 24 యూనిట్లుగా కేటాయించారని తెలిపారు. ఇందులో మాదిగలకు 12, మాలలకు 12 యూనిట్లుగా పంచుకున్నారన్నారు. దళితబంధు యూనిట్‌లని అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, భూములు కలిగి ఉండి, ఆర్థికంగా బలపడిన వారికే స్థానిక నాయకులు అందించారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు ఈ కేటాయింపులో ఏం జరిగిందని సర్పంచ్ సతీష్‌ని అడగడానికి వెళ్లిన కొందరు దళితులను సర్పంచి కొడుకు నరేందర్ దుర్భాషలాడుతూ గంపల విజయరావుపై దాడి చేశారు. దీంతో ఆగ్రహించిన దళితులు సర్పంచ్ ఇంటిపై దాడి చేశారు. అనంతరం సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. తాము దళితబంధుకు పూర్తిగా అర్హులమని, న్యాయం చేయాలంటూ దళితులు సూర్యాపేట కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు.

ఏబీపీ నెట్వర్క్ నిర్వహించే సదరన్ రైసింగ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు

- రేపు చెన్నైకి ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏబీపీ నెట్వర్క్ నిర్వహించే సదరన్ రైసింగ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు గురువారం చెన్నైకి ఎమ్మెల్సీ కవిత వెళ్లనున్నారు. సార్వత్రిక ఎన్నికలు 2024: ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడుతారు ? అనే అంశంపై చర్చలో ఆమె తన అభిప్రాయాలను వెల్లడించనున్నారు. చర్చావేదికలో కవితతో పాటు కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం, తమిళనాడు బీజేపీ అధ్యక్షులు అన్నామలై పాల్గొననున్నారు. గురువారం రాత్రి 7 గంటల 30 నిమిషాల నుంచి జరిగే చర్చావేదికను నిర్వహించనున్నారు. వేదికకు ప్రముఖ రచయిత చేతన్ భగత్ సమన్వయకర్తగా వ్యవహరించనున్నారు.

భట్టితో పువ్వాడ అజయ్ చీకటి ఒప్పందం

- బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా పోటీచేస్తా
- చంద్రబాబు అరెస్టు అక్రమం : బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి



నవతెలంగాణ-మధిర

కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కతో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు చీకటి ఒప్పందం ఉందని, అందుకే మధిరలో ఓడిపోయే బీఆర్ఎస్ అభ్యర్థికి టికెట్ ఇప్పించారని బీఆర్ఎస్ నేత బొమ్మెర రామ్మూర్తి ఆరోపించారు. బుధవారం ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో మధిరలో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని తెలిపారు. తనకు మందకృష్ణ మాదిగతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు వ్యక్తిగతంగా మద్దతు తెలిపారని, వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు. మధిరలో తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేశానని, బీఆర్ఎస్ పార్టీలో అనేక సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని పనిచేశానని అన్నారు. పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని, తాను ఏమి నేరం చేశానో చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాజకీయాలపై మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు.

నగదు పట్టివేత



నవతెలంగాణ- విలేకరులు

ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తరువాత పోలీసులు తనిఖీలను వేగవంతం చేశారు. నగదు, బంగారం పట్టుబడుతోంది. సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని రామాపురం ఎక్స్ రోడ్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో బుధవారం నాగారం మండలం ఈటూరుకు చెందిన చేపల వ్యాపారి నర్ల నరేష్ కుమార్ మారుతి వాహనంలో రూ.1.50లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పడవలు కొనుగోలు చేసేందుకు ఆ డబ్బులు తీసుకెళ్తున్నట్టు ఆయన చెప్పారు. మరో ఘటనలో నాగపూర్‌కు చెందిన అతావుల్లా ఖాన్ గ్రానైట్ కొనుగోలు చేసేందుకు ప్రకాశం జిల్లా మార్టూరుకు 1.96 లక్షలు తీసుకెళ్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకొని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అందజేశారు. అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మరబండపాలెం చెక్ పోస్ట్ వద్ద తనిఖీల సందర్భంగా హుజూర్‌నగర్ మండలం కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన చింతకుంట్ల కోటేశ్వర్ రావు నుంచి రూ.7 లక్షల 30 వేలు స్వాధీనం చేసుకున్నారు. నగదును సీజ్ చేసి ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అందించనున్నట్టు ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం కువనపెల్లి గంగారం వద్ద పోలీసుల తనిఖీల్లో రూ.5 లక్షలను పట్టుకున్నారు. నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండల కేంద్రంలో రూ.44లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని కలికోట గ్రామ శివారులో చెక్ పోస్ట్ వద్ద రూ.6.60లక్షలు పట్టుబడింది. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద చైతన్యపురి పోలీసుల తనిఖీల్లో భాగంగా కారులో రూ.60లక్షలు లభ్యమైంది. వాటికి ఎలాంటి ధ్రువపత్రాలూ లేకపోవడంతో రెవెన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

ఆసిఫాబాద్ టికెట్ శ్యామ్‌నాయక్‌కు ఇవ్వొద్దు

- గాంధీభవన్ వద్ద ఆందోళన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖా నాయక్ భర్త శ్యామ్‌నాయక్‌కు ఆసిఫాబాద్ టికెట్ ఇవ్వొద్దంటూ బుధవారం గాంధీభవన్ వద్ద స్థానిక నేతలు ఆందోళన నిర్వహించారు. ముందు నుంచి పార్టీలో పనిచేస్తున్న సరస్వతికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళతామని గాంధీభవన్ వర్గాలు హామీ ఇచ్చాయి.

గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం : కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-తాద్వాయి

వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో గిరిజనులకు జనాభా ప్రాతిపదికన 10శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగా ణకు గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసి దాని నిర్మాణానికి తొలివిడతగా సుమారు రూ.900 కోట్లు కేటాయించిన ప్రధానమంత్రికి గిరిజనుల తరఫున, తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ములుగు జిల్లా మేడారంలో కొలువైన వనదేవతలు సమ్మక్క, సారలమ్మను హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య ఉపాధి అవకాశాల్లోనూ గిరిజన యువతీ యువకులకు ఈ రిజర్వేషన్లను అమలు చేస్తామని వెల్లడించారు.

దేశవ్యాప్తంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు, వారి త్యాగాలను స్మరించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి చేస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో రూ.25 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో గిరిజన స్మారక మ్యూజియం నిర్మాణం చేపట్టడంతో పాటు రూ.6.5 కోట్ల కేంద్ర నిధులతో గిరిజన పరిశోధనా సంస్థనూ ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ములుగు జిల్లాలోని రుద్రేశ్వర ఆలయం (రామప్ప గుడి)కి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చే విషయంలోనూ ప్రధాని ప్రత్యేక చొరవతీసుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో విద్యారంగాన్ని ప్రోత్సహించేందుకు రూ.420 కోట్లతో 17 కొత్త ఏకలవ్య పాఠశాలలను కేంద్రం ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, మాజీ మంత్రి, నాయకులు రాజునాయక్, అజ్మీర కృష్ణవేణి నాయక్, అజ్మీర ప్రహ్లాద్, నాయకులు మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జనగామలో విజయం ఖాయం

'పల్లా' గెలుపునకు కలిసి పని చేయండి

- మాటలు, మూటల ద్రోహులు కాంగ్రెసోళ్లు :
- జనగామ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం జనగామ పట్టణ కేంద్రంలో జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ సమక్షంలో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిను స్టేజీ పైన అభివాదం చేయించారు. ఆలింగనం చేసుకొని తమ పూర్తి మద్దతు పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఉంటుందని గెలుపు కోసం తాను కృషి చేస్తానని ముత్తిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. పార్టీ నిర్ణయానికి స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కట్టుబడి తన టిక్కెట్‌ను త్యాగం చేశారన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించే స్థితిలో లేదన్నారు. కాంగ్రెస్‌లో మాటలు, మూటలు, ద్రోహులు, మతం మంటలు లేపుడు తప్ప ప్రజాభివృద్ధిని పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు.

జనగామ నియోజకవర్గంలో టికెట్ ఆశించే వ్యక్తి తన కన్నతల్లిని చూసుకునే స్థితిలో లేరని, మరో వ్యక్తి ఏడాదిలో ఆరు నెలలకు ఒకసారి వచ్చి పోయేవారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులకు ప్రజలు ఓట్లు వేయరని తెలిపారు. 11 సార్లు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చిన ప్పటికీ ఏమి చేయలేకపోయారని, మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరడం సిగ్గుచేటన్నారు. సీఎంకు అత్యంత సన్నిహితునిగా పేరొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ నెల 16న సీఎం కేసీఆర్ జనగామ రానున్నారని, ఈ సభకు లక్ష మందిని తరలించి విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. జనగామ జిల్లా అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పనిచేసే వ్యక్తి అని తెలిపారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మంత్రులు హరీష్ రావు, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌లతో కలిసి చేర్యాల కొమురవెల్లి దేవస్థానం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నుంచి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా జనగామకు చేరుకున్నారు. సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, జనగామ జెడ్పీ చైర్మెన్ పాగాల సంపత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వరు, జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

దసరా సెలవుల జీతం కట్‌చేయవద్దు

- గురుకులాల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులకు : కుల నిర్మూలన వేదిక డిమాండ్

నవతెంగాణ బ్యూరో - హైదరాబాద్

వివిధ రకాల గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ కింద పని చేస్తున్న గెస్టు టీచర్లు, లెక్చరర్లు, బోధనేతర ఉద్యోగులకు దసరా సెలవుల్లో పూర్తి జీతం చెల్లించాలని కుల నిర్మూలన వేదిక (కెఎన్‌వీ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం కెఎన్‌వీ రాష్ట్ర అధ్యక్షులు పావని నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు.

దసరా సెలవులను వర్కింగ్ డేస్‌గా గుర్తించడం వలన గురుకులాల్లో టీచర్లు, లెక్చరర్లు గంటల ప్రాతిపదికన కాకుండా పూర్తి కాలం పని చేస్తున్నందున వీరి శ్రమ దోపిడికి గురికాకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఆయన కోరారు.

గుండె బరువెక్కుతోందా.. కేటీఆర్

రేవంత్ రెడ్డి కౌంటర్ ట్వీట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దూరంగా ఉన్న బిడ్డ గుర్తుకొచ్చి గుండె బరువెక్కుతోందా కేటీఆర్ అంటూ టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి బుధవారం ట్వీట్ చేశారు. 'కొడుకుతో కొద్ది రోజుల ఎడబాటుకే ప్రాణం తల్లడిల్లిపోతోంది కదా. ఉద్యోగం కోసం ఏండ్ల తరబడి ఇంటి మొఖం చూడని, లక్షలాది మంది నిరుద్యోగుల తల్లిదండ్రుల ఆవేదన నీలా కాదనుకున్నావా? సర్కారు హాస్టళ్లలో మీరు పెట్టే తిండి తినలేక ఏడుస్తున్నారని తెలిసి అమ్మానాన్నలు పడే ఆవేదన నీలా కాదనుకున్నావా?. కొడుకు తిరిగిరాక, పదేండ్లుగా ఏ సాయానికి నోచుకోక, కుమిలి కుమిలి ఏడుస్తున్న అమరవీరుడి కుటుంబ యాతన నీలా కాదనుకున్నావా?. మీ గ్లోబరీనా కంపెనీ ఉసురు తీసిన 30 మంది ఇంటర్ విద్యార్థుల కన్నపేగుల ఆక్రందన నీలా కాదనుకున్నావా?. తిండిపెట్టక చిన్నారులని ఏడిపించి, ఫీజు బకాయిలివ్వక యువతను గోసపెట్టి, ఉద్యోగాలివ్వక నిరుద్యోగులని వంచించిన మీ సర్కారుకు తల్లిదండ్రుల శాపం తగిలి తీరుతుంది' అంటూ రేవంత్ పేర్కొన్నారు.

రేపటినుంచి బడులకు దసరా సెలవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాఠశాలలకు శుక్రవారం నుంచి ఈనెల 25 వరకు 13 రోజులుపాటు విద్యాశాఖ దసరా సెలవులను ప్రకటించింది. జూనియర్ కళాశాలలకు ఈనెల 19 నుంచి 25 వరకు ఏడు రోజులు సెలవులిచ్చింది.

ఈనెల 26 నుంచి పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో తరగతులు పునఃప్రారంభమవుతాయి. శనివారం నుంచి 24 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని కాలేజీలకు దసరా, బతుకమ్మ సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 25న కాలేజీలు పునఃప్రారంభమవుతాయి. అయితే దసరా పండుగ సెలవును ఈనెల 24న కాకుండా 23వ తేదీకి రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేసిన విషయం తెలిసిందే. ఈనెల 14 నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది.

'ప్రతిభ'కు ప్రచారమేదీ..!

ఉపకార వేతనంపై అవగాహన కరువు

- హైదరాబాద్‌లో 292 ఉన్నత పాఠశాలలకు 18 స్కూళ్ల నుంచే అప్లికేషన్లు
- 12వేల మందికిపైగా విద్యార్థులకు 199 దరఖాస్తులే!
- అధికారుల నిర్లక్ష్యంతో 'ఎన్ఎంఎంఎస్'కు విద్యార్థుల దూరం
- పరీక్షలో అర్హత సాధిస్తే.. నాలుగేండ్లపాటు రూ.12వేలు



(ఫైల్)

నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ ప్రతిభా ఉపకార వేతనం(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్)కు ప్రచారం లేక.. విద్యార్థులకు కనీస అవగాహన ఉండటం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం.. వారిని ఉన్నత విద్యకు ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రతిభ ఉపకార వేతనాన్ని తీసుకొచ్చింది. కానీ ఈ పథకం గురించి విద్యార్థులకు అవగాహన లేకపోవడంతో దరఖాస్తు కూడా చేసుకోలేని పరిస్థితి. ప్రతిభ ఉండి, ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ అందడం లేదు.

హైదరాబాద్ జిల్లాలో 870 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. అందులో 182 ఉన్నత పాఠశాలలు ఉండగా.. ఎయిడెడ్ 110 వరకు ఉన్నాయి. మొత్తం 292 ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతిలో సుమారు 12,754 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి జాతీయ ఉపకార వేతనాల కోసం 18 స్కూళ్ల నుంచి 199 మంది విద్యార్థులు మాత్రమే ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. అత్యల్పంగా దరఖాస్తులు రావడం, రెండ్రోజులు మాత్రమే సమయం ఉండటంతో తాజాగా దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 31 వరకు పొడిగిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే 2022-23లో జిల్లా నుంచి 597 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాయగా.. సుమారు 250 మంది వరకు ఎంపి కయ్యారని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. వీరికి ఏడాదికి రూ.12,000 చొప్పున నాలుగేండ్లపాటు రూ.48 వేలు చెల్లిస్తారు. 9, 10, 11, 12వ తరగతి పూర్తయ్యే వరకు సదరు విద్యార్థికి ఉపకార వేతనం అందిస్తారు. ఏటా ఈ పరీక్షను రాస్తున్న విద్యార్థుల సంఖ్య పెరగకపోగా.. అంతకంతకు పడిపోతోంది.

ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ, ఓసీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనంగా నిలిచే ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ తగినంత ప్రచారం, అవగాహన కల్పించకపోవడం కూడా ఒక కారణంగా తెలుస్తోంది. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు దరఖాస్తు చేసుకుని పరీక్ష రాసేలా ప్రోత్సహించాల్సి ఉంది.

గతేడాది నుంచి ఆధార్ కార్డు తప్పనిసరి చేయడంతోపాటు బ్యాంకు ఖాతాల విషయంలో నెలకొన్న సమస్యలతోనూ చాలా మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని కోల్పోతున్నారు. దానికితోడు ఈ ఏడాది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు, ఎస్ఏ 1 పరీక్షలు సమయంలోనే నోటిఫికేషన్ రావడంతో విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య తగ్గిందన్న వాదన వినిపిస్తోంది.

డిసెంబర్‌లో పరీక్ష..

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు సంబంధించి ఈనెల 4వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించగా.. 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. గతేడాది ఏడో తరగతిలో 55 శాతం(ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 50శాతం) మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రస్తుతం 8వ తరగతి చదువుతూ ఉండాలి. వారి వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల్లోపు ఉండాలి. పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్స్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తులను అక్టోబర్ 31లోపు చేయాలి. దరఖాస్తు చేసుకున్న వారికి డిసెంబర్ మొదటి లేదా రెండో వారంలో పరీక్ష నిర్వహిస్తారు.

పరీక్ష విధానం ఇలా..

మొత్తం 180 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. మల్టీపుల్ చాయిస్ పద్ధతిలో ప్రశ్నలు ఉంటాయి. ఇందులో 90 ప్రశ్నలు మానసిక సామర్థ్యానికి సంబంధించి, మరో 90 ప్రశ్నలు ఏడు, ఎనిమిదో తరగతుల గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రాల నుంచి ఇస్తారు. ఈ పరీక్షలో ప్రతిభ చాటాలంటే విద్యార్థులు ఆయా అంశాలపై సన్నద్ధం కావాలి. ఇందుకోసం ఉపాధ్యాయులు పాఠశాలల్లో కొంత సమయాన్ని విద్యార్థులకు కేటాయిస్తే వారు విజయం సాధించగలరు. గతేడాది కన్నా ఈ ఏడాది మరింత ఎక్కువ మంది ఇందులో అర్హత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యారంగ నిపుణులు కోరుతున్నారు.

సంపాదకీయం

నరమేధం ఆపండి!

పాలస్తీనా సాయుధ పోరాట గ్రూప్ హమాస్, యూదు జాత్యహంకార ఇజ్రాయిల్ దళాల మధ్య దాడులు, ప్రతిదాడుల్లో అన్నెంపున్నెం ఎరుగని చిన్నారులతో సహా వందలాది మంది అమాయక పౌరులు చనిపోవడం యావత్ ప్రపంచాన్ని కలచివేస్తోంది. 'ఆపరేషన్ అల్ అక్సా'కు ప్రతిగా 'ఆపరేషన్ స్వోర్డ్స్' పేరుతో ఇజ్రాయిల్ చేపట్టిన భీకర వైమానిక దాడుల్లో 91 మంది పిల్లలతో సహా 560 మంది పాలస్తీనీయులు గత నాలుగు రోజుల్లో చనిపోయారు. మరో 2,900 మంది దాకా గాయపడ్డారు. పాలస్తీనా ప్రతిఘటనా గ్రూపులు చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 800మంది దాకా ఇజ్రాయిలీయులు మరణించారని, మరో 2,243 మంది గాయపడ్డారని పాశ్చాత్య మీడియా తెలిపింది. ఇంత భారీ యెత్తున ఘర్షణలు, హింస చోటు చేసుకోవడం గత ఇరవై ఏండ్లలో ఇదే మొదటిసారి. ఈ

అమెరికా అండతోనే పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంకు, తూర్పు జెరూసలెంలలో పాలస్తీనీయులను గెంటివేసి 63 లక్షలకు పైగా ఇజ్రాయిలీ సెటిలర్లు అక్రమంగా నివాసాలు ఏర్పాటు చేసుకోవడం, ఈ సెటిలర్ల గ్యాంగ్‌లు, ఇజ్రాయిల్ ఆర్మీ కలసి హువారా ప్రాంతంలో పాలస్తీనీయుల ఇండ్లను, కార్లకు తగులబెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారు. వీటన్నిటి పర్యవసానమే హమాస్ గత శనివారం జరిపిన ఆపరేషన్. ఇజ్రాయిల్‌ను సమర్థించేవారు దీనికి ఏం సమాధానం చెప్తారు? గాజా ప్రజలపై వార్ డిక్లేర్ చేసిన నెతన్యాహు ప్రభుత్వం తెల్ల భాస్వరాన్ని ఆయుధంగా ఉపయోగించడం అత్యంత హేయమైన చర్య.

భయానక మారణ హోమానికి పూర్తి బాధ్యత ఇజ్రాయిల్‌దే అనడంలో మరో మాటకు తావులేదు. ఇజ్రాయిల్ చరిత్రలోనే అత్యంత ఫాసిస్టు తరహా పాలకుడిగా పేరు మోసిన నెతన్యాహు హమాస్ భారీ ఆపరేషన్‌ను సాకుగా తీసుకుని పాలస్తీనీయులపై పెద్దయెత్తున వైమానిక దాడులు కొనసాగించడంతోబాటు గాజాను పూర్తిగా దిగ్బంధించే చర్యలకు పాల్పడుతున్నాడు. పాలస్తీనా ప్రజలకు నీరు, ఆహారం, కరెంటు, ఇంధన సరఫరాలను అందకుండా చేస్తున్నాడు.



75 ఏండ్లుగా పాలస్తీనీయుల భూభాగాలను ఆక్రమించుకుని, పాలస్తీనీయులను తమ సొంతగడ్డపై శరణార్థులుగా మార్చిన ఇజ్రాయిల్ అకృత్యాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అమెరికా అండ చూసుకునే అది మోర విడుచుకుని ఇంతగా బరి తెగిస్తున్నది. ఇజ్రాయిల్ మిలిటరీ బడ్జెట్‌కు అమెరికా ప్రతి యేటా భారీగా సాయం అందిస్తున్నది. ఈ ఒక్క ఏడాదే 27,443 కోట్ల రూపాయల నిధులు సమకూర్చింది. గాజాపై దండెత్తుతున్న ఇజ్రాయిల్‌కు మద్దతుగా బైడెన్ ప్రభుత్వం తన భారీ యుద్ధ విమాన నౌకలను, క్షిపణులను మధ్యధరా సముద్ర తీరంవైపు పంపుతున్నది. ఇజ్రాయిల్‌పై హమాస్ జరుపుతున్న దాడిని ఖండించాలని ప్రపంచ దేశాలపై ఒత్తిడి తెస్తున్నది. భారత్‌లో మోడీ ప్రభుత్వం ఇప్పటికే ఆ ఒత్తిడికి తలొగ్గింది. మితవాదం, జాత్యహంకారం వంటి విషయాల్లో నెతన్యాహుకు మోడీ ఏమాత్రం తీసిపోరనడానికి గత తొమ్మిదేండ్లలో దేశంలో చోటు చేసుకున్న ఘటనలే నిదర్శనం.

అసలు ఇజ్రాయిల్ పుట్టుకే విచిత్రం. 1947 నవంబర్ 29న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ పాలస్తీనా భూభాగాన్ని మూడు భాగాలుగా విభజించాలని ప్రతిపాదించింది. దీనికి 33 దేశాలు మద్దతు పలకగా, స్వతంత్ర భారతదేశం సహా 13 దేశాలు అభ్యంతరం తెలిపాయి. చైనా సహా 10 దేశాలు గైర్హాజరయ్యాయి. 1948లో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదం లేకుండానే బ్రిటన్ అండతో ఇజ్రాయిల్ ఏకపక్షంగా దేశాన్ని ప్రకటించుకుంది. 'ఇంగ్లాండ్ ఆంగ్లేయులకు, ఫ్రాన్స్ ఫ్రెంచ్‌లకు చెందినట్లే పాలస్తీనా అరబ్బులకు చెందినది' అని మహాత్మాగాంధీ 'హరిజన్' వారపత్రికలో 1931లోనే రాశారు. చమురు వనరులకు కొదవలేని పశ్చిమాసియాలో వనరులను కొల్లగొట్టుకుపోయేందుకు సామ్రాజ్యవాద దేశాలు పన్నిన కుటిల పన్నాగంలో భాగంగానే ఇజ్రాయిల్ ఆవిర్భావం జరిగింది. తూర్పు జెరూసలెం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలు, రూపొందించిన ప్రణాళికలు ఇంతవరకు వాస్తవరూపం దాల్చలేదు. ఐరాస ఆధీనంలో ఉండాలని నిర్ణయించిన జెరూసలెంను మూడేండ్లలోనే ఇజ్రాయిల్ ఆక్రమించుకుంది. 1993 నాటి ఓస్లో ఒప్పందాలు పాలస్తీనా రాజ్యం ఏర్పడుతుందనే భావన కలిగించినా, ఆచరణ అందుకు భిన్నంగా సాగింది. ఇజ్రాయిల్ సెక్యులర్ శక్తులను నాశనం చేసి, పాలస్తీనా భూభాగాలను ఆక్రమించుకుంటూ వెళ్లింది. నాటి పాలస్తీనా భూభాగంలో 13 శాతం మాత్రమే నేడు పాలస్తీనా నియంత్రణలో ఉంది. ఇప్పుడు గాజాపై నెతన్యాహు దండెత్తి ఆ భూభాగాన్ని కూడా కబళించాలని చూస్తున్నాడు. పశ్చిమాసియాపై తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఇజ్రాయిల్ కేంద్రంగా అమెరికా తన రాజకీయ భౌగోళిక వ్యూహాన్ని దూకుడుగా అమలుచేస్తున్నది.

అమెరికా అండతోనే పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంకు, తూర్పు జెరూసలెంలలో పాలస్తీనీయులను గెంటివేసి 63 లక్షలకు పైగా ఇజ్రాయిలీ సెటిలర్లు అక్రమంగా నివాసాలు ఏర్పాటు చేసుకోవడం, ఈ సెటిలర్ల గ్యాంగ్‌లు, ఇజ్రాయిల్ ఆర్మీ కలసి హువారా ప్రాంతంలో పాలస్తీనీయుల ఇండ్లను, కార్లకు తగులబెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారు. వీటన్నిటి పర్యవసానమే హమాస్ గత శనివారం జరిపిన ఆపరేషన్. ఇజ్రాయిల్‌ను సమర్థించేవారు దీనికి ఏం సమాధానం చెప్తారు? గాజా ప్రజలపై వార్ డిక్లేర్ చేసిన నెతన్యాహు ప్రభుత్వం తెల్ల భాస్వరాన్ని ఆయుధంగా ఉపయోగించడం అత్యంత హేయమైన చర్య. ఇటువంటి పదార్థాలను యుద్ధంలో ఉపయోగించకుండా అంతర్జాతీయ చట్టం నిషేధం విధించింది. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో పౌరుల మరణాలను అరికట్టాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపై ఉంది. దీనికి ఒకే ఒక పరిష్కారం పాలస్తీనీయుల న్యాయ సమ్మతమైన డిమాండ్లను అంగీకరించడం. అదే సమయంలో అమాయక పౌరులకు హాని కలిగించే చర్యలను ముక్తకంఠంతో ఖండించడం. భద్రత ఇజ్రాయిలీలకు మాత్రమే కాదు, పాలస్తీనీయులకు కూడా ఉండాలి. మానవ హక్కులు, పూర్తి స్థాయి పౌరసత్వం, తమ స్వస్థలాలకు తిరిగి వచ్చే పాలస్తీనీయుల హక్కును అమలు చేసేందుకు ఐరాస కృషి చేయాలి. శాంతిని, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారంతా పాలస్తీనాకు సంఘీభావంగా నిలవాలి. ◆

ఉధృతమైన కార్మికవర్గ పోరాటాలు



ఎస్ వీరయ్య

తెలంగాణలో కార్మికవర్గ పోరాటాలు ఉధృతమైనాయి. మరో వైపు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పేదల పోరాటం విస్తరిస్తున్నది. అంగన్వాడీలు, ఆశాలు, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్నభోజన పథకం కార్మికులు, స్కూల్ స్వీపర్లు, సర్వశిక్ష అభియాన్ కార్మికులు, వైద్య ఆరోగ్య శాఖలోని అనేక పథకాలకు చెందిన ఉద్యోగులు నిరవధిక సమ్మెలో ఉన్నారు. ఐదు షెడ్యూల్డు పరిశ్రమలలో ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు కూడా తిరగదోడుతున్నది. అంతే కాదు. పోరాడుతున్న అనేక రంగాల కార్మికుల మీద ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నది. అయినప్పటికీ మడమ తిప్పని కార్మికులు పోరుబాటలో ఉన్నారు. నియంతృత్వ పోకడలను ప్రతిఘటిస్తున్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం 17 నెలల కింద మొదలైన పోరాటం మరింత విస్తరిస్తున్నది. 19 జిల్లాలలో 67 కేంద్రాలకు విస్తరించింది. ములుగు జిల్లా వాజేడు, జగిత్యాల పట్టణం, సంగారెడ్డి జిల్లా కంది పోరాట కేంద్రాలకు కొత్తగా విస్తరించింది. మహబూబాబాద్‌లో కలెక్టర్ కార్యాలయం వెనుక ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన రెండువేల మంది మీద నిర్బంధం కొనసాగుతున్నది. 12వసారి గుడిసెలు తగులబెట్టారు. ప్రత్యక్షంగా, స్థానిక బీఆర్ఎస్ శాసన సభ్యుడు శంకర్ నాయక్ ప్రోత్సాహంతోనే ఈ దాడులు జరుగుతున్నాయి. హన్మకొండ జిల్లా గోపాలపురం పోరాట కేంద్రం మీద స్థానిక బీఆర్ఎస్ కార్పొరేటర్ ప్రోత్సాహంతో గూండాలు దాడులు చేసారు. పదిమంది గుడిసె వాసులకు గాయాలయ్యాయి. అయినా గాయపడిన వారి మీదనే పోలీసులు కేసులు పెడుతున్నారు. శ్మశానవాటిక పేరుతో ఒక కులాన్ని పేదల మీద ఎగదోసే ప్రయత్నం చేస్తున్నారు. కందిలో గుడిసెల మీద పోలీసులు అర్ధరాత్రి దాడి చేసి ధ్వంసం చేసారు.

అంగన్వాడీల రెగ్యులరైజేషన్, వేతనాల పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా గ్రాట్యుటీ, రిటైర్మెంట్ వయస్సు తదితర సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత మంత్రి సత్యవతి రాథోడ్‌తో జరిగిన చర్చల్లో ఇచ్చిన వాగ్దానాలు ఉల్లంఘించారు. ఫలితంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల దగ్గర ధర్నాలు చేసారు. సీడీపీఓ కార్యాలయాలు, శాసనసభ్యుల నివాసాలు ముట్టడించారు. 39,377 మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెలో ఉండగానే ప్రభుత్వం మినీ సెంటర్లను అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రిటైర్మెంట్ వయస్సు 65 ఏండ్లకు పెంచింది. ఆసరా పెన్షన్లు ఇవ్వడానికి అంగీకరిస్తూ ప్రకటించింది. దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం ప్రకటించింది. అయినా అంగన్వాడీలు వెనక్కి తగ్గలేదు. అక్టోబర్ 4న చలో హైదరాబాద్ పిలుపు నందుకుని వేలాదిగా తరలివచ్చారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లు చర్చలకు పిలవకతప్పలేదు. అప్పటికే ప్రకటించిన రాయితీలకు తోడు రిటైర్మెంట్ బెనిఫిట్స్. అనారోగ్య కారణాలతో వలంటరీ రిటైరయ్యే అవకాశం, పీఆర్సీ వర్తింపజేస్తూనే మధ్యంతర భృతి కూడా వర్తింపజేయటం, సమ్మెకాలపు వేతనాల చెల్లింపునకు అంగీకరించారు. ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పోరాడేందుకు హైదరాబాద్ తరలివచ్చిన అంగన్వాడీలు విజయోత్సవ సభ జరుపుకుని 24 రోజుల సమ్మె విరమించారు.

రెగ్యులరైజేషన్, వేతనాల పెంపు, మల్టీపర్పస్ విధానం రద్దు తదితర సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు 32,600 మంది కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించారు. శాసనసభ్యుల నివాసాలు ముట్టడించటంతో 42మంది శాసనసభ్యులు వీరి సమస్యలను శాసన సభలో ప్రస్తావించక తప్పలేదు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇల్లు కూడా ముట్టడించటంతో 200 మంది కార్మికులను రెండు రోజులపాటు పోలీసులు నిర్బంధించారు. ఇన్సూరెన్స్ సౌకర్యం, దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం గురించి ప్రభుత్వం సర్క్యులర్లు విడుదల చేయవల్సి వచ్చింది. 34 రోజుల సమ్మె అనంతరం మంత్రితో జరిగిన చర్చల్లో వాగ్దానాల మేరకు సమ్మె విరమించారు. కానీ నెలదాటినా వాగ్దానాల అమలు ఊసులేదు. దీనితో వేలాదిగా హైదరాబాద్ తరలివచ్చారు.

16,573మంది ఆశాలు కూడా 18వేల రూపాయల ఫిక్స్‌డ్ వేతనం, తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాపిత సమ్మెలో ఉన్నారు. కలెక్టర్ కార్యాలయాల దగ్గర 15వేల మంది ధర్నాల్లో పాల్గొన్నారు. తహసీల్ కార్యాలయాలు, శాసన సభ్యుల ఇండ్లు ముట్టడించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల దగ్గర ధర్నాలు చేసారు. ఐదువేల మంది హైదరాబాద్ తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. మరో 2వేల మందిని రాకుండా మార్గమధ్యంలో అరెస్టు చేసారు. సెప్టెంబర్ 25న ప్రారంభమైన సమ్మె 9వ తేదీతో ముగిసింది. వేలాదిమంది ఆశాలు హైదరాబాద్‌లో కోటి చౌరాస్తాలో అనేక గంటలపాటు రోడ్లన్నీ దిగ్బంధనం చేసారు. ఫలితంగా ప్రభుత్వం ఆశాల సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో కమిటీ నియమిస్తామని ప్రకటించక తప్పలేదు.



అంగన్వాడీల రెగ్యులరైజేషన్, వేతనాల పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా గ్రాట్యుటీ, రిటైర్మెంట్ వయస్సు తదితర సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత మంత్రి సత్యవతి రాథోడ్‌తో జరిగిన చర్చల్లో ఇచ్చిన వాగ్దానాలు ఉల్లంఘించారు. ఫలితంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల దగ్గర ధర్నాలు చేసారు. సీడీపీఓ కార్యాలయాలు, శాసనసభ్యుల నివాసాలు ముట్టడించారు. 39,377 మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెలో ఉండగానే ప్రభుత్వం మినీ సెంటర్లను అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

కాంట్రాక్టు పద్ధతిలో నియమించిన ఉద్యోగులను విస్మరించి, 1520 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిని రద్దు చేయాలనీ, మెడికల్ అండ్ హెల్త్ రంగంలోని వివిధ పనులలో, వివిధ పేర్లతో కాంట్రాక్టు పద్ధతిలో నియమించినవారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ 6వేలమంది 20 రోజులు సమ్మె చేసారు. ఫలితంగా ప్రభుత్వం 490 పోస్టులు పెంచింది. సర్వీసు వెయిటేజ్ 20 నుంచి 30 మార్కులకు, వయో పరిమితి 49 నుండి 53 సంవత్సరాలకు పెంచుతూ ఆదే శాలు జారీ చేసింది. ఇతర సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీ వేసింది. డైరెక్టర్ కార్యాలయం దగ్గర భారీ ధర్నా అనంతరం జరిగిన చర్చల్లో అంగీకారం కుదిరింది. సమ్మె విరమించారు. 17వేల మంది నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు కూడా ఉద్యోగ భద్రత కోసం వారం రోజులు సమ్మెచేసారు. డైరెక్టర్ హామీతో విరమించారు.

పెంచిన వేతనాల అమలు, పెండింగ్ బిల్లులు, మార్చిన మెనూకు తగిన బడ్జెట్ పెంపుదల తదితర సమస్యల పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన కార్మికులు మూడు రోజులు సమ్మె చేసారు. మంత్రి ఇచ్చిన వాగ్దానాలు అమలు కాలేదు. ఫలితంగా 262 మండల కేంద్రాలలో ధర్నాలు జరిగాయి. 3106 మంది హైదరాబాద్‌లో ధర్నా చేసారు. సెప్టెంబర్ 28న ప్రారంభమైన సమ్మె ఈ నెల 9వ తేదీన తాత్కాలికంగా వాయిదా వేశారు. మున్సిపల్ కార్మికులు 34 కమిషనరేట్ల ముందు ధర్నాలు చేసారు. రెగ్యులరైజేషన్, వేతనాల పెంపు తదితర డిమాండ్లతో 9200 మంది ధర్నాలలో పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ కార్మికులు సమ్మెలోకి వచ్చారు. ప్రభుత్వ పాఠ శాలల స్వీపర్లు కూడా స్పాంటేనియస్‌గా ఒక జిల్లాలో సమ్మె ప్రారంభించి రాష్ట్రమంతా విస్తరించారు. 80 రోజులు సమ్మె సాగింది. సర్వ శిక్ష అభియాన్ కార్మికులు కూడా 20 రోజులు సమ్మె చేసారు.

అనేక ఇతర రంగాలలో కూడా పోరాటాలు విస్తరించాయి. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన '104' ఉద్యోగులు, వివిధ శాఖలలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, యూనివర్సిటీల ఉద్యోగులు, విద్యుత్తు ఉద్యోగులు, సెక్యూరిటీ గార్డులు, భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు, హమాలీలు రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో ధర్నాలు చేసారు. ఐదు జిల్లాలలో మిషన్ భగీరథ కార్మికులు పోరాడుతున్నారు. రామగుండం ఎన్‌టీపీసీ కార్మికులు 3వేలమంది పది గంటల పాటు హెడ్డాఫీసు దగ్గర బైటాయించి సమస్యలు పరిష్కరించుకున్నారు. సింగరేణి కార్మికులు కూడా ఒప్పందం అమలు కోసం సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలోకి చొచ్చుకుపోవాల్సి వచ్చింది. మేడ్చల్ జిల్లా డంపింగ్ యార్డ్ కార్మికులు 400మంది టూల్‌డౌన్ చేసిన తర్వాతనే సమస్యలు పరిష్కారమయ్యాయి.

పోరాటాల మీద ప్రభుత్వ నిర్బంధం పెరిగింది. లాఠీ చార్జీలు చేసారు. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు అనేకచోట్ల అధికారులే పగులగొట్టారు. పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ-వీఓఏలు, ఆర్పీలను అంగన్‌వాడీ సెంటర్లు నడపాలని ఒత్తిడి చేసారు. పోటీ కార్మికులుగా ప్రయోగించేందుకు ప్రయత్నించారు. వారంతా చైతన్యంతో నిరాకరించారు. 50 మందికి పైగా అంగన్‌వాడీల మీద పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. ఆదిలాబాద్‌లో సీఐటీయూ, ఏఐటీయూసీల జిల్లా కార్యదర్శులను పదిరోజుల పాటు నగర బహిష్కరణ చేసారు. సమ్మెలో ఉన్న పంచాయతీ కార్మికులను ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరించారు. అనేక మందిని అక్రమంగా అరెస్టు చేసారు. అయినా కార్మికులు మొక్కవోని ధైర్యంతో పోరాడారు.

పాలకులు అప్రజాస్వామిక ధోరణులు ప్రదర్శిస్తున్నారు. సకాలంలో సమస్యలు పరిష్కరించకపోగా, సమ్మెలో ఉండగా చర్చలే జరిపేది లేదన్నారు. ముఖ్యమంత్రి దయతో ఇచ్చినపుడు తీసుకోవాలని చెబుతున్నారు. ఇవన్నీ చట్ట విరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం. కార్మికులు సమ్మెలో ఉండగా, వారితో చర్చించకుండా, ఏకపక్షంగా కొన్ని రాయితీలు ప్రకటిస్తారు. సమిష్టి ఒప్పందాలకు వ్యతిరేకం. ఇది సమిష్టి బేరసారాల హక్కు నిరాకరించడమే. పాలకుల ఎత్తుగడలు, నియంతృత్వ పోకడలు కార్మికుల ఐక్య పోరాటాల ముందు నిలబడలేవు కదా! ఇప్పుడు కూడా అదే జరుగుతున్నది. సమ్మెలతో సమస్యలు పరిష్కారం కావంటూనే సమ్మె కాలంలోనే సమస్యలు పరిష్కరిస్తూ ప్రకటనలు, ఆదేశాలు జారీ చేయక తప్పలేదు. మంత్రులు, అధికారులు సమ్మెలో ఉన్న కార్మికుల ప్రతినిధులతో చర్చించక తప్పలేదు.

ప్రభుత్వం సమ్మె విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలను ప్రజలు అంగీకరించలేదు. అనేకచోట్ల అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు అధికారులు పగులగొడుతుంటే ప్రజలు, లబ్ధిదారులు అడ్డుకున్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడితే, ప్రజలతో మమేకమైతే పాలకుల నిర్బంధాలను సైతం ఎదుర్కొని విజయం సాధించవచ్చు. ఈ పరిణామాలు దీనినే రుజువు చేస్తున్నాయి. ◆

'న్యూస్ క్లిక్'పై వింత కేసు

'న్యూస్ క్లిక్' వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ తదితరులపై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్, వాస్తవానికి, తీవ్రవాదం మినహా మరే ఇతర నేరాలను వెల్లడించని అస్పష్టమైన ఆరోపణల సమ్మేళనంగా వుంది. 'న్యూస్‌క్లిక్'లో ప్రచురితమైన ఏ వార్తా కథనం లేదా సమాచారాన్ని ఉటంకించకుండానే, దేశ భద్రతను దెబ్బ తీయడానికి కుట్ర పన్నడం దగ్గర నుండి 2019 పార్లమెంట్ ఎన్నికలకు అంతరాయం కలిగించడం వరకు, ప్రభుత్వంపై అసంతృప్తికి కారణమవడం నుండి కీలక సేవలకు అంతరాయం కలిగించడం వరకు అనేక నేరాలకు పాల్పడ్డారంటూ ఎఫ్ఐఆర్ పేర్కొంది. కుట్రకు పాల్పడ్డారని, వివిధ గ్రూపుల మధ్య శతృత్వాన్ని పెంపొందించడానికి ప్రయత్నించారంటూ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యు.ఎ. పి.ఎ -ఉపా), ఐపిసి నిబంధనలను వర్తింప చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపంగా లేదా తీవ్రవాద చర్యగా పేర్కొనగలిగే ఎలాంటి విధ్వంసకర చర్యను ఆ ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించక పోవడం అన్నింటి కంటే గుర్తుంచుకోదగ్గ అంశంగా వుంది. ప్రభుత్వంపై అసంతృప్తిని రగిల్చి, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే, దేశ ఐక్యత, భద్రతకు ముప్పు కలిగించే లక్ష్యంతో, శత్రువులు భారత్‌లోకి అక్రమంగా విదేశీ నిధులను చొప్పించారనే సాధారణ వర్ణన మాత్రమే ఆ ఎఫ్ఐఆర్‌లో వుంది. అరుణాచల్‌ప్రదేశ్, కాశ్మీర్‌లు భారత్‌లో భాగం కాదని చూపించే ఇ-మెయిల్స్ మార్పిడి ప్రాతిపదికగా కుట్ర జరిగిందంటూ ఎఫ్ఐఆర్ ప్రస్తావించింది. 2020-21లో రైతుల ఆందోళన సుదీర్ఘంగా సాగేలా చూసేందుకు ప్రయత్నాలు జరిగాయని, తద్వారా సేవలు, ఇతర నిత్యావసర సరఫరాలకు ఆటంకం కలిగిందని ఎఫ్ఐఆర్ పేర్కొంది.



మొత్తం మీద, 'న్యూస్ క్లిక్'కు అమెరికన్ కోటీశ్వరుడు నెవిల్లె రాయ్ సింగమ్ జరిపే చెల్లింపులు, అలాగే ఆ వెబ్‌సైట్ జర్నలిస్టు సమాచారాన్ని కలిపి దేశ భద్రతను దెబ్బ తీసేందుకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలను రెచ్చగొట్టేందుకు, తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసేందుకు చైనా నిధులను వినియోగిస్తున్నారనే ఒక కేసును రూపొందించేందుకు పోలీసులు ప్రయత్నించారనేది స్పష్టమైంది. ఇటువంటి దుర్వినియోగానికి యు.ఎ.పి.ఎ (ఉపా) కూడా చాలా అనుకూలంగా వుంటుంది. ఎందుకంటే విస్తృతంగా నిర్వచించబడిన దీని నిబంధనలు చాలా సులభంగా వ్యక్తులను వారి చర్యలకు బాధ్యులుగా చేసినట్లుగా, వారి 'ఆలోచనా నేరాలకు' నేరస్తులుగా చేయడానికి సాయపడతాయి. అసమ్మతివాదులను, అయిష్టులను సుదీర్ఘకాలం కటకటాల వెనుక వుంచేందుకు, విస్తృత మీడియా సోదరులకు ఒళ్లు గగుర్పొడిచే సందేశాన్ని పంపడానికి 'ఉపా'ను వర్తింప చేయడం కూడా చాలా ఎత్తుగడతో అమలు చేసిన చర్యే. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చైనా కుట్ర సిద్ధాంతాన్ని పాలక బీజేపీ వాడుకునేందుకు కూడా అవకాశం వుంది. రెండు టెలికం కంపెనీలు బూటకపు కంపెనీలను సృష్టించాయని ఏ మాత్రమూ సంబంధం లేని రీతిలో ఎఫ్ఐ ఆర్‌లో ఆరోపించడం కేవలం సాధారణ ప్రస్తావన తప్ప మరేమైనా అందులో వుందా లేదా అన్నది ఇక్కడ సంబంధిత ప్రశ్నగా వుంది. తీవ్రవాద చర్యలకు నిధులు సమకూర్చడానికి ఈ కంపెనీలు అనుకూలంగా వ్యవహరించాయన్న అంశంపై విడిగా దర్యాప్తు జరపాలా లేదా అన్నది కూడా ఇందుకు సంబంధించిన ప్రశ్నగానే వుంది. ఈ కంపెనీల తరపున వాదించడం కోసం లీగల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడంలో ఒక లాయర్ వున్నారంటూ ప్రస్తావించడం చూస్తే ఆ లీగల్ సర్వీసులను నేరపూరితం చేయడానికి పోలీసులు ప్రయత్నించినట్లుగా కనిపిస్తోంది. వ్యక్తిగత, మీడియా హక్కులకు విఘాతం కలిగించేందుకు తీవ్రవాద నిరోధక చట్టాలను దుర్వినియోగం చేయడం, జాతీయ భద్రతకు సంబంధించి మనోభావాలను రెచ్చగొట్టడం ప్రస్తుత ప్రభుత్వ ప్రవృత్తిగా వుందనే ఒక ఆందోళనకరమైన ధోరణిని ఈ కేసు ఎత్తిచూపుతోంది. ◆

('హిందూ' సంపాదకీయం)

రాతిగోడల రావిమొక్క

అక్కడ ప్రశ్నలు మొలకెత్తవు..
అందరూ అపరిచిత ముఖతొడుగుల
ధరించి ఉంటారు...

ముళ్ళపొదలు నిగూఢ రహస్యపు
గాజుకళ్ళను పొదువుకున్నవి...

అనుమతులు అవసరం...
గుండెల నిండా ఊపిరి నింపుకోవాలన్నా...

అక్కడ స్వప్నాలు నిషిద్ధం...
కళ్ళు కలలని దాచేసుకోవాలి.
ఎక్కడా రెప్పలు తీక్షణమవ్వకూడదు
భృకుటి ముడిపడకూడదు

ఎవరూ ఎక్కడా భారాన్ని దింపుకోకూడదు...

గారపట్టిన దారులు,
బరువెక్కిన దృశ్యాలు....
పాదం కింద నలిగిన అగ్నిపూలు...
అటూ ఇటూ గొంతును బిగించిన
బోన్ సాయ్ చెట్లు..

ప్రశ్న ఎప్పుడూ నీకు చేదుపాటే...
బిగించిపట్టిన గాలిరెక్కలు,
నిలువునా కరిగిపోతున్న గుండెకోతలు...

అయినాసరే...
అక్కడ ప్రశ్నలు నిషిద్ధం...

కొన్ని తెల్లబోయిన గాయపడిన హృదయాలు...
జీవనాడులు కదలలేని బిగింపు...
ఇప్పుడిప్పుడే
గుప్పిట గట్టిబడుతున్న శబ్దం...

నిలువెత్తు గోడలలోనూ
విత్తనం మొలకెత్తుతున్న దృశ్యం...
ప్రశ్న ఇక్కడే మొదలవుతుంది...

- సీహెచ్. ఉషారాణి, 9441228142

ఖేలో ఇండియా ఫెయిల్...క్రీడాకారులు పాస్

చైనాలోని హాంగ్‌ఝౌలో శనివారం నాడు ముగిసిన పందొమ్మిదవ ఆసియాడ్‌లో మన క్రీడాకారులు కొత్త చరిత్ర సృష్టించారు. పతకాల వేటలో గత 70 రికార్డును అధిగమించి వంద పతకాలను సాధిస్తామన్న ఆత్మ విశ్వాసంతో వెళ్లి 107 పతకాలతో తిరిగి వచ్చినందుకు యావత్ దేశం వారిని అభినందిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని పతకాలను తెచ్చి దేశ కీర్తి పతాకను సమున్నతంగా ఎగురవేయాలని ఆశిస్తోంది. నాలుగేళ్లకు ఒకసారి జరుగుతున్న ఆసియా క్రీడలు చైనాలో కరోనా నిరోధ చర్యల కారణంగా 2022లో జరగాల్సినవి ఈ ఏడాది నిర్వహించారు. 2026లో జపాన్‌లోని ఇచి, నాగోయా నగరాల్లో జరగనున్నాయి. మన క్రీడాకారులు 28 బంగారు, 38 రజిత, 41 కాంస్య పతకాలను సాధించారు. వీటిలో కొన్ని అనూహ్య పతకాలు ఉన్నాయి. చైనా, జపాన్, దక్షిణ కొరియా తరువాత నాలుగవ స్థానంలో మన దేశం ఉంది. జనాభాతో, ఆర్థికంగా చైనాతో పోటీ పడుతున్న మనం, క్రీడల్లో ఎందుకు పోటీలో లేము అని ఎవరైనా అనుకోవచ్చు. దానికి ఏడున్నర దశాబ్దాలుగా దేశాన్ని పాలిస్తున్న పార్టీలు, వాటి నేతలు తప్ప క్రీడాకారులు కాదు. అధికారం నిలుపుకోవటం మీద ఉన్న యావ, యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలన్న దాని మీద ఏ మాత్రం లేదు. పోటీలకు ముందు రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ (బీజేపీ ఎంపీ) నిర్వాకం, క్రీడాకారుల ఆందోళన గురించి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం తన ఎంపీని కాపాడుకొనేందుకు ఇచ్చిన ప్రాధాన్యత పోటీల్లో పాల్గొనేవారి పట్ల చూపలేదు. అందుకే చివరికి ఫెడరేషన్ లేదు, జాతీయ శిక్షణా శిబిరాలు లేవు, అంతర్జాతీయ శిక్షకులు లేరు. అయినప్పటికీ తాజా క్రీడల్లో వారు ఒక వెండి, నాలుగు కాంస్య పతకాలను సాధించారు. మరికొన్ని క్రీడలకు సంబంధించిన వివాదాల కారణంగా చివరి వరకు ఎంపికలు జరగలేదంటే మన యాజమాన్య నిర్వహణ ఎంత అసమర్థంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఉదాహరణకు ఈక్వెస్ట్రియన్ పోటీలో పాల్గొనాలంటే క్రీడాకారులతో పాటు గుర్రాలను కూడా తీసుకుపోవాల్సి ఉంటుంది. క్వారంటైన్ నిబంధనల కారణంగా భారత గుర్రాలను చైనా అనుమతించటం లేదనే కీలక అంశాన్ని తన దగ్గర దాచారని క్రీడాకారుడు గౌరవ్ పుందిర్ చెప్పాడు. తీరా తెలుసుకున్న తరువాత ఐరోపా, మరోచోట తగిన గుర్రాల కోసం వెళ్లేందుకు, శిక్షణ పొందేందుకు తనకు అవకాశం లేకుండా పోయిందని, ఎంపిక విధానాన్ని కూడా మార్చారని వాపోయాడు. పోటీలకు వెళ్లకుండా తనను అడ్డుకోవటమే ఫెడరేషన్ అధికారుల ఎత్తుగడగా కనిపించిందని ఆరోపించాడు. పతకాలు వచ్చిన వారికి బహుమతులు ఇచ్చి గొప్పలు చెప్పుకోవటం కాదు కావాల్సింది. ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణ సౌకర్యాలు, క్రీడలనే ఆలంబనగా చేసుకున్న వారు జీవితంలో స్థిరపడేందుకు ఇచ్చే చేయూతను బట్టే యువతరం ముందుకు వస్తుంది. ఇప్పుడు వచ్చిన పతకాల కీర్తి కూడా క్రీడాకారుల తపనకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు తప్ప మరొకరికి దక్కదు. ఈ క్రీడల్లో కొన్ని అనూహ్య పతకాలను మన దేశానికి సాధించటం సంచలనం కలిగించింది.

1951లో మన దేశమే తొలి ఆసియాడ్‌కు ఆతిథ్యమిచ్చింది. నాడు 17 దేశాల వారు 489 మంది పాల్గొంటే ఇప్పుడు 41కి, పోటీలు 57 నుంచి 481 అంశాలకు పెరిగాయి. చైనా 1962 నుంచి మాత్రమే పాల్గొంటున్నది. ఇప్పటివరకు వివిధ దేశాలు సాధించిన బంగారు పతకాల సంఖ్య ఇలా ఉంది (బ్రాకెట్లలో ఉన్నవి మొత్తం పతకాల సంఖ్య)- చైనా 1,674 (3,570), జపాన్ 1,084 (3,240), దక్షిణ కొరియా 787 (2,425), ఇరాన్ 193 (611), భారత్ 183 (779). తొలి ఆసియన్ గేమ్స్ జరిగిన తీరు చూస్తే అసలు నిర్వాహకులు ఎంత ఇబ్బంది పడింది, అధికారంలో ఉన్నవారికి క్రీడలపట్ల శ్రద్ధ లేమి స్పష్టంగా కనిపించింది. నాటి నుంచి నేటి వరకు ఉత్సాహవంతులైన వారి చొరవే ప్రధానంగా కనిపించింది. తొలి క్రీడల్లో జపాన్ 24 బంగారు పతకాలతో మొత్తం 58 పొందగా రెండవ స్థానంలో మన దేశం 15 స్వర్ణాలతో 51 పతకాలు సాధించింది. తరువాత 1962లో జపాన్ 73 స్వర్ణాలతో ముందుండగా పదింటితో రెండవ స్థానంలో మన దేశం ఉండటం తప్ప అప్పటి నుంచి ఇప్పటివరకు మన దేశం రెండవ స్థానానికి ఎదగలేదు. టెహ్రాన్ 1974 క్రీడలలో చైనా 32 స్వర్ణాలతో రెండవ స్థానంలోకి వచ్చింది. తరువాత 1982లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియాడ్‌లో తొలిసారిగా 61 పతకాలతో జపాన్‌ను వెనక్కు నెట్టి మొదటి స్థానానికి వచ్చిన చైనా అప్పటి నుంచి వెనక్కు తిరిగి చూడలేదు. 1990లో తొలిసారిగా చైనాలో ఆసియా క్రీడలు జరిగాయి. 183 బంగారు, మొత్తం 341 పతకాలతో చైనా క్రీడాకారులు అదరగొట్టారు. తాజా పోటీలలో 200 స్వర్ణ, 111 రజత, 71 కాంస్యాలతో మొత్తం 382 పతకాలను సాధించింది.

1896 నుంచి 2020 వరకు జరిగిన ఒలింపిక్స్‌లో మన దేశం నిరాశాజనక ప్రతిభనే కనపరిచింది. 2024లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో మంచి ప్రతిభ కనపరచాలని కోరుకుందాం. 2020లో జరగాల్సిన టోక్యో ఒలింపిక్స్ మరుసటి ఏడాది జరిగాయి. వాటిలో 39 స్వర్ణాలు, మొత్తం 113 పతకాలతో అమెరికా, 38 స్వర్ణాలు, మొత్తం 89తో చైనా, 26 స్వర్ణాలు, మొత్తం 57 పతకాలతో జపాన్ తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. మన దేశం ఒక స్వర్ణం, మొత్తం ఏడు పతకాలతో 48వ స్థానంలో ఉంది. ఇప్పటి వరకు జరిగిన 32 పోటీల్లో ఐదు స్థానాల్లో అధిక పతకాలు తెచ్చుకున్న తొలి దేశాల వివరాలిలా ఉన్నాయి. సోవియట్ యూనియన్‌కు వెయ్యికి పైగా పతకాలు వచ్చినప్పటికీ అది ఉనికిలో లేనందున దాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. చైనా ఆలస్యంగా ఒలింపిక్స్‌లో (1984 లాస్ ఏంజల్స్ నుంచి) అడుగు పెట్టిందన్న అంశాన్ని గమనంలో ఉంచుకోవాలి.



క్రీడలకు రాజకీయాలు ఉండవు. రాజకీయ కారణాలతో కొన్ని దేశాలు కొన్ని పోటీలను బహిష్కరించిన ఉదంతాలు ఉన్నాయి. చైనాతో జనాభాను అధిగమించిన మనం క్రీడల్లో ఎందుకు దూసుకుపోలేకపోతున్నాం అన్నది ప్రశ్న. మన దేశంలో పిల్లలతో ఆటలాడించేందుకు స్థలాలు లేకుండానే పాఠశాలలకు అనుమతులిస్తున్నారు. ఎన్ని స్కూళ్లలో క్రీడలకు ఉపాధ్యాయులు ఉన్నారు, ఎన్ని చోట్ల ఆటలాడిస్తున్నారు, అవసరమైన కనీస పరికరాలు ఎన్ని చోట్ల ఉన్నాయి అన్నది రోజూ మనం చూస్తున్నదే. కేంద్రమైనా, రాష్ట్రాలైనా ఒకే విధంగా ఉన్నాయి. పిండి కొద్దీ రొట్టె అన్నారు.

క్రీడలకు రాజకీయాలు ఉండవు. రాజకీయ కారణాలతో కొన్ని దేశాలు కొన్ని పోటీలను బహిష్కరించిన ఉదంతాలు ఉన్నాయి. చైనాతో జనాభాను అధిగమించిన మనం క్రీడల్లో ఎందుకు దూసుకుపోలేకపోతున్నాం అన్నది ప్రశ్న. మన దేశంలో పిల్లలతో ఆటలాడించేందుకు స్థలాలు లేకుండానే పాఠశాలలకు అనుమతులిస్తున్నారు. ఎన్ని స్కూళ్లలో క్రీడలకు ఉపాధ్యాయులు ఉన్నారు, ఎన్నిచోట్ల ఆటలాడిస్తున్నారు, అవసరమైన కనీస పరికరాలు ఎన్ని చోట్ల ఉన్నాయి అన్నది రోజూ మనం చూస్తున్నదే. కేంద్రమైనా, రాష్ట్రాలైనా ఒకే విధంగా ఉన్నాయి. పిండి కొద్దీ రొట్టె అన్నారు. క్రీడల మీద మనం చేస్తున్న ఖర్చు ఎంత? మాజీ అథ్లెట్, 2018లో కేంద్ర మంత్రిగా ఉన్న రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 2017-18లో కేంద్ర క్రీడల బడ్జెట్ రూ.1,329 కోట్లని, 2011 జనాభా లెక్కల ప్రకారం రోజుకు తలకు మూడు పైసలు క్రీడలకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఆ వార్తను ప్రచురించిన స్పోర్ట్స్ క్రీడా డాట్ కామ్ చైనా డైలీలో వచ్చిన సమాచారం ప్రకారం చైనా ప్రభుత్వం ఏటా 316.5 బిలియన్ యువాన్లు ఖర్చు చేస్తున్నదని దాన్ని రూపాయల్లో మారిస్తే మూడు లక్షల కోట్లని (2018 జనవరి 9) పేర్కొన్నది. ఈ ఏడాది మార్చి 28వ తేదీన టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన వార్త ప్రకారం 2007-08లో మన కేంద్ర బడ్జెట్‌లో రూ.708 కోట్లు కేటాయించారని తరువాత కామన్‌వెల్త్ క్రీడలు ఉన్నందున 2009-10లో రూ.3,760, మరుసటి ఏడాది రూ. 2,841 కోట్లుగా ఉందని 2015-16లో రూ.1,121 కోట్లకు తగ్గింది. ఖేలో ఇండియా కార్యక్రమం ప్రకటించిన తరువాత 2019-20లో రూ.2,636 కోట్లు కేటాయించారు. కరోనాలో రూ.1,800 కోట్లకు తగ్గించారు. 2023-24 బడ్జెట్‌లో రూ.3.397 కోట్లు కేటాయించగా దానిలో ఖేలో ఇండియాకు వెయ్యి కోట్లు పక్కన పెట్టారు. ఈ మొత్తం 140 కోట్ల జనాభాకు తలకు ఏటా రూ.24 అవుతుంది. బ్రిటన్‌లో 2022-23లో తలకు రూ.4,898, ఆస్ట్రేలియాలో రూ.976 ఖర్చు చేస్తున్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఏటా కేటాయిస్తున్న మొత్తాలు రూపాయలలో పెరుగుతున్నట్లు కనిపిస్తాయి. కానీ ఎంత పెరిగినప్పటికీ మొత్తం బడ్జెట్‌లో వాటా 0.6 నుంచి 0.8 శాతం మధ్యనే ఉంటోంది. మన దేశంలో ఇంత తక్కువ ఖర్చు పెడితే క్రీడాకారులు ఎలా తయారవుతారు? పతకాలు ఎలా వస్తాయి? పోనీ ప్రతిభ గలవారికి కొరత ఉందా ?

- సత్య

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	58,530	---	---
22 క్యారెట్లు	53,650	---	---
కిలో వెండి	75,500	▼	500



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 99
రిటైల్ (లైవ్)	రూ. 121
స్కిన్‌తో	రూ. 175
స్కిన్‌లెస్	రూ. 200

బిజినెస్

90 శాతం సంస్థలపై సైబర్ అటాక్‌లు

- భారీగా సొమ్ము చేసుకుంటున్న హ్యాకర్లు
- స్లుంక్ ఐఎన్‌సి రిపోర్ట్



న్యూఢిల్లీ : సైబర్ మోసాలు సర్వసాధారణం అయ్యాయి. గడిచిన ఏడాదిలో దాదాపు 90 శాతం సంస్థలు కూడా ఎప్పుడో ఒకప్పుడు, ఏదో విధంగా రామ్సవేర్ అటాక్స్‌కు గురైయ్యాయని స్లుంక్ ఐఎన్‌సి ఓ రిపోర్ట్‌లో తెలిపింది. దాడి అనంతరం ఇందులోని 83 శాతం సంస్థలు కూడా సైబర్ నేరగాళ్లకు చెల్లింపులు చేయాల్సి వచ్చిందని పేర్కొంది. కనీసం లక్ష డాలర్లు చెల్లించాయని తెలిపింది. ఈ దాడులకు అత్యధికంగా విత్త సేవల రంగంలోని 59 శాతం సంస్థలు గురైయ్యాయి. రిటైల్ రంగంలోని 59 శాతం సంస్థలు వైద్య రంగంలోని 52 శాతం సంస్థలు సైబర్ బారిన పడ్డాయి. వీటిలో 95 శాతం సంస్థలు కూడా సైబర్ ఇన్సూ్యరెన్స్ లేదా థర్డ్ పార్టీ ద్వారా చెల్లింపులు చేసినట్లు స్లుంక్ సర్వేలో తేలినట్లు వెల్లడించింది. ఆర్థిక సవాళ్లు వివిధ రంగాలపై ప్రభావం చూపుతున్నప్పటికీ 93 శాతం సంస్థలు కూడా రాబోయే సంవత్సరంలో తమ సైబర్ సెక్యూరిటీ బడ్జెట్‌లో పెరుగుదలను ఆశిస్తున్నాయి. సైబర్ దాడుల పట్ల వైద్య, తయారీ, ఫైనాన్సీయల్ సర్వీసెస్ వంటి రంగాలు ఎక్కువగా భయాలను వ్యక్తం చేశాయి. సైబర్ సెక్యూరిటీ చర్యలను పెంపొందించడానికి తమ ప్రక్రియల్లో ఆటోమేషన్‌ను విస్తృతంగా అమలు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నాయి.

భారత్ నుంచి వారానికి 96 విమానాలు

- స్కూట్‌తో మరో 44 ఫ్లైట్ సేవలు
- సింగపూర్ ఎయిర్‌లైన్స్ వెల్లడి



హైదరాబాద్ : సింగపూర్ ఎయిర్‌లైన్స్ అక్టోబర్ 29 నుంచి భారత్ నుంచి వారానికి 96 విమానాలను నడపనున్నట్లు పేర్కొంది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నయ్, ఢిల్లీ, హైదరాబాద్, కొచ్చి, కోల్‌కతా, ముంబయి నుంచి విమానాలను నడుపుతున్నట్లు తెలిపింది. అమృత్ సర్, చెన్నయ్, కోయం బత్తూర్, తిరువనంతపురం, తిరుచిరాపల్లి, విశాఖపట్నం నుంచి తమ అనుబంధ సంస్థ స్కూట్ వారానికి 44 విమానాలను నడుపుతుందని సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఇండియా జనరల్ మేనేజర్ సై యెన్ చెన్ తెలిపారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు ప్రయాణ సేవలు ప్రారంభించి 20 ఏళ్లు పూర్తి చేసుకున్నామన్నారు. హైదరాబాద్-సింగపూర్ మధ్య సేవలను వారానికి ఏడు సార్ల నుంచి 12 సార్లకు పెంచుతున్నామన్నారు. దీనితో రెండు నగరాల మధ్య రోజువారీ ప్రయాణ సేవలు మరింత అందు బాటులోకి రానున్నాయన్నారు. ఈ సేవలను బోయింగ్ 737-8ల ద్వారా అందుబాటులోకి తీసుకువస్తుండగా, వీటిలో 154 సీట్లు, బిజినెస్ క్లాస్‌లో 10, ఎకానమీ క్లాస్‌లో 144 మంది ప్రయాణించవచ్చున్నారు.

ఫ్రీడమ్ నుంచి 10 లీటర్ల జారు విడుదల

- సన్ ఫ్లవర్ ఆయిల్ మార్కెట్ లీడర్ : జిఇఎఫ్ సేల్స్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర రెడ్డి వెల్లడి



హైదరాబాద్: జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా (జిఇఎఫ్) కొత్తగా 10 లీటర్ల జారులో ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను అందుబాటులోకి తెచ్చింది. బుధవారం హైదరాబాద్‌లో దీనిని జిఇఎఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్ర శేఖర రెడ్డి, నటీ సుమ కనకాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం బహుళ పరిమాణాల్లో తమ ఉత్పత్తులు లభిస్తున్నాయన్నారు. ఈ నూతన పునర్ వినియోగించతగిన 10లీటర్ల బహుళ వినియోగ జార్ ఆధునిక వినియోగదారుల అవసరాలను తీర్చనుందన్నారు. సమయం, స్థలాన్ని ఆదా చేయడంతో పాటుగా నిల్వ సమస్యలను నివారించడం కోసం తెలివైన ఎంపికలను చూస్తున్న మహిళలకు ఇది గొప్ప ఎంపికగా నిలు స్తుందన్నారు. వంట నూనె వినియోగం తర్వాత బహుళ వినియోగాలకు పనికి వస్తుందన్నారు. దేశంలో సన్‌ఫ్లవర్ ఆయిల్ కేటగిరీలో ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ నంబర్ 1 విక్రయ బ్రాండ్‌గా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలం గాణలో 50,000 టన్నులకు పైగా వినియోగంలో ఉందన్నారు. తెలం గాణలో 36 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 67.5 శాతం మార్కెట్ వాటాతో మార్కెట్ లీడర్‌గా ఉందన్నారు. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో కీలక వాటాను కలిగి ఉన్నామన్నారు.

సామ్‌సంగ్ లాభాల్లో 78% పతనం

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద మెమోరీ చిప్, స్మార్ట్‌ఫోన్ల తయారీదారు సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ లాభాలు భారీగా పడిపోయాయి. ప్రస్తుత ఏడాది జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ లాభాలు 78 శాతం క్షీణించి 1.79 బిలియన్ డాలర్లకు తగ్గాయి. ఈ దక్షిణ కొరియా టెక్ కంపెనీకి చిప్‌ల తయారీ నష్టాలు కొనసాగాయి.

ఎఫ్ఇ సిరీస్‌లో కొత్త ఉత్పత్తులు

సామ్‌సంగ్ ఇండియా తన గెలాక్సీ ఎఫ్ఇ ఈకోసిస్టమ్ ఉత్పత్తులను విస్తరించినట్లు తెలిపింది. కొత్తగా గెలాక్సీ టాబ్ ఎస్9 ఎఫ్ఇ, టాబ్ ఎస్9 ఎఫ్ఇ ప్లస్‌లను ఆవిష్కరించినట్లు తెలిపింది. వీటి ధరలను వరుసగా రూ.36,999, రూ.46,999గా నిర్ణయించింది. ఇవి 128జిబి, 256జిబి మెమోరీతో లభ్యం అవుతాయని తెలిపింది. గెలాక్సీ బడ్స్ ఎఫ్ఇని విడుదల చేసింది. దీని పరిచయ ధరను రూ.7999గా నిర్ణయించినట్లు పేర్కొంది.

ఇన్సూ్యరెన్స్‌దేకోకు రూ.500 కోట్ల నిధులు

న్యూఢిల్లీ : బీమా టెక్ కంపెనీ ఇన్సూ్యరెన్స్‌దేకో భారీగా నిధులు సమీకరించింది. సీరిస్ బి ఫండింగ్ రౌండ్‌లో 60 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.500 కోట్లు) నిధులు పొందినట్లు పేర్కొంది. దీంతో ఒక్క ఏడాదిలోనే వరుసగా రెండో సారి విజయవంతంగా ఫండింగ్ లభించిందని పేర్కొంది. ఇప్పటి వరకు మొత్తంగా 200 మిలియన్ డాలర్ల నిధులను అందుకున్నట్లు వెల్లడించింది.

విదేశీ విరాళాలకు అనుమతించండి

లైసెన్స్ కోసం అయోధ్య ట్రస్ట్ దరఖాస్తు

- మరోవైపు కుంటిసాకులతో వేలాది ఎన్‌జీఓల లైసెన్సులు రద్దు

న్యూఢిల్లీ : అయోధ్యలో రామమందిర నిర్మాణం కోసం దేవాలయ ట్రస్ట్ మార్చి నాటికి రూ.900 కోట్లు ఖర్చు చేసింది. ఇంకా ట్రస్ట్ ఖాతాలో రూ.3,000 కోట్లు మూలుగుతున్నాయి. తన వద్ద నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ విదేశీ విరాళాలు పొందేందుకు వీలుగా లైసెన్స్ మంజూరు కోసం ట్రస్ట్ దరఖాస్తు చేసింది. అయోధ్యలో మందిర నిర్మాణం, నిర్వహణ కోసం 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర' పేరిట ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్ తాజాగా విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) కింద రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకుంది. భారతదేశంలోని సంస్థలు, వాటి అనుబంధ సంస్థలకు అందే విదేశీ విరాళాలను ఈ చట్టం నియంత్రిస్తుంది.

అయితే ఇప్పటికే మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రయోగించి అనేక ప్రభుత్వేతర సంస్థల (ఎన్‌జీఓలు) లైసెన్సులను రద్దు చేసింది. తనను విమర్శించే సంస్థలను అణచివేసే ఉద్దేశంతోనే వాటి లైసెన్సులను ప్రభుత్వం రద్దు చేస్తోందని రాజకీయ విశ్లేషకులు, పౌర హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. ఓ వైపు ప్రభుత్వం అనేక ఎన్‌జీఓల లైసెన్సులను కుంటిసాకులతో రద్దు చేస్తుంటే మరోవైపు లైసెన్స్ కోసం రామజన్మభూమి ట్రస్ట్ దరఖాస్తు చేయడం గమనార్హం.





రద్దుల పర్వం

2020 జనవరిలో పది వేలకు పైగా ఎన్‌జీఓల ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సులను మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. 2022 జనవరిలో సుమారు ఆరు వేల సంస్థల లైసెన్సులు రద్దయ్యాయి. వీటిలో ప్రముఖ సంస్థలైన మదర్ థెరిసా మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్, ఆక్స్‌ఫామ్ ఇండియా, ఢిల్లీ యూనివర్సిటీ, ఐఐటీ ఢిల్లీ, జామియా మిలియా యూనివర్సిటీ ఉన్నాయి. ఇటీవలి కాలంలో సెంటర్ ఫర్ పాలసీ రిసెర్చ్‌తో పాటు పిల్లలు, మహిళలు, లింగ వివక్షకు సంబంధించిన హింసకు గురైన బాధితుల కోసం పనిచేస్తున్న మూడు ఎన్‌జీఓల లైసెన్సులను సైతం ప్రభుత్వం రద్దు చేసింది.

న్యూస్‌క్లిక్ పోర్టల్ అందించిన వివరాల ప్రకారం హమ్‌దర్ద్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (హజ్ ఖాస్), ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యునల్ హార్మనీ, ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, గోవా ఫుట్‌బాల్ అసోసియేషన్, ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ది లెప్రా ఇండియా ట్రస్ట్ అండ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (కలకత్తా), మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, దేశంలో 12కు పైగా ఆస్పత్రులను నడుపుతున్న ఇమ్మాన్యుయేల్ హాస్పిటల్ అసోసియేషన్, ట్యూబర్‌కొలాసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంస్థలకు ఇక ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ ఉండదు.

కష్టాల సుడిగుండంలో ఎన్‌జీఓలు

లైసెన్సుల రద్దు, ఎఫ్‌సీఆర్ఏ నిబంధనల్లో సవరణల మధ్య ఎన్‌జీఓలు నలిగిపోతున్నాయి. ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సు రద్దైన సంస్థకు విదేశీ విరాళాలు అందకపోవడంతో పాటు విదేశీ నిధులతో సమకూర్చుకున్న ఆస్తులన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ప్రభుత్వ చర్య కారణంగా దేశీయ దాతలు కూడా ఆ సంస్థలకు విరాళాలు అందించేందుకు వెన కడుగు వేసే అవకాశం ఉంది. ప్రభుత్వ చర్య ప్రజాస్వామ్య మూలాలకే ప్రమాదకరమని, ఏదైనా ఓ కార్య క్రమాన్ని తల పెట్టి దానిని అమలు చేయాలని భావించే పౌర సమాజం భయపడే పరిస్థితి ఏర్పడుతుందని, దానిలో పిరికి తనం ఆవహిస్తుందని ఓ సంస్థ డైరెక్టర్ ఇంగ్రిడ్ శ్రీనాథ్ చెప్పారు.

'నిధి సమర్పణ్ అభియాన్' ద్వారా విరాళాల సేకరణ

ఆలయ నిర్మాణానికి విదేశీ విరాళాలు పొందేందుకు వీలుగా లైసెన్స్ కోసం దరఖాస్తు చేయడానికి తమకు కొన్ని చట్టపరమైన సమస్యలు ఎదురయ్యాయని, అయితే అవస రమైన లాంఛనాలన్నీ పూర్తి చేశామని, ఎఫ్‌సీఆర్ఏ కింద ట్రస్ట్ రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశామని ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారు.

అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి 2019 నవంబరులో సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మందిర నిర్మాణం కోసం విరాళాలు వసూలు చేసేందుకు ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు 2021లో 'నిధి సమర్పణ్ అభియాన్'ను ఏర్పాటు చేశాయి. మందిర నిర్మాణం, ఇతర పనుల కోసం మార్చి వరకూ రూ. 900 కోట్లు ఖర్చు చేశామని, ఈ రోజుకు కూడా ట్రస్ట్ వద్ద సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.3,000 కోట్లు ఉన్నాయని చంపత్ రాయ్ వివరించారు. ఆన్‌లైన్ ద్వారా అందుతున్న సొమ్మును నిరంతరం ఖర్చు చేస్తూనే ఉన్నామని అన్నారు.

ఫైరింజన్ సిద్ధం చేస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, దీపాదాస్ మున్షి, మీనాక్షి నటరాజన్‌లతో ఈ కమిటీని నియమించి.. అభ్యర్థుల ప్రకటన తర్వాత అసంతృప్తులను బుజ్జగించే బాధ్యతను అప్పగించినట్టు తెలుస్తోంది. బుధవారం గాంధీభవన్‌లో జానారెడ్డి అధ్యక్షతన సమావేశమై అసంతప్తులు ఉన్న నియోజకవర్గాలపై కమిటీ సమీక్ష నిర్వహించినట్టు సమాచారం. ఇప్పటికే అభ్యర్థుల జాబితా మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో అసంతృప్తులు గాంధీభవన్ ముందు నిరసనలకు దిగుతున్నారు. తుది జాబితా ప్రకటించిన వెంటనే గాంధీభవన్‌పైకి భారీగా దండెత్తే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆశావహుల నుంచి వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసిందే. వాటిని వడపోయగా, నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున జాబితాలో మిగిలారు. మరికొన్ని చోట్ల ఒకటే పేరు ఖరారు చేసినట్టు తెలిసింది. అలాంటి పేర్లు 60 నుంచి 75 వరకు ఉంటాయని తెలుస్తోంది. ఇవి కాకుండా కొన్ని చోట్ల ఒకే నియోజకవర్గంలో పలువురు సమర్థవంతమైన నాయకులు ఉన్నారు. వారిలో ఏ ఒక్కరికి టికెటు ఇచ్చినా మరొకరు అలకబూనే ప్రమాదముంది. వారంతా ధర్నాలు, నిరసనలు, ముట్టడులు, ఆందోళనలు చేసే అవకాశం ఉన్నది. 2018లోనూ గాంధీభవన్‌లో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఈసారి కూడా అలాంటి పరిస్థితులే తలెత్తే అవకాశముండటంతో ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈనెల 18న అభ్యర్థుల జాబితాకు తుది మెరుగులు దిద్దేందుకు స్క్రీనింగ్ కమిటీ భేటీ కానుంది. అనంతరం ఏఐసీసీ కేంద్ర ఎన్నికల కమిటీ పరిశీలించనుంది. ఆ తర్వాత అక్టోబర్ నెలాఖరులోగా ఒకేసారి అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అధిష్టానం భావిస్తోంది. జాబితా ఆలస్యమవుతున్న నేపథ్యంలో కొంత మంది అభ్యర్థులకు ప్రచారం చేసుకోవాలంటూ మౌఖిక ఆదేశాలు అందినట్టు తెలిసింది. వారంతా ప్రచారానికి ముహూర్తాలు చూసుకుంటున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థులను ప్రకటించిన తర్వాత కూడా అనివార్యమైతే కొన్ని మార్పులు, చేర్పులు చేసే అవకాశం ఉందని అధిష్టానం చెబుతున్నట్టు సమాచారం. ఓ బలమైన అభ్యర్థి కాంగ్రెస్‌లోకి వచ్చే అవకాశం ఉంటే పార్టీ ఆదేశం మేరకు తప్పుకుని గెలిచే అభ్యర్థికి ఛాన్స్ ఇవ్వాల్సి ఉందని చెబుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో అక్కడ రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. ఆయన రాకను మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి కూడా అంగీకరించడంతో కథ సుఖాంతమైంది. అన్ని చోట్ల అలాగే ఉండే అవకాశం లేదు.అందుకే నివారణో పాయంగా కాంగ్రెస్ హైకమాండ్ జానారెడ్డిని రంగంలోకి దించిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

హక్కుల నేత వాహిద్ షేక్ నివాసంపై ఎన్ఐఏ దాడి

భీతావహ వాతావరణం సృష్టించిన పోలీసులు

ముంబయి : ముంబయిలోని మానవ హక్కుల నేత, పాఠశాల ఉపాధ్యాయుడు వాహిద్ షేక్ నివాసంపై బుధవారం ఉదయం పోలీసులు దాడి చేసి, బీభత్సం సృష్టించారు. ఉదయం ఐదు గంటల ప్రాంతంలో వాహిద్ నిద్రిస్తున్న సమయంలో పోలీసులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. తాము పోలీసులమని చెబుతూ తలుపులు తెరవాలని కోరారు. 2006 జూలై 11న జరిగిన వరుస పేలుళ్ల ఘటనకు సంబంధించిన కేసులో వాహిద్ ఇప్పటికే తొమ్మిది సంవత్సరాల జైలు జీవితం గడిపారు. మహారాష్ట్ర వ్యవస్థీకృత నేరాల చట్టం న్యాయస్థానం 2015లో ఆయన్ని విడుదల చేసింది. కాగా తలుపులు తెరిచే ముందు వాహిద్ వారంట్ చూపాలని పోలీసులను కోరగా వారు నిరాకరించారు. అనంతరం గుర్తింపు కార్డులు చూపాలంటూ ఆయన పదేపదే వారిని కోరారు. 'మొదట తాము ముంబయి పోలీసులమని వారు చెప్పారు. తర్వాత ఢిల్లీ నుండి వచ్చామని తెలిపారు. ఒకరేమో తాము యూపీ పోలీసులమని అన్నారు. పోలీసులకు సహకరిస్తానని వారికి చెప్పాను. పారదర్శకంగా వ్యవహరిస్తే ఇంటిలోకి రావచ్చని అన్నాను. లీగల్ నోటీసు ఇచ్చి సోదాలు చేసుకోవాలని సూచించాను' అని ఆ తర్వాత వాహిద్ ఫోన్‌లో చెప్పారు. వాహిద్‌ను, ఆయన భార్యా పిల్లలను ఇంటి నుండి బయటికి రాకుండా పోలీసులు చాలా సేపు నిర్బంధించారు.

ఉదయం 10 గంటలకు న్యాయవాది ఇబ్రహీం హర్బత్ అక్కడికి రాగానే తాను జాతీయ విచారణా సంస్థ (ఎన్ఐఏ) నుండి వచ్చామని పోలీసులు తెలిపారు. ఇటీవల నిషేధించిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కి వ్యతిరేకంగా నమోదైన ఓ కేసుకు సంబంధించి సోదాలు చేయడానికి వచ్చామని చెప్పారు. సెర్చ్ వారంట్ కోసం వాహిద్ పట్టుపట్టగా చేతిరాతతో రాసిన ఓ చిన్న కాగితాన్ని అందజేశారు. ఆ తర్వాత లిఖితపూర్వక వారంట్ కాపీ కోసం ఓ అధికారిని కార్యాలయానికి పంపారు. ఉదయం 11 గంటలకు సోదాలు ప్రారంభించారు. వాహిద్ పిల్లలు బయటకు వెళ్లేందుకు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో అనుమతించారు. పీఎఫ్ఐ మాడ్యూల్స్‌ను ధ్వంసం చేసేందుకే దాడులు జరిపామని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ స్థానిక పోలీసు చెప్పారు.

గత సంవత్సరం ప్రధాని నరేంద్ర మోడీ బీహార్ పర్యటనకు వచ్చినప్పుడు దానికి ఆటంకం కలిగించేందుకు కుట్ర చేశారంటూ నమోదు చేసిన కేసుకు సంబంధించి ఈ సోదాలు నిర్వహించారు. వాహిద్ నివాసం వద్ద ఆరు గంటల పాటు భీతావహ వాతావరణం సృష్టించిన పోలీసులు ఓ తలుపును ధ్వంసం చేశారు. ఇంటి వెలుపల అమర్చిన సీసీటీవీని కూడా పగలగొట్టారు.

పాత్రికేయుల అరెస్టులు పెరుగుతున్నాయి

- ప్రభుత్వ వ్యతిరేక చర్యల ఆరోపణలే అధికం

న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, సంపాదకుడు ప్రబీర్ పుర్కాయస్థ, మానవ వనరుల అభివృద్ధి విభాగం అధిపతి అమిత్ చక్రవర్తి నివాసాలపై దాడులు, వారి అరెస్టుల నేపథ్యంలో దేశంలో పత్రికా స్వేచ్ఛపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ సూచికలో భారత్ స్థానం నానాటికీ దిగజారిపోతుండటం మీడియా స్వేచ్ఛను ప్రశ్నార్థకం చేస్తోంది. పత్రికా స్వేచ్ఛ సూచికలో మన దేశం 161వ స్థానంలో (మొత్తం 180 దేశాలు) నిలిచింది. ఈ సూచిక ప్రకారం గత సంవత్సరం మన దేశం 150వ స్థానంలో, 2021లో 142వ స్థానంలో నిలిచింది. పాత్రికేయుల రక్షణ కమిటీ (సీపీజే) సమాచారం ప్రకారం గత దశాబ్ద కాలంలో దేశంలో అరెస్టయిన పాత్రికేయుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

1992 నుండి ఇప్పటి వరకూ 35 మంది పాత్రికేయులను నిర్బంధించగా వారిలో 29 మంది 2011 తర్వాత అరెస్టయిన వారే. 2021, 2022లో ఏడుగురు చొప్పున జర్నలిస్టులను కటకటాల వెనక్కి నెట్టారు. 1992 తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో పాత్రికేయులను అరెస్ట్ చేయడం అదే తొలిసారి. 1992 నుండి 2010 వరకూ కేవలం నలుగురు జర్నలిస్టులే అరెస్టయ్యారు. 2022లో ఏడుగురు జర్నలిస్టులను అరెస్ట్ చేయగా వారందరి పైనా ఇవే ఆరోపణలు చేశారు. 2021లో అరెస్ట్ చేసిన ఏడుగురిలో ఆరుగురిపై ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న అభియోగం మోపారు. 2011 తర్వాత అరెస్టయిన 31 మంది జర్నలిస్టుల్లో 29 మందిపై అంటే 93% మందిపై ఇవే ఆరోపణలు చేశారు.

రాజస్థాన్‌లో బీజేపీకి తలనొప్పి

కాషాయపార్టీలో టికెట్ల లొల్లి

- మాజీ ఉప రాష్ట్రపతి భైరాన్‌సింగ్ షెకావత్ అల్లుడి తిరుగుబాటు
- టికెట్ నిరాకరించటంతో నిరసనలు, ఆగ్రహజ్వాలలు



న్యూఢిల్లీ: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లో బీజేపీకి కొత్త తలనొప్పి ఎదురైంది. ఆ పార్టీ ఇప్పటికే తన మొదటి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఇదే ఇప్పుడు ఆ పార్టీలో నిరసనలు, ఆగ్రహ స్వరాలకు కారణమవుతున్నది. దాదాపు 12 ఎమ్మెల్యే స్థానాలకు పైగా ఇవే సీన్లు కనబడ్డాయి. టికెట్ దక్కని వారు తమదైన రీతిలో ఆందోళనలు చేస్తున్నారు. ఇది పరిస్థితి భారత మాజీ ఉపరాష్ట్రపతి భైరాన్‌సింగ్ షెకావత్ అల్లుడు నర్పత్ సింగ్ రాజ్వీకి ఎదరైంది. విద్యాధర్ నియోజకవర్గం నుంచి ఈయన మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే, ఈ సారి మాత్రం పార్టీ ఆయనకు టికెట్ నిరాకరించింది. ఈ నియోజకవర్గంలో ఆయన స్థానంలో ఎంపీ దియా కుమారికి అవకాశం కల్పించింది. ఇది నర్పత్ సింగ్‌కు ఆగ్రహాన్ని తెప్పించింది. పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు."భైరాన్ సింగ్ షెకావత్ వారసత్వాన్ని కించపరిచే వ్యూహం ఇది. నేను ఇక్కడి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థిని మార్చడం దిగ్భ్రాంతికరం. నేను బాధపడ్డాను. రాబోయే రోజుల్లో నా భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తాను" అని విద్యాధర్ నగర్ ఎమ్మెల్యే అన్నారు. బీజేపీ తొలి జాబితాలో 41 స్థానాలకు అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమే. ఇక అభ్యర్థుల ఎంపిక గందరగోళానికి దారి తీసిన స్థానాల్లో ప్రముఖమైనవి విద్యాధర్ నగర్, ఝోత్వారా, కిషన్‌గఢ్, నగర్, టోంక్, సంచోర్, కోట్‌పుట్లీలు ఉన్నాయి. మొత్తమ్మీద పార్టీ తొలి జాబితాలో ఏడుగురు ఎంపీలను చేర్చుకున్నది. తిరుగుబాటు నేతలను సముదాయించి పార్టీ అభ్యర్థులపై పోటీ చేయకుండా నిరోధించేందుకు బార్మర్ ఎంపీ, కేంద్ర మంత్రి కైలాష్ చౌదరి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

అసంతృప్తుల్లో ఎక్కువగా వసుంధర రాజే విధేయులు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నుంచి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ 41 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. అయితే, బీజేపీలో టికెట్లు దక్కని వారు తమదైన రీతిలో ఆందోళనలు, నిరసనలను చేస్తున్నారు. ఇందులోనూ రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే సింధియా వర్గీయులే అధికంగా ఉండటం గమనార్హం. భైరాన్‌సింగ్ షెకావత్ అల్లుడు సైతం రాజేకు సన్నిహితుడే. ఇక జోత్వారా అభ్యర్థిగా తొలగించబడిన తర్వాత వసుంధర రాజేను రాజ్‌పాల్‌సింగ్ షెకావత్ కూడా కలిశాడు. ఆయనే కాదు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనితా గుర్జార్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. తాను రాజేకు సన్నిహితురాలినైనందుకే తన పట్ల పార్టీ ఈ విధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. అయితే, ఈ పరిణామాలన్నీ బీజేపీకి రాబోయే ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలను తీసుకు వస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

కవితను కాపాడేది బీజేపీ ప్రభుత్వం కాదా?

- అదానీ కుంభకోణంపై సెబీ విచారణ ఏదీ : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో దొంగలను కాపాడేది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాదా?అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌పై హోంమంత్రి అమిత్‌షా, ప్రధాని మోడీ మాట్లాడిన మాటలు ఆత్మస్తుతి పరనిందలా ఉన్నాయని బుధవారం ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు. కుటుంబ సభ్యులు, కూతురును కాపాడుకోవడానికే సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారంటూ వారు చెప్తున్నారని తెలిపారు. అసలు వాళ్లను కాపాడేది బీజేపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో రాజీ ఒప్పందం కుదిరిన తర్వాతే వైసీపీ, బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయాలని కుట్ర పన్నాయని పేర్కొన్నారు. అందుకే మనీష్ సిసోడియాను జైల్లో పెట్టారని తెలిపారు. అందరూ కలిసి కుమ్మకై సిసోడియను మాత్రమే ఇరికించారని విమర్శించారు. అందులో కేంద్రం భాగస్వామ్యం లేదా?అని అడిగారు. సత్యం రామలింగరాజు మీద సెబీ విచారణ జరిపించారని గుర్తు చేశారు. అదానీ కుంభకోణంలో ఎందుకు సెబీ విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. పెద్ద కుంభకోణం బయట పెడితే ఆయన్ను కేంద్రంలోని బీజేపీ కాపాడుకుంటున్నదని విమర్శించారు. నిరాశ, నిస్పృహలో ఉన్నవారు, ఓటమికి దగ్గరవుతున్నవారు ఇలాంటి అబద్ధాలు, అనైతిక మాటలు మాట్లాడడం దేశానికి మంచిది కాదని తెలిపారు.

పెరికకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- శ్రీధర్‌బాబుకు పెరికల రాజకీయ ఐక్యత వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెరికల (పురగిరి క్షత్రియ) కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పెరికల రాజకీయ ఐక్యత కోరింది. ఈమేరకు బుధవారం గాంధీభవన్‌లో టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఆ కమిటీ చైర్మెన్ ముత్తినేని వీరయ్య, సభ్యులు కోట మల్లిఖార్జున్‌రావు, యర్రంశెట్టి మునిందర్, బుడగం శ్రీనివాస్, బుద్దే పెద్దన్న కలిసి వినతిపత్రం సమర్పించారు.

తంజావూరు విశ్వ విద్యాలయానికి స్వామినాథన్ పేరు

చెన్నై: తంజావూరులోని వ్యవసాయ కళాశాల, పరిశోధనా సంస్థకు ఇటీవల మరణించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ పేరు పెట్టనున్నారు. ఈ విషయాన్ని బుధవారం తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రకటించారు. అలాగే తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్లాంట్ ప్రోపగేషన్, జెనిటిక్స్ విభాగాల్లో టాపర్లుగా విద్యార్థులకు స్వామినాథన్ పేరిట అవార్డు అందచేస్తామని చేస్తామని వెల్లడించారు. తంజావూరులోని ఈచన్‌కోట్టైలో ఉన్న ఇన్‌స్టిట్యూట్‌ను డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ అగ్రికల్చరల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌గా మారుస్తామని ప్రకటించారు. పద్మవిభూషణ్, మెగసెసే అవార్డులతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో గౌరవం పొందిన స్వామినాథన్‌ను గౌరవించుకొనేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. 1960వ దశకంలో దేశంలో హరిత విప్లవానికి స్వామినాథన్ చేసిన కషిని స్టాలిన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ సందర్భంలో అయన చేసిన పనిని ప్రశంసించారు. స్వామినాథన్ 1969లోనే వాతావరణ మార్పుల గురించి మాట్లాడారని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. సెప్టెంబర్ 28న ఎం.ఎస్.స్వామినాథన్ చెన్నైలో తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే.

ఇకపై ఆ వివరాలన్నీ వెబ్‌సైట్లో పెట్టాల్సిందే

- యూనివర్సిటీలకు యూజీసీ మార్గదర్శకాలు



న్యూఢిల్లీ: ఉన్నత విద్యాసంస్థల్లో పారదర్శకతను పెంచేలా, విద్యార్థులు తప్పుదోవపట్టకుండా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలు తమ వెబ్‌సైట్‌లలో తప్పనిసరిగా ఉంచాల్సిన కంటెంట్‌కు సంబంధించి ఓ చెక్ లిస్ట్‌ను విడుదల చేసింది. విద్యా సంస్థలన్నీ ఇకపై తమ వెబ్‌సైట్లలో ఫీజులు, రిఫండ్ పాలసీ, హాస్టల్ వసతులు, స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్స్, ర్యాంకింగ్స్, అక్రిడిటేషన్ వంటి వివరాలను తప్పనిసరిగా పొందుపరచాల్సిందేనని స్పష్టం చేసింది. కొన్ని విశ్వవిద్యాలయాలు తమ వెబ్‌సైట్లలో ప్రాథమిక సమాచారాన్ని కూడా పేర్కొనకపోవడం, కొన్ని వెబ్‌సైట్లు సరిగా పనిచేయకపోవడం, అప్‌డేట్ చేయకపోవడం వంటి అంశాలను గమనించిన తర్వాతే ఈ చర్యలు చేపట్టినట్టు యూజీసీ చైర్మెన్ ప్రొఫెసర్ జగదీశ్ కుమార్ తెలిపారు. కాలేజీలు/యూనివర్సిటీలకు సంబంధించిన ప్రాథమిక సమాచారం అందుబాటులో లేకపోతే విద్యార్థులకు చాలా అసౌకర్యంగా ఉంటుందని జగదీశ్ కుమార్ అన్నారు. అందువల్లే విద్యాసంస్థలు వెబ్‌సైట్లలో పొందుపరచాల్సిన అంశాలతో చెక్‌లిస్ట్‌ను తయారు చేసినట్టు తెలిపారు. ఈ చెక్‌లిస్ట్‌లో ఉన్నత విద్యాసంస్థలు/వర్సిటీల పేటెంట్ల వివరాలు, విదేశీ, పరిశ్రమలతో సహకారం, అంతర్గత నాణ్యత భరోసా కేంద్రం, అంతర్గత ఫిర్యాదుల కమిటీ, హెల్ప్‌లైన్‌తో కూడిన యాంటీ ర్యాగింగ్ సెల్, సమాన అవకాశాలకు సంబంధించిన విభాగం, పూర్వ విద్యార్థుల సంఘం, అంబుడ్స్‌మన్, అనుబంధ కళాశాలలు, ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు, విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కార కమిటీ, సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విభాగం, పౌర సంబంధాల విభాగం, అప్పిలేట్ అథారిటీ తదితర వివరాలతో యూజీసీ చెక్‌లిస్ట్ రూపొందించింది.

మరోసారి ఆఫ్ఘన్‌లో భూకంపం..

కాబూల్: ఇటీవలే వరుస భూకంపాలతో దద్దరిల్లిన ఆఫ్ఘనిస్తాన్‌లో సహాయక చర్యలు కొనసాగుతుండగానే మరో భూకంపం సంభవించింది. బుధవారం తెల్లవారుజామున 6.11 గంటలకు 6.1 తీవ్రతతో భూమి కంపించింది. హెరాత్ నగరానికి 29 కిలో మీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. అయితే ఈ భూకంపం వల్ల జరిగిన ఆస్తి నష్టం, ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, కొన్ని రోజుల క్రితం గంటల వ్యవధిలో సంభవించిన వరుస భూకంపాలు అఫ్ఘానిస్థాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. భారీ భవనాలు కుప్పకూలడంతో 2 వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

ఏపీ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు నలుగురు నూతన న్యాయమూర్తులను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. సీనియర్ న్యాయవాదులు హరినాథ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, న్యాపతి విజయ్‌ను హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రతిపాదనలకు సీజేఐ డివై చంద్రచూడ్ సారథ్యంలోని కొలీజియం ఆమోదం తెలిపింది. మొత్తంగా వివిధ హైకోర్టులకు జడ్జీలుగా 13 మంది పేర్లను కొలీజియం సిఫారసు చేసింది. ఢిల్లీ హైకోర్టు జడ్జీలుగా జ్యుడిషియల్ అధికారులు శలిందర్ కౌర్, రవిందర్ దుడేజను సిఫారసు చేసింది. ఈ జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. కేంద్ర న్యాయశాఖ ఆమోదం లభించాల్సి ఉంది.

హరినాథ్ నూనెపల్లి

సుప్రీంకోర్టు కొలీజియంలోని న్యాయమూర్తులు హరినాథ్ నూనెపల్లిని హైకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఆయనపై ఎటువంటి ప్రతికూలతను సూచించలేదు. అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని సంబంధిత వాస్తవాలు, పరిస్థితులను సుప్రీంకోర్టు కొలీజియం పరిగణనలోకి తీసుకుంది. అన్ని విషయాల పరిశీలన అనంతరం హైకోర్టు న్యాయమూర్తిగా నియామకానికి తగినవారని భావించింది.

కిరణ్మయి మండవ

కిరణ్మయి మండవ పేరును కొలిజియం న్యాయమూర్తులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కిరణ్మయి మండవ హైకోర్టు న్యాయమూర్తిగా నియామకానికి తగినవారని భావించారు. కేంద్ర ప్రభుత్వం పరిశీలన అనంతరం అన్నింటినీ దష్టిలో ఉంచుకుని కొలీజియం కిరణ్మయి పేరును పరిగణనలోకి తీసుకుంది.

సుమతి జగడం

సుమతి జగడం ఫైల్ పై కొన్ని ప్రతికూల ఇన్‌పుట్‌లు ఉన్నా భారత ప్రభుత్వం అంచనాను దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్డ్ కులాల వర్గానికి చెందిన మహిళ అయిన ఈమెను హైకోర్టు న్యాయమూర్తిగా నియమించేందుకు కొలీజియం నిర్ణయం తీసుకుంది.

న్యాపతి విజయ్

కొలీజియం న్యాయమూర్తులు నలుగురు న్యాపతి విజయ్ ను హైకోర్టు న్యాయమూర్తిగా నియమించేందుకు అంగీకరించారు. అయితే జస్టిస్ జేకే మహేశ్వరి ఎటువంటి అభిప్రాయం ఇవ్వలేదు.

ఐదురోజుల భీకర యుద్ధంలో 3,500 మందికిపైగా మృతి



గాజా: ఇజ్రాయెల్ పాలస్తీనాల మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. శనివారం నుంచి మొదలైన ఈ యుద్ధం వల్ల ఐదురోజుల్లో వేలాది మంది మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. దేశ చరిత్రలోనే అత్యంత ఘోరమైన దాడిగా గాజా అధికారులు తెలిపారు. ఈ యుద్ధం వల్ల ఇజ్రాయెల్‌లో దాదాపు 1,200 మందికి పైగా మృతి చెందారు. అలాగే గాజా స్ట్రిప్‌లో 900 మందికిపైగా మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఇక ఈ భీకర పోరులో పాలస్తీనా హమాస్ గ్రూపుకు చెందిన 1,500 మంది మిలిటెంట్ల మృతదేహాలను గుర్తించినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. పాలస్తీనా, ఇజ్రాయెల్ ఇరువైపులా దాదాపు మొత్తం 3,600 మందికిపైగా మృతి చెందారని అధికారులు వెల్లడించారు. గాజాలోని హమాస్ ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ రాత్రిపూట జరిపిన దాడుల్లో కనీసం 30 మంది మృతి చెందారు. సైనిక విమానాలను గుర్తించేందుకు హమాస్ ఉపయోగించే అధునాతన ఫైటర్ జెట్ విమానాలను ఇజ్రాయెల్ సైన్యం నాశనం చేసింది.

లండన్ ఎయిర్‌పోర్టులో భారీ అగ్నిప్రమాదం..

- విమానాల రాకపోకలను నిలిపివేత

లండన్: బ్రిటన్ రాజధాని లండన్‌లోని లూటన్ విమానాశ్రయంలో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎయిర్‌పోర్ట్‌లోని కారు పార్కింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా ఇతర వాహనాలకు కూడా అంటుకోవడంతో అగ్ని జాలలు ఎగసిపడ్డాయి. దీంతో పార్కింగ్ పైకప్పు పాక్షికంగా కూలిపోయింది. ఈ ప్రమాదంతో విమానాల రాకపోకలను నిలిపివేశారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని రకాల విమానాలను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీస్ సిబ్బంది మంటలను ఆర్పడంతో పాటు, విమానాశ్రయంలోని ఇతర భవనాలు, వాహనాలకు మంటలు వ్యాపించకుండా నిరోధించారని చెప్పారు.

ప్రపంచ ఆర్థికాభివద్ధికి, ఆవిష్కరణలకు కేంద్రంగా భారత్ : ప్రధాని మోడి

న్యూఢిల్లీ : దేశ ప్రజల శక్తి, నైపుణ్యాల కారణంగానే ప్రపంచ ఆర్థికాభివద్ధిలో భారత్ మెరుగైన స్థానానికి చేరుకుంటోందని ప్రధాని మోడి అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ 'వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్' పేరుతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ దేశాల వద్ధి రేటు అంచనాలను విడుదల చేసింది. భారత్ వద్ధి రేటు అంచనా 6.3 శాతంగా ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ పేర్కొంది. ఇటీవల భారత్ వద్ధి రేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.5 శాతంగా పేర్కొంది. దానికి 0.2 శాతం తగ్గించి 6.3గా ఐఎంఎఫ్ అంచనా వేసింది. గత జులైలో భారత్ వద్ధి రేటును 6.1 శాతంగా ఐఎంఎఫ్ పేర్కొనడం గమనార్హం. ఈసారి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా వద్ధి రేటు భారత్ కంటే తక్కువగా ఉంటుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ఐఎంఎఫ్ అంచనాలను ఉద్దేశించి ప్రధాని మోడి ట్వీట్ చేశారు. " దేశ ప్రజల శక్తి, నైపుణ్యాల కారణంగానే అంతర్జాతీయ ఆర్థికాభివద్ధికి, ఆవిష్కరణలకు భారత్ కేంద్రంగా నిలుస్తోంది. సుసంపన్నమైన భారత్‌ను సాధించే దిశగా మన ప్రయాణాన్ని బలోపేతం చేస్తూ ముందుకు సాగుదాం. మన సంస్కరణలను మరింత పెంచుదాం " అని ప్రధాని పేర్కొన్నారు.

పత్తి కొనుగోళ్లు పట్టని సీసీఐ

- మార్కెట్‌లోకి పాత, కొత్త పత్తి
- దళారులు, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు
- కొనుగోళ్లు ప్రారంభించని జిన్నింగ్ మిల్లులు
- కేంద్రం ప్రకటించిన ఎంఎస్పీ రూ.7020 మాత్రమే
- పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి: రైతు సంఘం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులెదురైనా ఒకటికి రెండు సార్లు విత్తనాలు విత్తుకుని రైతులు పత్తిని సాగు చేశారు. తెల్ల బంగారం సాగు కలిసొస్తే తమ రెక్కల కష్టానికి ఫలితం దక్కుతుందన్న ఆశతో పత్తి సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సుమారు ఐదున్నర లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. గతేడాది పత్తి కొంత నిల్వ ఉంది. ఈ సీజన్ పత్తి కూడా చేతికొస్తుండటంతో మార్కెట్‌కు తీసుకెళ్తున్నారు. కాగా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మాత్రం జాడలేదు. బహిరంగ మార్కెట్‌లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు చర్యల వల్ల పత్తి రైతులు నిలువు దోపిడికి గురవుతున్నారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర నామమాత్రంగా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో పత్తి సాగు గణనీయంగా పెరుగుతోంది. సంగారెడ్డి జిల్లాలో 3,58,690 ఎకరాలు, సిద్దిపేట జిల్లాలో 1,09,430 ఎకరాలు, మెదక్ జిల్లాలో 48,500 ఎకరాల్లో పత్తి సాగైంది. మూడు జిల్లాల్లో కలిపి 5.16 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. సగటు దిగుబడుల్ని బట్టి 51 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడులు వచ్చే అవకాశముందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అధిక వర్షాలు పడకపోవడంతో పత్తి దిగుబడులు ఆశించిన మేరకు వచ్చే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పలు చోట్ల ముడి పత్తి చేతికొస్తుంది. పత్తి కాయలు విచ్చుకుంటున్న దశలో పైర్లున్నాయి. పత్తి తీత పనులు షురూ అవ్వడంతో రైతులు ఈ సీజన్ పత్తితో పాటు నిల్వ చేసిన గత సీజన్ పత్తిని మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. నవంబర్ మొదటి వారం నుంచి కొత్త పత్తి ఎక్కువ మొత్తంలో మార్కెట్‌కు తేనున్నారు.

ఏటేటా పెరుగుతున్న సాగు ఖర్చులు

సస్య విప్లవం పేరిట హైబ్రీడ్ విత్తనాలు వచ్చాయి. దిగుబడులు కొద్దిమేరకు పెరిగినా ఆ మేరకు తెగుళ్ల బెడద అధికమై సాగు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. జూన్ చివరి వరకు వర్షాలు పడకపోయే సరికి రైతులు కొద్దిపాటి జల్లులకు విత్తనాలు వేశారు. ఆ తర్వాత జులైలో వర్షాలు పడటంతో రెండో సారి కూడా విత్తనాలు విత్తుకోవాల్సి వచ్చింది. దాంతో విత్తన ఖర్చులు పెరిగాయి. పైర్లు ఎదుగుతున్న దశలో ఏపు పురుగు, ఎర్రగులాబీ వంటి తెగుళ్ల బెడద వల్ల ఎరువులు, పురుగు మందుల్ని అధికంగా వాడాల్సి వచ్చింది. పత్తి సాగు ఖర్చులే కాకుండా కౌలు రేట్లు కూడా పెరిగాయి. దాంతో 60 శాతంగా ఉన్న కౌలు రైతులపై సాగు పెట్టుబడుల భారం పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్‌లో వాతావరణం బాగుండటంతో పత్తి పైర్లు ఏపుగా పెరిగాయి. ఎర్రనేలల్లో ఎకరానికి 7 నుంచి 8 క్వింటాళ్ల వరకు, నల్లరేగడి నేలల్లో పది క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. పత్తి దిగుబడులు వచ్చే సమయంలో మద్దతు ధరలు ఆశించిన మేరకు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ ద్వారా కొనుగోలు చేసేందుకు ఎక్కడా కేంద్రాల్ని పెట్టలేదు. ముడి పత్తి తెంపి అమ్ముకుంటే పెట్టుబడుల భారాల నుంచి కొంత ఉపసమనం కలుగుతుందని రైతులు ఆశిస్తున్నారు.

జాడలేని సీసీఐ.. జిన్నింగ్ మిల్లులే దిక్కు

గత సీజన్ పత్తిని కొనుగోలు చేయని సీసీఐ.. కనీసం ఈ సీజన్‌లోనైనా ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గత సీజన్‌లో పత్తి ధరలు హెచ్చుతగ్గులుండటంతో ధర పెరుగుతుందన్న ఆశతో రైతులు నిల్వ చేసుకున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంచినా ధర రాకపోవడంతో తక్కువ ధరలకే అమ్ముకున్నారు. ఇప్పటికే ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతులు గత సీజన్ పత్తిని నిల్వ ఉంచారు. రాష్ట్రంలో గత సీజన్‌లో సీసీఐ 87 కొనుగోలు కేంద్రాల్ని పెట్టినట్టు చెప్పినా ఎక్కడా కొనుగోళ్లు చేయలేదు. పత్తి సాగు అధికంగా ఉన్న సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో ఇప్పటి వరకు సీసీఐ ఎన్ని కొనుగోలు కేంద్రాల్ని ఎక్కడెక్కడ పెట్టబోతుందన్న విషయాన్ని ప్రకటించలేదు. సిద్దిపేట జిల్లాలో 23, సంగారెడ్డి జిల్లాలో 30 కాటన్, జిన్నింగ్ మిల్లులున్నాయి. వీటిల్లో కొన్ని మిల్లుల్లోనే పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. ఈ సారి కూడా జిన్నింగ్ మిల్లుల్లోనే పత్తి కొనుగోలు నిర్వహిస్తామని ఇప్పటికే సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ప్రకటించారు. నూలు ధారం విక్రయాలు ఆశించిన మేరకు లేనందున ఆ ప్రభావంతో అంతర్జాతీయంగా బేళ్ల కొనుగోలు తగ్గనున్నట్టు చెబుతున్నారు. అందుకే జిన్నింగ్ మిల్లుల యజమానులు కూడా పత్తి కొనుగోలు విషయంలో ఆచితూచి చేయాలని అనుకుంటున్నట్టు తెలుస్తోంది. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో ఏ ఒక్క జిన్నింగ్ మిల్లు కూడా పత్తి కొనుగోళ్లను షురూ చేయలేదు.

గిట్టుబాటు కాని ఎంఎస్పీ ధర

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పత్తి రైతులకు గిట్టుబాటు కాని పరిస్థితి ఉంది. ఏటేటా సాగు ఖర్చులు పెరుగుతున్నాయి. వాతావరణ మార్పుల వల్ల వంట నష్టం వాటిల్లుతుంది. నాణ్యమైన పత్తికి క్వింటాల్‌కు రూ.7020 మద్దతు ధరగా ప్రకటించారు. 8 శాతం లోపు తేమ ఉన్న పత్తికి మాత్రమే మద్దతు ధర వర్తిస్తుంది. తేమ 8 శాతానికి ఎక్కువ ఉంటే ఎంఎస్పీ ఇవ్వని పరిస్థితి ఉంది. దీన్ని ఆసరా చేసుకుని బహిరంగ మార్కెట్‌లో దళారులు రైతుల్ని నిలువు దోపిడి చేస్తున్నారు. సిండికేట్ వ్యాపారులు సైతం కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారు. పత్తి ధరల్ని పరిశీలిస్తే.. మే, జూన్‌లో రూ.7 వేల నుంచి 7450 ఉండగా జులైలో రూ.7350 ఉంది. ఆగస్టులో రూ.7650 ఉండగా సెప్టెంబర్‌లో రూ.7550 పలికింది. ప్రస్తుతం రూ.8 వేలు ఉన్నప్పటికీ దళారులు, వ్యాపారులు మాత్రం ఏడు వేల లోపే కొంటామని చెబుతున్నారు. గత సీజన్‌లో రైతులు తీసుకొచ్చే పత్తికి సీసీఐ అనేక కొర్రీలు చెప్పి కొనుగోలుకు నిరాకరించింది. అదే పత్తిని జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు చేసి సీసీఐకి ఇస్తే వాళ్లకు మాత్రం మద్దతు ధర ఇచ్చారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. కేంద్రం ప్రకటించిన ఎంఎస్పీ పెట్టుబడులకు సరిపోవడంలేదు. సీసీఐ రైతుల నుంచి కాకుండా వ్యాపారులు, మిల్లుల నుంచి కొనుగోలు చేస్తుంది. మార్కెట్‌లో దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారు. ప్రభుత్వ పత్తికి మద్దతు ధర రూ.10 వేలు ప్రకటించాలి. దళారులు, వ్యాపా రుల దోపిడిని అరికట్టాలి.

: గొల్లపల్లి జయరాజు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు

సమగ్ర వ్యవసాయ ప్రణాళికను పొందుపర్చాలి

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉంచాలి : రైతు సంఘం రౌండ్ టేబుల్‌లో వక్తలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో రాజకీయ మ్యానిఫెస్టోల్లో సమగ్ర వ్యవసాయ ప్రణాళికను పొందుపరచాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్తలు అనేక సలహాలు, సూచనలు ఇచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వివరించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, అఖిల భారత ప్రగతిశీల రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహ్మారెడ్డి,



తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, చైతన్యసేద్యం ఎడిటర్ అరిబండి ప్రసాదరావు, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, రాష్ట్ర నాయకులు కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ప్రసాద్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం. ధర్మానాయక్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. అశయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకులు మురళీ రెడ్డి తదితరులు మాట్లాడారు.

మ్యానిఫెస్టోలో పొందుపరచాల్సిన అంశాలపై సూచనలు, సలహాలు

- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు రైతాంగ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అక్టోబర్ 20లోపు ఇవ్వాలి.
- అన్ని జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి జిల్లా అధ్యక్షులకు వినతి పత్రాలు ఇవ్వాలి.
- ప్రస్తుతం ధరణిలో 20 లోపాలు ఉన్నట్లు అందరూ అంగీకరిస్తున్నారు. సమగ్ర భూసర్వే నిర్వహించి ధరణిలో ఉన్న లోపాలన్నింటిని పరిష్కరించాలి.
- ప్రతి మూడు గ్రామాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించాలి. జిల్లా స్థాయిలో భూసార పరీక్షలు జరిపి పంటల ప్రణాళికను రూపొందించాలి. రాష్ట్ర అవసరాలకు తగినట్లుగా పంటల ప్రణాళిక ఉండాలి. ఉపకరణాలను అందుబాటులో పెట్టాలి.
- రాష్ట్రానికి విత్తన చట్టం తప్పనిసరిగా ఉండాలి. నాణ్యతలేని విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలి. ఆ తర్వాత ఆయా కంపెనీల నుంచి వసూలు చేసుకోవాలి.
- వ్యవసాయ పరిశోధన కేంద్రాలను సమర్థవంతంగా పని చేయించాలి. నిధులు ఇవ్వాలి.
- రాష్ట్రంలోని వ్యవసాయ బావులకు 24 గంటల నాణ్యమైన కరెంటు అందుబాటులో ఉంచాలి. విద్యుత్ షాక్ వల్ల రైతులు, పశువులు చనిపోయినచో వారికి రూ.5 లక్షల వరకు పరిహారం చెల్లించాలి.
- ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి. దళిత, గిరిజనులకు 15శాతం ప్రత్యేకించి రుణాలు ఇవ్వాలి. మొదటి రెండు సంవత్సరాలు వడ్డీ మాఫీ చేయాలి.
- ఆకాల వర్షాలు, అధిక వర్షాలు, వడగండ్ల వాన, కరువులు, అడవి జంతువుల నుంచి పంట నష్టం జరిగినప్పుడు పరిహారం ఇవ్వాలి. పంటలభీమా సౌకర్యం కల్పించాలి.18 -75 ఏండ్ల వయస్సుగల రైతులకు రైతు బీమా వర్తింపజేయాలి. ప్రభుత్వమే బీమాను చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.
- రాష్ట్రంలో ధరల నిర్ణయాక కమీషన్ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని పంటలకు సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం కలిపి నిర్ణయించే సూత్రం. (సి2శాతం+50శాతం) ప్రకారం మద్దతు ధరలను నిర్ణయించి కొనుగోళ్ళు చేయాలి.:
- పశువులు, చేపలు, గొర్రెలు, మేకలు, కోళ్ళు తదితర అనుబంధ రంగాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి. బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి.పశువైద్య శాలలు ఏర్పాటు చేయాలి. మొబైల్ పశువైద్య శాలను ఏర్పాటు చేయాలి.
- రాష్ట్రంలోని కౌలు రైతులను గుర్తించడానికి గ్రామ సభలు జరపాలి. 2011 చట్టం ప్రకారం గుర్తించిన వారికి "రుణ అర్హత కార్డులు" ఇవ్వాలి.ప్రభుత్వ పథకాలను కౌలు రైతులకు వర్తింపజేయాలి.
- 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి. పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలి. ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి.
- కేరళ తరహాలో రాష్ట్ర బడ్జెట్ మొత్తాలు సహకార వ్యవస్థలో డిపాజిట్లు చేయాలి.
- రైతులకు అదనపు ఆదాయం వచ్చే విధంగా ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి.
- రాష్ట్ర బడ్జెట్‌లో ఉద్యాన శాఖకు కనీసం రూ.2వేల కోట్లు కేటాయించాలి.
- లిఫ్ట్ పథకాలకు విద్యుత్ సరఫరాను పెంచాలి. ప్రభుత్వమే నిర్వహించాలి.
- పేదలకు కమ్యూనిటీ బోర్లు వేసి ప్రభుత్వమే నిర్వహించాలి.
- రుణ విమోచన కమీషన్‌ను 10 ఎకరాల రైతుల వరకు విస్తరించి అమలు చేయాలి.
- 57 సంవత్సరాలకు పైబడిన రైతుకు ప్రతినెల రూ.5,000 పెన్షన్ ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వ పెన్షన్ పథకాలు కూడా అమలు చేయాలి. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలి.
- వ్యవసాయోత్పత్తుల నిల్వకు గోదాంల సౌకర్యం కల్పించాలి. రైతుల వ్యవసాయోత్పత్తులను తాకట్టు పెట్టుకొని 75 శాతం రుణాలు ఇచ్చే 'పథకాన్ని' అమలు చేయాలి.
- అభివద్ధి కార్యక్రమాల కోసం భూ సేకరణ చేసే సందర్భంలో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలి.
- రైతుల సమస్యలను పరిష్కారించడానికి జిల్లా స్థాయిలో అఖిలపక్ష రైతు సంఘాలతో కమిటీ వేయాలి. ఆ కమిటీ సూచనలను జిల్లా వ్యవసాయ రెవెన్యూ అధికారులు అమలు చేయాలి.

ఎలక్ట్రిక్ బస్సుల్ని త్వరగా ఇవ్వండి

- హర్యానాలో తయారవుతున్న బస్సుల్ని పరిశీలించిన టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో3



ప్రజారవాణాను మెరుగుపర్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ)కి త్వరగా ఎలక్ట్రిక్ బస్సుల్ని అందించాలని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ కోరారు. బుధవారంనాడాయన హర్యానాలోని పల్వాల్‌లో జేబీఎమ్ గ్రూప్ తయారు చేస్తున్న ఎలక్ట్రిక్ బస్సుల యూనిట్‌ను సందర్శించారు. జేబీఎమ్ గ్రూప్ టీఎస్ఆర్టీసీకి 500 బస్సుల్ని అందించేలా ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా అక్కడి బస్ బాడీ యూనిట్‌ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి సజ్జనార్ సందర్శించారు. ప్రస్తుతం విజయవాడ మార్గంలో పది ఎలక్ట్రిక్ బస్సుల్ని టీఎస్ఆర్టీసీ నడుపుతున్నది. మరికొన్ని ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ బస్సులు వస్తే వాటిని దూర ప్రాంతాలకు తిప్పుతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సంస్థ తరఫున ఇప్పటి వరకు 1,860 ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చామన్నారు. వీటిలో కొన్ని బస్సుల్ని డిసెంబర్‌నాటికి అందిస్తామని జేబీఎం గ్రూప్ హెడ్ సేల్స్(నార్త్) ముఖేశ్ శర్మ, జీఎం ఆపరేషన్స్ ప్రశాంత్ శర్మ తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని ఈ సందర్భంగా ఎమ్‌డీ వారికి సూచించారు. నూతన ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణికులను లెక్కించే సదుపాయంతో పాటు, భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి, నివారించేందుకు ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డీఎస్ఎస్) ఏర్పాటు చేస్తున్నారు. అలాగే బస్సు రివర్స్ చేసేందుకు పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా, బస్సు ఏ రూట్లో వెళ్తుందో తెలిపేందుకు ఎల్ఈడీ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని ఎమ్‌డీ సజ్జనార్ వివరించారు. హర్యానా వెళ్లిన వారిలో టీఎస్ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి ఆర్ఎం శ్రీధర్, సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ఎం భీంరెడ్డి, స్పెషల్ ఆఫీసర్(ప్రాజెక్ట్స్) భాను ప్రసాద్, జేబీఎం గ్రూప్ ప్రతినిధులు నిఖిల్ ఓజా, అమిత్ వర్మ, మనోహర్ లాల్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక వ్యవస్థకు సహకార వ్యవస్థ వెన్నుముక

- గవర్నర్ తమిళిసై



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశ ఆర్థిక వ్యవస్థకు సహకార వ్యవస్థ వెన్నుముక లాంటిదని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. నేషనల్ కో ఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీయూఐ) ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో సహకార అభివృద్ధిపై దక్షిణాది రాష్ట్రాల ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ సహకార రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రధాని మోడీ సహకార రంగానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఎన్‌సీయూఐ అన్ని రంగాల వారికి శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నదని కొనియాడారు. ఈ సమావేశంలో ఎన్‌సీయూఐ అధ్యక్షులు దిలీప్ సంఘానీ, టీఎస్ మార్క్‌ఫెడ్ చైర్మెన్ ఎం.గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి నిరసన సెగ

- పల్లా గో బ్యాక్ అంటూ జేఏసీ నాయకుల నినాదాలు

నవతెలంగాణ-చేర్యాల



ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని ప్రకటించడంతో బుధవారం ఆయన కొమురవెల్లిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొమురవెల్లి నుంచి చేర్యాల మీదుగా జనగామ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాగా, సిద్దిపేట జిల్లా చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న నాయకులు.. పల్లా గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ అయన్ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిరసనను గమనించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి దీక్షా శిబిరం వద్దకు వచ్చి జేఏసీ నాయకులతో మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ వారు పల్లా గో బ్యాక్, చేర్యాల ద్రోహి పల్లా రాజేశ్వర్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో ఆయన వెనుతిరిగారు. అటు జేఏసీ నాయకులు, ఇటు పల్లా అనుచరుల నినాదాలతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరు గ్రూపు నాయకులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు.

రైతుబంధు పేరుతో సబ్సిడీల్లో కోత

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరు చెప్పి అన్నదాతలకు వ్యవసాయ పథకాలు, సబ్సిడీల్లో కోత పెడుతున్నదని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. ఉచిత ఎరువులు, ఉచిత విత్తనాలు, పంట బీమా, కనీస మద్దతు ధర, బోనస్ అంటూ ప్రగల్భాలు పలికి రైతులను కేసీఆర్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, తమ పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా తెలంగాణలో బీఆర్ఎస్ కుటుంబ పాలన, అరాచకాలను ప్రజాకోర్టులో నిలదీస్తే కేటీఆర్ జీర్ణించుకోలేక కుసంస్కారంగా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పారాచూట్‌లా దూరి వారసత్వ రాజకీయాలతో కేటీఆర్ ఎదిగారని విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. తెలంగాణను సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా మారుస్తామన్న హామీ ఏమైందని కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఏజెన్సీలకు కొమ్ముగాస్తూ నకిలీ విత్తనాలతో రైతుల పొట్టగొడుతున్నారని ఆరోపించారు. పంట నష్టపోయి కౌలు రైతు దంపతులు అశోక్, సంగీత ఆత్మహత్య చేసుకున్నా సర్కారుకు పట్టడం లేదని విమర్శించారు. గిరిజన మ్యూజియానికి, సైన్స్ సిటీకి, చర్లపల్లిలో సాటిలైట్ స్టేషన్ కోసం ఇప్పటిదాకా పూర్తిస్థాయిలో భూములివ్వలేదన్నారు. రాష్ట్రంలో ఇంటర్, టీఎస్‌పీఎస్సీ పరీక్షలను ఒక్కదాన్నీ సక్రమంగా నిర్వహించకుండా లక్షలాది మంది నిరుద్యోగుల పొట్టగొట్టారని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను రూ.6 లక్షల కోట్ల అప్పులఊబిలోకి ఎందుకు పోయిందని ప్రశ్నించారు. కేసీఆర్ ఎన్నికలను నోట్ల కట్టలు, మద్యమయంగా మార్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, అరాచకాలను ఎండగట్టేలా తమ పార్టీ ఆధ్వర్యంలో చార్జిషీట్ రూపొందించి ప్రజాకోర్టులో నిలబెడుతామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా పీపుల్స్ మ్యానిఫెస్టో రూపొందిస్తామని చెప్పారు.

ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఇంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బుధవారం ఇంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలనీ నాదీ..ఈ కాలనీ ప్రజల కష్టసుఖాలను నేను పంచుకుంటాను అని అన్నారు. ఈ కాలనీని అభివృద్ధి చేసిన ఘనత మంత్రి సబితా ఇంద్రారెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలను వనస్థలిపురం పోలీసులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా బుధవారం వనస్థలిపురం రైతు బజార్ వద్ద సీఐ జలంధర్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. కమలానగర్‌కు చెందిన తన్నీరు వందనం క్రెటా కారులో లక్ష రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డబ్బుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను చూపించి.. నగదును తీసుకెళ్లాలని బాధితుడికి సీఐ జలంధర్ రెడ్డి సూచించారు.

అక్రమ నగదు, మద్యంపై పటిష్ట నిఘా ఉండాలి

- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- రోజువారీ నివేదిక తప్పనిసరి
- ఎం.సీ.సీ నోడల్ అధికారి, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు బుధవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్ టీమ్‌లకు ఎం.సీ.సీ నోడల్ ఆఫీసర్, ఈ.వీ.డీ.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి హెడ్‌ఆఫీస్‌లో శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ 9న విడుదలైన నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎం.సీ.సీ.లో ఎఫ్.ఎస్.టీ, వీ..ఎస్.టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక అందించాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జీ.పీ.ఎస్. ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలి తెలిపారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వేలెన్స్ టీమ్ లు రికార్డు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ లు సీజ్ చేసిన నగదును కోర్టుకు సమర్పించాలని, ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్ (డి.జీ.సి హైదరాబాద్ కలెక్టరేట్) కు సమర్పించాలని ఆదేశించారు. ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదును సంబంధిత వ్యక్తులకు అందజేస్తారని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం నగర ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని, 50వేలకు పైబడి ఉన్న నగదుకు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రజలను ప్రలోబాలకు గురి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా ఇంటి లోపల నగదు ఉంది అన్న సమాచారం అందిన వెంటనే ఇన్‌కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఉన్నదని తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు తమ ఖర్చును 40 లక్షలలోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎన్నికల వ్యయ మానిటరింగ్ నోడల్ అధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ... ఎన్నికల అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాన్ని చూపించకపోతే సెక్షన్ 10ఎ కింద డిస్మిస్ చేసే అవకాశం ఉందన్నారు. అకౌంటింగ్ టీమ్‌లు ప్రత్యేకంగా ఎస్.ఓ.ఆర్ (షాడో ఆఫ్ రిజిస్టర్) ఎఫ్.సి (ఎవిడెన్స్) ఎప్పుటికప్పుడు పొందుపర్చడం జరుగుతుందని తెలిపారు. పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులకు వంద నిమిషాలలోపు సమాధానం ఇవ్వాలని తెలిపారు. సుమోటో ద్వారా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు కూడా ఫిర్యాదులను సి-విజిల్‌లో పొందుపరచవచ్చిని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు సి-విజిల్ ఇన్వెస్టిగేటర్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ,వీడియో సర్వేలెన్స్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 15 నియోజక వర్గాలలో
రిటర్నింగ్ అధికారుల నియామకం

- ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలలో రిటర్నింగ్ అధికారులను హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ నియమించారు. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి జీహెచ్‌ఎంసి భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న వి.లక్ష్మినారాయణ (సెల్ నెం. 95501 47479) రిటర్నింగ్ అధికారిగా నియమించారు. అదేవిధంగా మలక్ పేట్ నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా అర్బన్ ల్యాండ్ సీలింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న కె. వెంకట ఉపేందర్ రెడ్డి (సెల్ నెం. 94408 15870), అంబర్ పేట్ నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ల్యాండ్ అక్విజిషన్ జనరల్‌గా పనిచేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ బి.అపర్ణ (సెల్ నెం. 96188 77044), ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ గా పనిచేస్తున్న వెంకటేష్ దొత్రె (సెల్ నెం.78424 52571), జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ రెవెన్యూ డిజనల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న టి.రవి (సెల్ నెం. 94408 15891), సనత్ నగర్ నియోజకవర్గానికి హెచ్.ఎం.డి.ఏ ఎస్టేట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న బి.కిషన్ రావు (సెల్ నెం. 96189 02253), నాంపల్లి నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ల్యాండ్ ప్రొడక్షన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న వి.లావణ్య (సెల్ నెం 94408 15856), కార్వాన్ నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గా పనిచేస్తున్న కొమురయ్య (సెల్ నెం. 94408 15892), గోషామహల్ నియోజకవర్గానికి హెచ్.ఎం.డి.ఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న వి.విక్టర్ (సెల్ నెం. 98666 79319), చార్మినార్ నియోజకవర్గానికి చార్మినార్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న (సెల్ నెం.96182 49933), చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎం.సూర్య ప్రకాష్ (సెల్ నెం. 94408 15890), యాకత్ పుర నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా రెవెన్యూ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఇ.వెంకటచారి (సెల్ నెం. 94408 15887), బహదూర్ పుర నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ల్యాండ్ పూలింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న ఆర్.దశరత్ సింగ్ (సెల్ నెం. 99481 68481), సికింద్రాబాద్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ ఎస్టేట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎస్.ఎల్లా రెడ్డి (సెల్ నెం. 99892 29215), సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధుకర్ నాయక్ (సెల్ నెం. 72880 66777) లను రిటర్నింగ్ అధికారులుగా నియమించామని, వీరు సంబంధిత నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేసే కార్యాలయాల వివరాలను నోటిఫికేషన్ జారీ చేస్తారని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వివరించారు.

డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.. లేదంటే జరిమానా



సీఐ నరసింహా నాయక్

నవతెలంగాణ - సంతోష్ నగర్

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలని..లేని పక్షంలో జరిమానా తప్పదని సంతోష్ నగర్ సీఐ నరసింహా నాయక్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ లైసెన్స్, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే..ఓనర్స్ బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. వాహనదారులు అన్ని రకాల అనుమతి పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే శాఖ పరమైన చర్యలు తప్పవని చెప్పారు. రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. అలాగే వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రతి సంవత్సరం విధిగా రెన్యూవల్ చేయించుకోవాలని అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.

బీసీ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం



నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం బుధవారం లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో కర్మన్‌ఘాట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడారు. బీసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అంతేకాదు వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా బీసీలకు బీసీ బంధు, ఆత్మగౌరవ భవనాలు, వృత్తి దారులకు పని ముట్ల కింద సహాయం, విద్యార్థుల కోసం విదేశీ విద్య మొదలగునవి సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేశారని కొనియాడారు. అదేవిధంగా ఎల్బీనగర్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు నిర్మించి..సిగ్నల్ రహితంగా మార్చానన్నారు. 118 జీవో తీసుకొచ్చి యు.ఎల్.సీ సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ఆస్తి పన్నులు కూడా తగ్గించినట్లు చెప్పారు. అదేవిధంగా ఫ్రూట్ మార్కెట్‌ను తరలించి..ఆ స్థలంలో వెయ్యి పడకల ఆసుపత్రిని ఇరవై ఏడు అంతస్తులతో పన్నెండు వందల కోట్లతో నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఓరుగంటి వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టాలని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం పాస్ చేయించి..కేంద్రం ప్రభుత్వానికి పంపినప్పటికీ బీజేపీ ప్రభుత్వం చర్యలు చేపట్టక పోవడం శోచనీయమన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్బీనగర్‌ను అభివృద్ధి వైపు నడిపిస్తున్న సుధీర్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కుంట్లూరు వెంకటేష్ గౌడ్, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ, ముదిరాజ్ సంఘం కావలి నరసింహా ముదిరాజ్, ఢిల్లీ గోపాల్, కుమ్మరి సంఘం నాయకులు దూగుంట నరేష్, యాదవ సంఘం నాయకులు, నారగోని శ్రీనివాస్ యాదవ్, సగర ఉప్పర సంఘం అధ్యక్షులు అమరేందర్ సాగర్, పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొలిశెట్టి సతీష్ కుమార్, కుర్మ సంఘం నాయకులు నర్రె శ్రీనివాస్, గగిరెడ్డుల సంఘం అధ్యక్షులు నరసింహ, రజక సంఘం నాయకులు పగడాల ఎల్లన్న, బీఆర్ఎస్ నాయకులు రాహుల్ గౌడ్, విజయ గౌడ్, జిల్లెల నరేందర్, ఐఎస్ సదన్, సంతోష్ నగర్ మాదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, ఎల్బీనగర్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ - వనస్థలిపురం

మామిడి రామయ్య - రంగమ్మ ఫౌండేషన్(ఎంఆర్ఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురంలోని శాంతి నికేతన్ మానసిక వికలాంగుల సంస్థలో వికలాంగుల కోసం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నాన్న స్వర్గీయ మామిడి రామయ్య 13వ వర్ధంతి సందర్భంగా సంస్థలో ఉన్న యాభై మంది మానసిక వికలాంగుల కోసం యాభై కిలోల బియ్యం, పప్పులు, మంచి నూనె తదితర నిత్యావసర సరుకులతో పాటు పండ్లు, బిస్కెట్ పాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య మాట్లాడుతూ తన అమ్మ, నాన్నల సంస్మరణార్ధం ప్రతి సంవత్సరం అనాథలకు, వృద్ధుల ఆశ్రమాలకు స్వచ్ఛంద సేవా సంస్థలకు తన శక్తి మేరకు నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్‌లో నిరుపేదలకు సహాయ, సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. శాంతి నికేతన్ ఫౌండేషన్ ద్వారా గత ముప్పై ఏండ్లుగా మానసిక వికలాంగులకు సేవలందిస్తున్న బాలేశ్వర్ అభినందనీయులని అన్నారు. ఇలాంటి సేవా సంస్థలకు అందరూ సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి నికేతన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలేశ్వర్, సీనియర్ పాత్రికేయులు పులిపలుపుల ఆనందం, జే.ఉదయ్ భాస్కర్ రెడ్డి, యర్రమిల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ- సంతోష్ నగర్

చంద్రయాన్‌గుట్ట నియోజకవర్గం బండ్లగూడ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండ్లగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ జె. శ్రీను నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీ సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులు కలిగిస్తున్న లోడ్ బండ్లు, గూడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి, జరిమానాలను విధించినట్లు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదేవిధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ ఎస్ఐలు, ఏఎస్ఐలు, యాదగిరి పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ - సంతోష్ నగర్

చంపాపేట్ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి. ఈ సందర్భంగా విద్యార్థులందరూ తెలంగాణ సంస్కృతిక, సాంప్రదాయ పద్ధతిలో వస్త్రధారణతో వచ్చారు. బతుకమ్మలు తీసుకువచ్చి కోలాటం ఆడి సందడి చేశారు. మన తెలుగు సంస్కృతీ సంప్రదాయలకు ప్రతీకలు అయిన బతుకమ్మ లాంటి పండుగలను విద్యార్థులు తెలుసుకోవటానికి ఇలాంటి కార్యక్రమాలు పట్టుగొమ్మలు అని అన్నారు. అనంతరం బొమ్మల కొలువు కార్యక్రమం చేశారు. ప్రధానోపాధ్యాయులు రోహిణి, డి.జి.ఎమ్ గోపాల్ రెడ్డి, ఎ.డి.ఎమ్ హేమంబర్, వైస్ ప్రిన్సిపల్స్ భాగ్యలక్ష్మీ, బిందు పాల్గొన్నారు.

'రాజ్యాధికారం దిశగా బీసీలు ముందడుగు వేయాలి'



నవతెలంగాణ - వనస్థలిపురం

రాజ్యాధికారం దిశగా బీసీలు ముందడుగు వేయాలని తెలంగాణ బీసీ కులాల సమన్వయ ఐక్యవేదిక ప్రతినిధులు బొమ్మ రఘురాం నేత, కౌలే జగన్నాథం, చామకూర రాజులు అన్నారు. బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం ఆటో నగర్‌లోని కర్నాటి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బీసీ కులాల సమన్వయ రౌండ్ టేబుల్ సమావేశానికి 24 కులాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిని గెలిపించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. బీసీల పేరు చెప్పుకొని అగ్రవర్ణాలు రాజ్యాలు ఏలడం, అన్ని రంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. దీనికి కారణం మనలో ఐక్యత లోపించడం అని వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ప్రతినిధులు బ్రహ్మచారి, పట్నాల సావిత్రి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత



నవతెలంగాణ - వనస్థలిపురం

దొంగలించబడ్డ సెల్ ఫోన్లను సీఈఐఆర్ వెబ్ సైట్ యాప్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సిఈఐఆర్ సిస్టమ్ నివేదించబడిన ఐఎంఈఐ నంబర్‌ను అందుకుంటుంది. దానిని అన్ని నెట్‌వర్క్‌లలో బ్లాక్ చేస్తుంది. ఇది ఈ ఏడాది మార్చిలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేయబడింది. ఇది మే 17 నుండి అన్ని జిల్లాలకు అందుబాటులోకి తీసుకురాబడింది. సిఈఐఆర్ అన్ని మొబైల్ ఆపరేటర్‌ల అంతర్జాతీయ మొబైల్ పరికరాల గుర్తింపు (ఐఎంఈఐ) డేటాబేస్‌కు కనెక్ట్ చేస్తుందని, వారి ఐఎంఈఐ నంబర్‌ల ఆధారంగా దొంగిలించబడిన ఫోన్‌లను సమర్థవంతంగా బ్లాక్ చేస్తుంది లేదా బ్లాక్‌లిస్ట్ చేస్తుంది. దీంతో దొంగ సిమ్ కార్డు మార్చినా ఫోన్లు వినియోగించలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. సిఈఐఆర్ వెబ్‌సైట్ లేదా యాప్ ఫారమ్‌కు మొబైల్ నంబర్, పరికర మోడల్, ఐఎంఈఐ 1, 2 నంబర్‌లు, ఫోన్ పోయిన స్థాన సమాచారం వంటి ముఖ్యమైన వివరాలు అవసరమన్నారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో వెబ్‌సైట్ యాప్‌ను ఉపయోగించి 8 స్మార్ట్ ఫోన్‌లను ట్రాక్ చేసి స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేసినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.

ఎల్బీనగర్‌లో టీడీపీ పోటీ చేస్తుంది : కృష్ణ ప్రసాద్



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో టీడీపీ పోటీ చేస్తుందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్వీ కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులతో కలిసి ఎస్వీ కృష్ణ ప్రసాద్ బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా నియోజకవర్గంలోని జెండా దిమ్మలన్నింటికీ రంగులు వేసి, జెండా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మొదటిగా హయత్ నగర్ డివిజన్‌తో మొదలు పెట్టి, నియోజకవర్గంలో ఉన్న అన్ని డివిజన్‌లో జెండాలు ఎగరేసి.. టీడీపీ అభిమానులను కలుసుకుంటామని చెప్పారు. ఎల్బీనగర్‌లోని అన్ని డివిజన్‌లో సమావేశాల ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఓటర్ లిస్ట్‌ను డివిజన్ ప్రెసిడెంట్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకట్ గాంధీ, సురేష్ నాయుడు, మురళీధర రెడ్డి, సునీల్ బాబు, వెలగ చంద్రశేఖర్, గిరి యాదవ్, పంగ గౌతమ్, ప్రసాద్ బాబాయ్, భిక్షపతి, మాల్యాద్రి, రమాకాంత్ గౌడ్, మెల్లం శ్రీనివాస్, రాహుల్, చరణ్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు



- 8.3 కేజీల గంజాయి, 9 మద్యం బాటిళ్లు స్వాధీనం

నవతెలంగాణ - హాయత్ నగర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘన చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హాయత్ నగర్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.చంద్రయ్య ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఇద్దరు వ్యక్తుల నుంచి సుమారు 8.3 కేజీల గంజాయి, (9) సుంకం చెల్లించని మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని.. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. తర్వాత వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. విశాఖపట్టణం జిల్లా పాడేరు కు చెందిన మాలేపు. నర్సీపట్నం నుండి అజిత్ కుమార్ రోమియో మార్క్ రోడ్రిగస్ అను వ్యక్తులు కిలో 6 వేలు చొప్పున కొని.. కర్ణాటక రాష్ట్రంలోని దావనగేరే పట్టణం వద్ద సరఫరా చేస్తున్నట్లు, అక్కడ కిలో రూ.25 వేలకు అమ్ముతున్నట్లు తమ విచారణలో తేలిందని హాయత్ నగర్ ఎక్సైజ్ సీఐ టి.లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. అక్రమంగా గంజాయిని రవాణా చేయడం నేరం, ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశామని చెప్పారు. అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత ఎక్సైజ్ అధికారులకు అందించాలని హాయత్ నగర్ ఎక్సైజ్ సీఐ తెలిపారు. వారివెంట జీవన్ కిరణ్, టీమ్స్ సీఐలు కె.శ్రీనివాస్, సుభాష్, చంద్రశేఖర్, ఎస్ఐలు విష్ణు, కూర్మా నాయకులు, లక్ష్మీనారాయణ హాయత్ నగర్ ఎస్ఐ జి.సరళ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ- నాగోల్

ఉరివేసుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తట్టియన్నారంలో నివాసం ఉంటున్న మనీషా(23)కు ఐదు సంవత్సరాల కిందట శక్తి దీపక్‌తో వివాహం జరిగింది. వారికి రెండు సంవత్సరాల పాప కూడా ఉంది. మనీషా ఈ నెల 10న ఇంటి నుండి బయటకు వెళ్లి.. ఇంటికి ఆలస్యంగా వచ్చింది. దీంతో భర్త శక్తి దీపక్ ఆలస్యం ఎందుకు అయ్యిందని అడిగాడు. తనను అనుమానిస్తున్నాడని భావించిన మనీషా.. భర్త శక్తి దీపక్ బయటికి వెళ్లిన వెంటనే వంట గదిలోకి వెళ్లింది. గదిలోని పైకప్పుకు ఉన్న ఇనుప రాడుకు చున్నీతో ఉరివేసుకుంది. గమనించిన ఇరుగుపొరుగువారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. తన కుమార్తె మరణానికి అల్లుడు శక్తి దీపక్‌పై ఎలాంటి అనుమానం లేదని.. నా కుమార్తె మానసికంగా ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని మృతురాలు తల్లి ఎం. రేఖ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'ఓమ్ని హాస్పిటల్ పై ఏసీబీ దర్యాప్తు చేయాలి'



నవతెలంగాణ - హయత్‌నగర్

సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఓమ్ని హాస్పిటల్‌పై ఏసీబీ దర్యాప్తు చేయాలని అర్బన్ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు. మన్సూరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి బామ్మర్ది హాస్పిటల్ అయిన ఓమ్ని హాస్పిటల్ లో ఎమ్మెల్యే అత్తా మామల పేరిట రూ. 19లక్షల బిల్లును తీసుకున్నారని ఆరోపించారు. తెలంగాణలో అత్యధికంగా ఎల్బీనగర్ ఓమ్ని హాస్పిటల్‌లోనే అధిక బిల్లులు ఎత్తుతున్నారని.. దానిపై ఏసీబీ అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వేల కోట్ల రూపాయలు ఉన్న ఎమ్మెల్యే, అతని బామ్మర్ది సైతం వాటా దారులుగా ఉండి, కరోనా వేళల్లో ప్రజల నుంచి ఎక్కువ ఫిర్యాదులు కూడా ఓమ్ని హాస్పిటల్ పై వచ్చినా కూడా డీఎంహెచ్‌ఓ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ హాస్పిటల్‌పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ మంత్రి కేటీఆర్‌కు సైతం హస్తం ఉన్నట్లు ప్రజలకు అనుమానం కలగక మానదు అని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎవరికైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వస్తే ప్రెస్‌కు రిలీజ్ చేసే ఎమ్మెల్యే.. వాళ్ళ అత్తా మామల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కార్పొరేటర్లు ప్రేం మహేందర్ రెడ్డి, పవన్ కుమార్, వన్నెపల్లి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్-ఉప్పల్

చెట్ల పొదల్లో ఏడు రోజుల ఆడశిశువు



నవతెలంగాణ-ఘట్కేసర్

కన్నవాళ్లు కన్న ప్రేమను మరిచి ఏడు రోజుల ఆడశిశువును చెట్ల పొదల్లో పడేసిన హృదయ విదారక ఘటన ఘట్కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, పడమటి సోమవారానికి చెందిన రమేష్ దంపతులు అబ్దులాపూర్‌మెట్ మండలం, బాచారానికి ద్విచక్రవాహనంపై వెళ్తుతుండగా ఘటకేసర్ పోలీసు స్టేషన్ పరిధి జేకే కన్వెన్షన్ హాల్ సమీపం వద్ద బైక్ ఆపి మూత్రం పోసేందుకు పొదల్లోకి వెళ్లాడు. అక్కడే ఓ చిన్నారి ఏడుపు శబ్దం వినబడటంతో అక్కడికి వెళ్లి చూశాడు. ఏడు రోజుల ఆడశిశువు కనిపించడంతో 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి ఘట్కేసర్ అడిషనల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాములు చిన్నారిని ఘట్కేసర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతనం ఆడశిశువును పోలీసులు శిశు సంక్షేమ శిబిరానికి అందజేసినట్లు తెలిపారు.

కారులో రూ.60 లక్షల నగదు పట్టివేత



నవతెలంగాణ-హయత్‌నగర్

అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రాచకొండ పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. అందులో భాగంగా ఎన్నికల కోడ్ ప్రకటించిన మూడు రోజుల్లోనే కేవలం ఒక్క పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కోటి పది లక్షల నగదు పట్టుబడిందని ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ వెల్లడించారు. బుధవారం దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద చేసిన వాహనాల తనిఖీల్లో టీఎస్ 07జేయూ 4076గల కార్‌లో రూ.60 లక్షలు పట్టుబడ్డాయి. వాటికి ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసినట్లు తెలిపారు. ఆమె వెంట ఇన్‌స్పెక్టర్ నాగార్జున, క్రైమ్ ఇన్స్‌స్పెక్టర్ నాగరాజులు ఉన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ అప్జల్



- నియామకపు పత్రాన్ని అందజేసిన పోగుల నరసింహారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ బోడుప్పల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ అప్జల్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నగర పార్టీ కార్యాలయంలో అప్జల్‌కు పోగుల నరసింహారెడ్డిని యామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అప్జల్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మైనార్టీసెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు నేతలకు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికలలో మైనార్టీలందరూ కాంగ్రెస్ వైపు ఉండేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్, బొమ్మకు కల్యాణ్ కుమార్, నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్, మాజీ ఎంపీటీసి తోటకూర అశోక్ యాదవ్, మహిళ కాంగ్రెస్ నేత ఆకుతోట గీతారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసర్ల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఒక వర్గానికి చెందిన శ్మశాన వాటికను మరో వర్గానికి కేటాయించడం సిగ్గుచేటు



- అక్రమ సంపాదనతో మల్లారెడ్డి సీసీ రోడ్లు
- ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం చౌదర్‌గూడ గ్రామంలో ఒక వర్గానికి చెందిన శ్మశాన వాటికను మరో వర్గానికి కేటాయించడం సిగ్గు చేటని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి నిరసన తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి శ్మశాన వాటిక కేటాయింపులో రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టాడని మండిపడ్డారు. మల్లారెడ్డి విధానాలను ప్రజలు చూస్తూ ఊరుకోరని పేర్కొన్నారు. మల్లారెడ్డికి నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. పైసా వసూళ్లకు, కబ్జాలకు పాల్పడుతూ ఐదేండ్లలో ప్రభుత్వం నుంచి నయా పైసా తీసుకురాలేదని అన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బులతో సీసీరోడ్లు, కమిటీ హాల్‌లు కడుతున్నానని చెప్పుకోవడం సిగ్గు చేట్టన్నారు. ప్రభుత్వంతో కొట్లాడి ఎన్ని డబ్బులు తెచ్చి అభివృద్ధి చేసావో చెప్పాలన్నారు. ప్రభుత్వం నుంచి ఒక రూపాయి తీసుకురావడానికి చేతకాని మల్లారెడ్డి మంత్రిగా పనికిరాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజెవైం జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి, వార్డు సభ్యులు బోజిరెడ్డి, సుధాకర్, మాజీ వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, రెడ్డి సంఘం అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి, దామోదరరెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీమంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి



నవతెలంగాణ-మేడ్చల్

వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవవేశపెట్టి ఆమోదించాలని నరేంద్ర మోదీ బీజేపీ ప్రభుత్వాన్ని మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు కుండా భానుచందర్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అల్లంపూర్ నుంచి హైదరాబాద్ వరకు నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్రలో బుధవారం భానుచందర్ పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బుధవారానికి వనపర్తి జిల్లా పెబ్బేరు గ్రామానికి పాదయాత్ర చేరిందన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వర్గీకరణ బిల్లు ఆమోదించి న్యాయం చేయాలన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు క్రీడాకారుల ఎంపిక



నవతెలంగాణ-శామీర్‌పేట

ఈనెల 13 నుంచి 15వరకు వనపర్తి జిల్లా సోలిపూర్ జిల్లా పరిషత్తు పాఠశాలలో జరిగే 67వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ జడ్పీహెచ్ఎస్ నుంచి అండర్ 17 బాలుర విభాగానికి ఒక విద్యార్థి, బాలికల విభాగానికి ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ పోటీలలో పాల్గొనడానికి ఒకరోజు ముందు బయలుదేరి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తరపున పోటీలలో పాల్గొంటారని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గోపాల్, పీఈటీ గుర్రం సత్తిరెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి బుధవారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు, ఈపీ, ఓపీ, స్టాక్, ఎన్సిడ్యూ, ఇమ్యునైజేషన్ రిజిస్టర్లు, ఫార్మసీ, ల్యాబ్, పరిశుభ్రత, ఓపీ సేవలను మెరుగుపర్చడానికి పలు సూచనలు చేశారు. అనంతరం వైద్య సిబ్బంది డీఎంఅండ్‌హెచ్‌ఓను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సాదరంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిణి డాక్టర్ సౌందర్యలత, సూపర్‌వైజర్స్ సిబ్బంది, సిగ్బతుల్లా, బోగే ప్రకాష్, గొంగ్డయ్య నగేష్, పాల్గొన్నారు.

క్లిష్టమైన పరిస్థితిలో మహిళకు గర్భం.. ప్రసవం..

- తొలుత గర్భస్రావంతో తీవ్రంగా రక్తస్రావం
- దాన్ని ఆపేందుకు ఎంబొలైజేషన్ చికిత్స
- అనంతరం హార్మోన్ చికిత్సతో మరోసారి గర్భం
- కిమ్స్ వైద్యురాలు వసుంధర బందం ఘనత



నవతెలంగాణ-సిటీబ్యూరో

గర్భస్రావం జరిగి, తీవ్రంగా రక్తస్రావమై, షాక్ పరిస్థితిలో వచ్చిన మహిళకు వెంటనే చికిత్స చేయడంతోపాటు నాలుగేండ్ల తర్వాత మళ్లీ ఆమె గర్భం దాల్చేలా చేసి పండంటి బిడ్డతో ఇంటికి పంపారు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు. నేహా సోనాల్ అనే 33 ఏండ్ల మహిళ విషయంలో ఎంతటి సంక్లిష్ట పరిస్థితులు తలెత్తాయో, వాటిని తాము ఎలా అధిగమించి ఆమెకు చికిత్స చేసి మరోసారి గర్భం దాల్చేలా చేసిన విషయాన్ని, అందుకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ గైనకాలజిస్టు, అబ్స్టెట్రీషియన్ డాక్టర్ వసుంధర చీపురుపల్లి తెలిపారు. "సుమారు నాలుగేండ్ల క్రితం నేహా సోనాల్ గర్భస్రావం అనంతర సమస్యలతో ఆస్పత్రికి వచ్చారు. అప్పటికే ఆమెకు డీఅండ్‌సీ చేయడంతో బాగా తీవ్రంగా రక్తస్రావం అవుతుండటం చూసి షాక్‌కు గురయ్యారు. వెంటనే ఇక్కడ చేర్చుకుని ముందుగా రక్తస్రావాన్ని ఆపాలంటే.. అందుకు కారణం ఏంటోనని చూశాం. ఆమె గర్భ సంచికి రక్తసరఫరా చేసే రక్తనాళాలు, నరాల్లో సమస్య ఉందని గుర్తించాం. దాంతో ముందుగా ఆమెకు కిమ్స్ ఆస్పత్రికి చెందిన ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టు డాక్టర్ రూపేష్ బందం ఆధ్వర్యంలో గర్భ సంచికి వెళ్లే ప్రధాన రక్తనాళాన్ని మూసేసేందుకు ఎంబొలైజేషన్ అనే ప్రక్రియ చేయించాం. అయితే, ఇది చేయడానికి ముందే ఆమెకు, ఆమె బంధువులకు కౌన్సెలింగ్ చేశాం. దీనివల్ల భవిష్యత్‌లో రుతుక్రమం సరిగా ఉండకపోవచ్చని, గర్భం దాల్చే అవకాశం కూడా లేకపోవచ్చని, గర్భస్రావం అయ్యేందుకూ అవకాశాలు ఉంటాయని చెప్పాం. ఎంబొలైజేషన్ విజయవంతం కావడంతో ఆమెకు రక్తస్రావం ఆగిపోయింది. దాంతో అప్పుడు ఆమెను డిశ్చార్జి చేశాం. ఏడాదిపాటు పీరియడ్స్ రాకపోవడంతో ఆమె ఫాలోఅప్ చికిత్స కోసం వచ్చారు. తగిన మందుల వాడకం ద్వారా గర్భసంచికి కొంతమేర రక్తప్రసారం అయ్యేలా చూసి, ముందుగా ఆమెకు రుతుక్రమం సరిగా ఉండేలా కొన్ని మందులు ఇచ్చాం. హార్మోన్లు కూడా తగినంతగా అందించాం. పీరియడ్స్ సరిగానే వస్తున్నాయని నిర్ధారించుకున్న తర్వాత, ఆమె కోరిక మేరకు మరోసారి గర్భం దాల్చేందుకు అవకాశం ఉందని, ప్రయత్నించవచ్చని చెప్పాం. దానికి ముందు పలు రకాల పరీక్షలు చేశాం. డాప్లర్ స్టడీతో పాటు, గర్భసంచి పొర పిండాన్ని మోయగలిగేలా ఉందా లేదా అని పరీక్షించి, అప్పుడు చెప్పాం. దాంతో ఆమె సహజంగానే గర్భం దాల్చారు. కానీ, ఆ తర్వాత నుంచి చాలా సమస్యలు వచ్చాయి. లోపల పిండానికి రక్త సరఫరా తగినంతగా ఉంటుందా లేదా అనేది పెద్ద సమస్య. కేవలం గర్భసంచికి రక్తం అందితే చాలదు. అది మాయలోకి వెళ్లి, దానిద్వారా పిండానికి అందాలి. అందుకోసం ఆమెకు రక్తాన్ని పల్చబరిచే కొన్నిరకాల మందులు, ఇతర మందులు పెట్టి పిండానికి తగినంత రక్తం అందేలా చూశాం. మధ్యలో కూడా కొన్ని సమస్యలు వచ్చినా బిడ్డ ఎదుగుదలకు ఆటంకాలు లేకుండా ఉండేలా తల్లికి ప్రోటీన్లు బాగా ఎక్కువగా ఉండే ఆహారం, నేరుగా ప్రోటీన్లు అందించడం లాంటివి చేసి, 36 వారాల పాటు గర్భం నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం. అప్పుడు సిజేరియన్ ద్వారా ప్రసవం చేశాం. 2.5 కిలోల బరువుతో ఆరోగ్యవంతమైన పాప పుట్టింది. తల్లీ బిడ్డలను డిశ్చార్జి చేశాం. ఈ కేసులో మహిళకు ముందుగానే ఒక బిడ్డ ఉన్నా, మరో సంతానం కావాలని అనుకోవడం, అందులోనూ ఈ గర్భం వల్ల తల్లి ప్రాణాలకు ఎలాంటి ముప్పు ఉండదని నిర్ధారించుకోవడంతో మాత్రమే ఆమె గర్భం దాల్చేందుకు సాయం చేయగలిగాం. ఈసారి గర్భం దాలిస్తే తల్లికి ఏవైనా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయనుకుంటే ఒప్పుకొనేవాళ్లం కాము. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అన్ని పరీక్షలు చేసి, చూసుకున్నాం" అని డాక్టర్ వసుంధర చీపురుపల్లి వివరించారు.

బీఆర్ఎస్ అభివృద్ధి చూసే చేరికలు

- కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే అన్ని పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నుంచి చౌదరిగూడ-2 ఎంపీటీసీ పులకంటి భాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యురాలు పులకంటి సంయుక్త, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పులకంటి రాజశేఖర్‌రెడ్డిలతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ కాలనీల నుంచి దాదాపు 350 మంది మహిళలు, యువజన సంఘాల సభ్యులు సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నారపల్లి రోడ్డు వద్ద భాస్కర్‌రెడ్డి మంత్రికి స్వాగతం పలికి వెంకటాద్రి టౌన్ షిప్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈసారి కూడా తెలంగాణ ప్రభుత్వమే వస్తుందని, కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో ఈటల జమున నిలిచేనా?



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ చైర్మెన్,హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున పేరు బలంగా వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగిన నేపథ్యంలో మేడ్చల్ నుంచి ఈటల జమున బీజేపీ నుంచి బరిలో ఉంటారనే చర్చ జోరుగా సాగుతుంది. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి మంత్రి మల్లారెడ్డి పోటీలో ఉండగా అర్థబలం, అంగబలం బలంగా ఉన్న మల్లారెడ్డిని ఢీకొట్టాలంటే బీజేపీ నుంచి బలమైన ప్రత్యర్థి పోటీలో ఉండాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి పలువులు మండల, నియోజకవర్గస్థాయి నేతలు ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా వారిలో బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంపల్లి మోహన్ రెడ్డిలు ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ముందు ఉన్నారు. అధిష్టానం కనుక ఈటల జమున అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తే పోటీ రసవత్తరంగా మారనుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. హైదరాబాద్ అనుకొని కూతవేటు దూరంలో మేడ్చల్ నియోజకవర్గం ఉండటం,ఈటల నివాసం సైతం నియోజకవర్గ పరిధిలో రావడం,బలంగా బీజేపీ క్యాడర్ ఉండడం ఈటల జమునకు కలిసి వచ్చే అంశాలుగా భావిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రచారం షురూ..

- బోడుప్పల్ కార్పొరేషన్‌లో జోరుగా గడప గడపకు కాంగ్రెస్
- ప్రజల నుంచి విశేష స్పందన
- ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోంది. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కుతున్నారు. బుధవారం నియోజకవర్గంలోని బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్‌కు ఓటేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బోడుప్పల్‌లో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మొదట బంగారు మైసమ్మ దేవాలయం నుంచి మొదలైన పాదయాత్ర వీరారెడ్డి నగర్, ఆర్ఎన్ఎస్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, పీఎన్ఆర్ కాలనీ, రాజలింగం కాలనీల మీదుగా సాగిన యాత్రలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సింధుజారాణి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, కొత్త స్రవంతికిషోర్ గౌడ్,తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్, హైదరాబాద్ జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వరలక్ష్మి, సీనియర్ నాయుకులు బాలరాజ్ గౌడ్,రాపోలు శంకరయ్య, బొమ్మక్ రమేష్, పోగుల వీరారెడ్డి, తదితరులున్నారు.

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా : బండారి లక్ష్మారెడ్డి

- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- హ్యాట్రిక్ గెలుపుతో మరింత అభివృద్ధి
- ఫెక్సిలో కనిపించని బేతి ఫొటో



నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి కార్యకర్తకూ, నాయకులకు, పేద ప్రజలకు అండగా ఉంటానని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం హబ్సిగూడ డివిజన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఢిల్లీలో పని చేసే బానిస పార్టీలకు తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి దేశానికి రోల్ మోడల్‌గా కేసీఆర్ తీర్చిదిద్దుతాడని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు వస్తే ప్రజలు ఆగం కావద్దని ఆలోచించి ఓటు వేయాలని అన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో కనిపించని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఫొటో

రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హబ్సిగూడ డివిజన్ బీ ఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఫొటో కనిపించలేదు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న సుభాష్‌రెడ్డి బీజేపీ పార్టీలో చేరబోతున్నారని మాధ్యమాలలో హల్చల్ కావడం జరిగింది. పార్టీ వీడక ముందుకే స్థానిక ఎమ్మెల్యే ఫొటోను ఫ్లెక్సీలో పెట్టకపోవడంపై కొంతమంది బీఆర్ఎస్ నేతలు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వరరావు, హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ చారి, జనరల్ సెక్రెటరీ సోమిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, మైనార్టీ ప్రెసిడెంట్ అబ్ బాబా, మాజీ కౌన్సిలర్ యాదగిరి, నల్ల వీరారెడ్డి, ఉపేందర్, లక్ష్మీనారాయణ, యూనివర్సిటీ లీడర్ మనోహర్, నరేందర్ నాయక్, బుచ్చిరెడ్డి, బిలకంటి చిన్న , యకంత్ ,హరీష్, అరవింద్, కిషోర్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్‌లో ఈనెల 18న నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగా సభ స్థలంలో ఏర్పాట్లను బుధవారం మంత్రి మల్లారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, భాగ్యారెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, దేవ, సురేందర్ గౌడ్, నరేందర్, నవీన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పేదలను అసెంబ్లీకి పంపడమే ప్రజా పార్టీ లక్ష్యం

- తొమ్మిదేండ్లుగా పేదలను మోసం చేస్తున్న కేసీఆర్
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి అజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పేదలను అసెంబ్లీకి పంపడమే ప్రజా పార్టీ లక్ష్యం అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం 10 మంది ఎమ్మెల్యే అభ్యర్థులతో కూడా మొదటి లిస్టును ప్రకటించి మాట్లాడారు. ప్రజా పార్టీలో అన్ని సామాజిక వర్గాల వారికి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా పార్టీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 70 ఏండ్ల నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పేద ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. నేటికీ పేద ప్రజలకు విద్య, వైద్యం, న్యాయం ఉచితంగా అందడం లేదన్నారు. ప్రజా పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్యం, న్యాయం ఉచితంగా అందిస్తామన్నారు. తొమ్మిదేండ్లుగా సీఎం కేసీఆర్ పేద ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. 119 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించారు.

అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఇలా..

1. అచ్చంపేట అభ్యర్థిగా కె.రాములు(ఎస్సీ, బుడగ జంగాల సామాజిక వర్గం)
2. ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పెంట రమేష్ (బీసీ, పద్మశాలి సామాజిక వర్గం)
3. కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బింగి సాయన్న యాదవ్ (బీసీ, యాదవ సామాజిక వర్గం, గొర్రెల కాపరుడు)
4. చేవెళ్ల అభ్యర్థిగా బొర్ర రాజేష్ (ఎస్సీ, మాదిగ సామాజిక వర్గం, విద్యార్థి)
5. పరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా మిద్దె అంజిలయ్య యాదవ్ (బీసీ, యాదవ సామాజిక వర్గం, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు)
6. సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మిద్దె భాగ్యలక్ష్మి (క్రిస్టియన్)
7. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సింగారం మల్లయ్య (రైతు)
8. కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రుద్రారం నాగప్ప (కురుమ సామాజిక వర్గం)
9. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా బండి ధనశ్రీ (బీసీ మహిళ)
10. కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తోకల మహేష్ (బీసీ సామాజిక వర్గం).

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. తమ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు, అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

సీఐ శివ కుమార్‌ను కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన శివకుమార్‌ను బుధవారం వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శివకుమార్ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా పోలీసులకు సహ కరించాలని కోరారు. ముఖ్యంగా కాలనీలో, కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాల నియంత్రణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, బీజేపీ ఆర్‌టీఐ సెల్ మనిరత్నం, ఉపాధ్యక్షులు సాయి సురేష్, సోమనాథ్ చారీ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివెయ్యాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి

ఉమా మహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ప్రభుత్వ భూమికి కాదేది అనర్హం అన్న చందంగా భూకబ్జాదారులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గల ప్రభుత్వ ఖాళీ భూములను యదేచ్ఛగా ఆక్రమిస్తు కోట్లకు పడగలెత్తుతున్నారు. కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధి గాజులరామరంలోని సర్వే నెంబర్ 329,342, 306,307,12లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేతలు చేపట్టాలని మున్సిపల్ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బుధవారం కుత్బుల్లాపూర్ మండల తహసిల్దార్ రెహమాన్‌కు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్, నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు అలస త్వం వల్ల కబ్జాదారులు ఇదే ఆసరాగా చేసుకొని పేద ప్రజలను నమ్మించి సుమారు పది లక్షల రూపాయలకు అమ్ముతున్నారని, ప్రజలు ఇండ్లు కట్టిన తరువాత అధికారులు వచ్చి కూల్చడం వల్ల పేద ప్రజలు మోసపోతున్నారని కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 329లో గతంలో ఎర్రజండాలు పాతి భూములను రక్షించమంటే సీపీఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేయించిన రెవిన్యూ అధికారులు మరి ఇప్పుడు ఆ ప్రభుత్వ భూమి మొత్తం అన్యాక్రాంతం అయితే ఎందుకు ఉరుకున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. స్పందించిన తహసిల్దార్ రెహమాన్ అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకుంటారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి సదానంద్, సీపీఐ నాయకులు సుంకిరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, గుర్రప్పలు పాల్గొన్నారు.

కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీ వాసులందరి సమిష్టి కృషితో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి బుధవారం కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్‌లో నెలకొన్న పలు సమస్యలు, కాలని వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకోని, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ న్నామన్నారు. సంతులిత, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు కుమార స్వామి, పూర్ణ చందర్ రావు, సాంబశివరావు, శ్రీనివాస్, ప్రభాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో జర్నలిస్టుల భృతినీ విధిగా చేర్చాలి

నవతెలంగాణ-మల్కాజిగిరి





అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సమస్యలు చేర్చాలని మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ కోరింది. బుధవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో కుమ్మరి రాజు, మనోహర్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో నాలుగవ ఎస్టేట్‌గా చెప్పబడుతున్న మీడియాలో పనిచేస్తూ రాజకీయ పార్టీలకు, ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల బతుకుల జీవితాలు అగమ్యగోచరంగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. లైఫ్ గ్యారెంటీ, జాబ్ గ్యారెంటీ లేని బతుకులు జర్నలిస్టులవి. సమాజంలో జర్నలిస్టులు కూడా ఓటర్లు అని, అన్ని పార్టీలు గ్రహించాలి. కావున అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు, మేము మల్కాజిగిరి వర్కింగ్ జర్నలిస్టులుగా మీకు విన్నవించుచునది ఏమనగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు, వృద్ధులకు, బీడీ కార్మికులకు, పద్మశాలీలకు, గౌడ్స్‌కు పెన్షన్, ఇస్తున్న మీరు సమాజంలో లైఫ్ గ్యారెంటీ, లేని వర్కింగ్ జర్నలిస్టులందరి కోసం, ఎందుకు అన్ని పార్టీలో ఉన్న అధ్యక్షులు ఆలోచించడం లేదు. 2023 సాధారణ ఎలక్షన్స్ మేనిఫెస్టోలో తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ పెన్షన్, వేతనం ఏదో ఒక పథకాన్ని జర్నలిస్టుల కోసం ప్రవేశపెట్టి మేనిఫెస్టోలో జర్నలిస్టుల భృతి పథకాన్ని ప్రవేశపెట్టవలసిందిగా మా విన్నపం. అన్నీ పార్టీలు చేస్తున్న మంచి, సమాజంలో జరుగుతున్న చెడులను ప్రజలకు చేరవేస్తున్న విలేకరుల కోసం అన్ని పార్టీల అధ్యక్షులు ఆలోచించకపోవడం బాధాకరం .ఇప్పటికైనా అన్ని పార్టీల అధ్యక్షులు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టుల భృతి అందిస్తామని మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతున్నాము.

కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు పనిచేయాలి



- ఎమ్మెల్యే హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరిలో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు కోరారు. మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంజా సంజు యాదవ్, వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజా శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ మూడు గుళ్ళ వద్ద ఏర్పాటు చేసిన పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు డిక్లరేషన్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళితే ఘన విజయం మనదే అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు కార్యకర్తలు అహర్నిశలు పని చేయాలని కోరారు. తాను కార్యకర్తలకు అండగా ఉంటాన ని, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా తాను ముం దుండి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నేరేడ్ మేడ్ ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని మైనంపల్లి హనుమంత రావుకు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆశ, రహీం తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి 23 వరకు అతిపెద్ద దాండియా నైట్స్

నవతెలంగాణ-సిటీబ్యూరో



రేలేవెంట్ ఈవెంట్, జాంటి హాట్ ఈవెంట్స్ ప్లానర్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్‌లో దాండియా నైట్స్ నిర్వహిస్తున్నట్టు ఈవెంట్ నిర్వాహకులు సాయిశ్రీ, సందీప్, దీపికా బాజిరెడ్డి, అజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం విలేకర్ల సమావే శంలో డీజే మాడ్, డీజే కిమ్, డీజే అభిజిత్, డీజే వినీష్, డీజే మణి, డీజే ప్రతాప్‌తో కలసి బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సాయిశ్రీ, సందీప్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోనే అతిపెద్ద ఏసీ హాల్ దండియా ఈవెంట్ చేస్తున్నామని తెలిపారు. ఈసారి తాము లైవ్ మ్యూజిక్, లైవ్ డీజే, పంజాబీ డోల్, గుజరాతీ సింగర్స్, లైవ్ ఢోల్, అంతేంటిక్ ఫుడ్ కౌంటర్స్, లైవ్ సింగెర్స్, విభిన్న రకాల థీమ్‌లతో ఈ వెంట్ నిర్వహిస్తున్నామని, ఈ సారి మాత్రం రెట్టింపు హుషారుతో జరుగనున్నట్టు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమలు

- 48 గంటల్లో 11 వేలకుపైగా పోస్టర్లు, బ్యానర్లు, వాల్‌రైటింగ్స్ తొలగింపు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం జిల్లా వ్యాప్తంగా బుధవారం 48 గంటల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును అనుసరించి అన్ని చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ స్థలాల్లో వాల్ రైటింగ్ 393, ప్రయివేటుకు సంబంధించి 502 పోస్టర్లు, ప్రభుత్వానికి సంబంధించి 4,278, ప్రయివేటుకు సంబంధించి 1,096, బ్యానర్లు ప్రభుత్వానికి సంబంధించి 3,363, ప్రయివేటుకు సంబంధించి 717, ఇతర చోట్లలో ప్రభుత్వానికి సంబంధించి 416, ప్రయివేటుకు సంబంధించి 608 తొలగించినట్టు తెలిపారు. అందులో ప్రభుత్వానికి సంబంధించినవి 8,450, ప్రయివుటుకు సంబంధించి 2,923 మొత్తం 11,373 తొలగించినట్టు కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు.

బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలి

రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయంలో జిల్లాలోని బ్యాంకర్లు జాగ్రత్త వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాంప్లెక్స్‌లో ఎన్నికల వ్యయ మానిటరింగ్ సమావేశం బ్యాంకర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమోయ్ కుమార్ బ్యాంకర్లకు, బ్యాంకు ఖాతాదారులకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్దేశించారు. నగదు లావాదేవీలు, రవాణా చేసేటప్పుడు తగిన ఆధారాలతో జరగాలని నిర్దేశించారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు ఉంటే అందుకు తగిన రుజువులు, ధ్రువీకరణ పత్రం జత చేయాలని సూచించారు. ఈ విషయంలో ఏమైనా అనుమానాస్పద లావాదేవీలు ఉంటే రోజువారీగా నివేదిక సంబంధిత ఎల్డీఎమ్లకు అందచేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లాలోని బ్యాంకర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజాప్రతినిధ్య చట్టం పరిధిలో ఉండాలి

జిల్లాలోని అన్ని ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీల యజమానులు ప్రజా ప్రతినిధ్య చట్టం పరిధిలో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. బుధవారం ఎన్నికల నియమావళి, మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌లో భాగంగా జిల్లాలోని ప్రింటర్లు, ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, సెక్షన్-127 (ఏ) ప్రకారం జిల్లాలో ఉన్న ప్రింటర్లందరూ ఫాంప్లేట్స్, స్టిక్కర్లు, పోస్టర్స్, ఫ్లెక్సీలు చేసే ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రింట్ చేసిన తర్వాత పబ్లిషర్ పేరు, ఎన్ని కాపీలు ప్రింట్ చేశారు, ఎంత మేర ఖర్చయ్యింది అనే తదితర వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, అందుకు సంబంధించి డిక్లరేషన్ ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల అధికారుల తనిఖీ సమయాల్లో ప్రింటింగ్‌కు సంబందించిన అనుమతి పత్రాలు కలిగి ఉండాలిని, వేరే ప్రాంతాల్లో ప్రింటింగ్ చేసి తరలిస్తే చెక్ పోస్టుల వద్ద తనిఖీల్లో పట్టుబడితే నిబంధనల ప్రకారం అభ్యర్థి ఎన్నికల ఖర్చు కింద జమకడతారని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కొండకింది పుష్ప రెడ్డి గారి ఆధ్వర్యంలో దసరా బతుకమ్మ పండుగ సందర్భంగా బాలనగర్‌లో 300 వందల మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మాధవి రెడ్డి, కుత్బుల్లాపూర్ బిబ్లాక్ అధ్యక్షురాలు లక్ష్మిదేవి, సీనియర్ నాయకురాలు రేష్మ, జోతి కూకట్‌పల్లి నియోజకవర్గం అధ్యక్షురాలు మాదేవి బాలానగర్ డివిజన్ అధ్యక్షురాలు రేణుక, సాయి భారతి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షురాలు జోతి, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బాలానగర్

విధి నిర్వహణలో పదవి విరమణ ఓ భాగమే



- మాజీ ఎమ్మెల్యే,పాఠశాల కరస్పాండెంట్, మచ్చేంద్ర రావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

విధి నిర్వహణలో పదవి విరమణ పొందడం కూడా ఒక భాగమేనని మాజీ ఎమ్మెల్యేపాఠశాల కరస్పాండెంట్, మచ్చేంద్ర రావు అన్నారు. అల్వాల్ ఎం ఆర్ కృష్ణ మార్గంలో గల ఈవ్స్ స్కూల్లో 30 ఏండ్లుగా ఎనలేని సేవలందించిన ఉపాధ్యాయురాలు 'లత' పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి హజరైన ఆయన, ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లత అందచేసిన సేవలను ఆయన కొనియాడారు. అల్వాల్ మాజీ చైర్మెన్, పాఠశాల కమిటీ సభ్యుడు జీవకన్ హాజరై 'లత' కు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మి పద్మజ, ప్రస్తుత హెచ్ఎం గిరిధర్, దినకరన్, దయాకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టిస్తుంది



- కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని అందుకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ సూచించారు. ఈ మేరకు డివిజన్ పరిధి గాంధీనగర్, వెంకట్రామిరెడ్డి నగర్ ప్రాంతాల బూతు లెవల్ స్థాయి సమావేశం గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నాడని హ్యాట్రిక్ సీఎంగా భారీ మెజారిటీ సాధించి చరిత్ర లోకి ఎక్కబోతున్నాడని జోస్యం చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి ప్రతి గడపగడపకు వివరించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని ప్రతి కార్యకర్త నైతిక బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ.శంకరయ్య నాయకులు నాయక్ , లక్ష్మణ్ గౌడ్, జల్దా లక్ష్మీనాథ్, అబ్దుల్ ఖాదర్, సతీష్ గట్టోజి, రాజిరెడ్డి, సత్యనారాయణ బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సులు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఈ నెల 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ అలియా పర్వీన్, జనరల్ సెక్రటరీ రాజ్ ఆచార్యలు తెలిపారు. బుధవారం నేరేడ్‌మెట్ లోని హెలెన్ కెల్లర్స్ ఇనిస్టిట్యూట్ చైర్మెన్ ఉమర్ ఖాన్ సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..వివిధ కళాశాలల్లో, పాఠశాలల్లో, సంస్థలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రాథమిక చికిత్స అందించనున్నట్లు తెలిపారు. మానసిక సమస్య కారణాలైన మానసిక ఒత్తిడి, చింతన, భయము, కోపము, ఒంటరి తనము, ఆందోళన, అతిగా ఆలోచించుట, నిద్రలేమి తదితర సమస్యలు, వీటి ద్వారా శారీరక అనారోగ్యము, తద్వారా ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అయినను సరియైన మానసిక ఆరోగ్యము పై పట్టు గల సుశిక్షితుల (సైకాలిజిస్టులు) ద్వారా పై వాటికి పరిష్కార మార్గాలు చూపుతున్నామని ఆయన పేర్కొన్నారు. వీటిపై సకాలంలో అవ గాహన కలిగి ఉంటే ప్రాణహాణిని నివారించవచ్చునని చెప్పారు. ఆత్మహత్యలు, నేరస్తు లను, దొంగతనాలు, చెడు వ్యసనాల బారిన పడకుండా, కాపాడవచ్చునని తెలిపారు. మానసిక ఆరోగ్యము పెంచుకొనుట ద్వారా సక్రమమయిన మార్గం లో రోజువారి కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు నన్నారు. బ్యాంక్ కాలనీలోని 500 మంది చెవిటి మూగ విద్యార్థు లకు అవగాహన కల్పించామని చెప్పారు. విషయాన్ని వారికి అర్థమయ్యే విధంగా చంద్రప్రియ చక్కగా వివరించినట్లు తెలిపారు.

భవన కార్మికులందరూ గుర్తింపు కార్డులు తీసుకోవాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

సీఐటీయూ కూకట్‌పల్లి మండల కమిటీ, లేబర్ ఆఫీస్ ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి హనుమాన్ నగర్ బస్తీలో భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ చెకప్, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో 63 మందికి హెల్త్ చెకప్‌లు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు పి.ధర్మారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్డు లేని వారు కూడా వెంటనే భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డును పొందాలని, దీంతో ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి , మెటర్నిటీ బెనిఫిట్ , మ్యారేజ్ బెనిఫిట్‌తో పాటు అనారోగ్యంతో ఉన్నప్పుడు కూడా రూ.30 వేలు లబ్ధిదారునికి అందజేస్తారని, అలాగే ప్రమాదంలో గానీ సహజంగా గానీ మరణించిన రూ.6, లక్షల 1,30 లక్ష ముప్పై వేలు లబ్ధి పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసమ్మ, బాబురావు, పి.ఎల్ శర్మ , పార్వతమ్మ, లీలావతి, మనమ్మ, గోపమ్మ , సూర్యనారాయణ, ల్యాబ్ అసిస్టెంట్ హుస్సేన్ రాజు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం



- లాయ్రు సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు లాయ్రు అహ్మద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని లాయ్రు సోషల్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షులు లాయ్రు అహ్మద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజక రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి, గురుమూర్తి నగర్ లోని నూర్- ఏ- మజీద్‌లో ఆర్.ఎన్.సి. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చింతల్ ఆధ్వర్యంలో లాయ్రు సోషల్ సర్వీస్ సంస్థ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ స్థాపించిన నాటి నుండి పేద ప్రజలకు, పేద విద్యార్థులకు అనేక రకాలుగా తోచినంతలో సేవలు అందజేస్తున్నారని తెలిపారు. ఆర్.ఎస్.సి. ఆసుపత్రి డాక్టర్ సంతోష్ తో పాటు పలు విభాగాలకు చెందిన 8 మంది వైద్య నిపుణులు సుమారు 500 మందికి సాధారణ బి.పి, షుగర్, థైరాయిడ్, ఈసీజీ, పలు పరీక్షలు చేసి నెలకు సరిపడా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు అర్షద్, సాదత్. సల్మాన్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పోలీస్ అరెస్ట్



నవతెలంగాణ-సిటీబ్యూరో
మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి పోలీస్ అవతారం ఎత్తాడు. టాస్క్ ఫోర్స్ పోలీసుగా తనకు తాను RESCENT Beaty and Spa పిర్జాదిగూడ, మేడిపల్లి, యాజమాన్యం కి పరిచయం చేసుకొని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేశాడు. నకిలీ పోలీస్ ను బుధవారం ఎస్ఓటీ మల్కాజిగిరి, మేడిపల్లి పోలీస్ జాయింట్ ఆపరేషన్ లో భాగంగా అరెస్టు చేశారు. నిందితుడి వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడిని కొత్తగూడెంకు చెందిన మారుడి మధుసూధన్ రెడ్డిగా గుర్తించారు. నిందితుడు వద్ద నుండి ఒక ఎయిర్ పిస్టోల్, రూ. 5,800 నగదు, ఒక చరవాణి స్వాధీనం చేసుకున్నారు.

సాయిబాబా హట్స్ యువతకు కానిస్టేబుల్ ఉద్యోగాలు

- అభినందించిన తిరుమలగిరి పోలీసులు



నవతెలంగాణ-కంటోన్మెంట్
తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో పరిధి లోని సాయి బాబా హట్స్ ప్రాంతానికి చెందిన , ఐదుగురు యువతి యువకులకు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుల్ ఉద్యోగం దక్కించుకున్నారు. కావలి బోయ చంద్ర శేఖర్, రాజు, నాగమణి, విష్ణు, చెన్నమ్మలకు ఉద్యోగం దక్కింది. బుధవారం తిరుమలగిరిఎస్ఐ ఈ శేఖర్ ,డీఐ జి సంజీవ్, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది ఉద్యోగం దక్కించుకున్న యువతీ యువకులను అభినందించారు. తిరుమలగిరి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని అందరూ పోలీస్ ఉద్యోగానికి ప్రయత్నాలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

సైన్స్‌తోనే సమాజ పురోభివృద్ధి

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు
- సైన్స్ ఫర్ సోషల్ అవగాహన సెమినార్



నవతెలంగాణ-ఓయూ
సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్రే అత్యంత ప్రధానమైనదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు అన్నారు. సైన్స్ లేని సమాజాన్ని ఊహించ జాలబోమన్నారు. జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ, ఆంధ్ర మహిళా సభ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కెమిస్ట్రీ విభాగం సంయుక్తంగా ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ ఫర్ సోషల్ అవగాహన సెమినార్‌లో అయిన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సైన్స్ లేకుంటే సమాజం ఇంతలా అభివద్ధి అయ్యేది కాదన్నారు. మానవ మనుగడలో ప్రతీ సౌలభ్యాన్ని సాధించి పెట్టింది సైన్స్ మాత్రమే అని చెప్పారు. నిజ జీవితంలో సైన్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. గుండు పిన్ను నుంచి రాకెట్ వరకు ప్రతీది సైన్స్ సాధించిన విజయాలేనని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైన్స్ రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. నేటి నాయకులు, ప్రభుత్వాలు అశాస్త్రీయ భావాలను నిస్సిగ్గుగా వ్యాప్తి చేస్తున్నారని అన్నారు. గతంలో ఎవరూ ఏమీ చేయలేదని, జరిగినదంతా అభివద్ధి కాదని శాస్త్రవేత్తల స్వార్థ రహిత కషిని, ప్రగతిని, ఫలితాలను చిన్నచూపు చూస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సైన్స్ రంగానికి ఇచ్చే అవార్డులను తొలగించడం ఇందులో భాగమేనని అన్నారు. సైన్స్ రంగాన్ని ప్రోత్సహించాల్సిన నేతలు దాన్ని నిర్వీర్య పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ప్రజల సొమ్ముతో నడిచే విశ్వవిద్యాలయాల్లో అశాస్త్రీయ జ్యోతిష్యాన్ని, భూత వైద్యాన్ని పాఠ్యాంశాలుగా ప్రవేశ పెట్టడం సమాజ తిరోగమనానికి నిదర్శనం అన్నారు. పురాణ గ్రంథాల్లో ఉన్న అంశాలను నిజమైన సైన్స్ అని ప్రచారం చేయడానికి సూడో సైంటిస్టులు పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ప్రజాతంత్ర వాదులు, సైన్స్ కార్యకర్తలు వీటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

ఆంధ్ర మహిళా సభ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్. పి. రజిని మాట్లాడుతూ.మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సమాజ అభివృద్ధి అయినా మహిళా సాధికారత అయినా ప్రశ్నతోనే మొదలవుతుందన్నారు. ప్రతి వ్యక్తి తనను తాను ప్రశ్నించుకుంటే రేపు మరింత అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈ. చంద్రయ్య మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దొంగ బాబాలు, స్వాములు చేసే మోసా లను సైన్స్ ప్రయోగాలతో వివరించారు. నీటి నుంచి మంట పుట్టించడం, మంటల్లో నడవడం, వేడివేడి బజ్జీలను నూనెలో నుంచి చేతులతో తీయడం లాంటి ప్రయోగాలు చేసి చూపిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఝాన్సీ రాణి, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కిరణ్ మై, జనవిజ్ఞాన వేదిక నగర ప్రధాన కార్యదర్శి ఎస్. లింగస్వామి, నగర నాయకులు అల్తాఫ్, రాజశేఖర్, సాయి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాలే భారీ మెజార్టీతో గెలిపిస్తాయి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్
సనత్‌నగర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే తిరిగి భారీ మెజార్టీతో తనను గెలిపిస్తాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 6 డివిజన్ లకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎవరు ఊహించని రీతిలో అనేక అభివద్ధి పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు. అనేక కాలనీలు, బస్తీలే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా పలు అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నట్టు చెప్పారు. ఈ నెల 16వ తేదీన నియోజకవర్గ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో పాదయాత్రల నిర్వహణ, ప్రచార సరళిపై కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి అనేకమంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రోజురోజుకు పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలో మన గెలుపు ఖాయమైందని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, వెంకటేషన్ రాజు, హన్మంతరావు, నాయకులు సురేష్ గౌడ్, శ్రీహరి, ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, ఖలీల్, శేఖర్, ప్రేమ్, అబ్బాస్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు
రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కెసిఆర్ గారు మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మంత్రి తలసాని



శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని నివాసంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌టీకి చెందిన బీజేపీ మైనార్టీ మోర్చా నాయకులు మతీన్ మురళి, హీరాలాల్, ఉమర్ తదితరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ఐడీహెచ్ కాలనీకి చెందిన అంగమోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన మాలవి, సంతోష్, కన్నా మరో 20 మంది వరకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి వెంట బీఆర్ఎస్ బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షులు వెంకటేషన్ రాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన అనేక మంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తల గౌరవాన్ని పార్టీ మరింత పెంచిందని తెలిపారు.

అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలి



- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికపుడు ప్రజలకు తెలియచేయాలని ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రహమత్‌నగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశం బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతీ ఇంటికి అందాయని ,ప్రతీ కార్యకర్త ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతి కార్యకర్త బాగా కష్టపడ్డారని ప్రశంసించారు. నియోజకవర్గంలో జరుగుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, నీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రిజర్వాయర్, దళితుల కోసం దళిత్ స్టడీ సర్కిల్, పేద ప్రజల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఇలా కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికపుడు ప్రజలకు తెలియచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి డివిజన్ నాయకులు నజీర్, జాఫర్, అరుణ్, రాకేష్, మన్సూర్, ఫయాజ్, సింగరి శ్రీనివాస్, షరీఫ్, సంజీవ్ రావు,చోటూ,జగన్, రాజు, ధనుజ, స్రవంతి, , ఫ్రాంక్లిన్,బసప్ప తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో దసరా సెలవులు

నవతెలంగాణ-ఓయూ
ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీ వసతి గహాలకు, మెస్‌లకు ఈ నెల 14 నుంచి 24 వరకు దసరా సెలవులు ఇచ్చినట్టు ఓయూ చీఫ్ వార్డెన్ ప్రొ.కోరెముల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరొక మారు తరుచు అర్థపర్థం లేకుండా ఓయూ అలుమానాక్ మార్పు చేర్పులపై అధ్యాపకులు, విద్యార్థులు మండి పడుతున్నారు.



రెన్యూవల్ ఫీజు నోటీసును వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-ఓయూ
ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు కొన్ని రోజులుగా చేస్తున్న రెన్యూవల్ ఉద్యమాన్ని పట్టించుకోకుండా వీసీ ఇష్టానుసారంగా 8 నుంచి 10 వేల రూపాయలు నిర్ణయించడం అన్యాయం అని పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నేలపై కూర్చొని ఇచ్చిన రెన్యూవల్ ఫీజు నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే ఇచ్చిన నోటీసును వెనక్కి తీసుకొని 3 నుండి 5 వేల మధ్యలో ఫీజును నిర్ణయించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీజీ విద్యార్థులు అవినాష్, సాగర్, శివ, వంశీ, రాకేష్, సందీప్,సాయి, శ్రీకాంత్, పాల్గొన్నారు.



కార్యకర్తలతో నందిత సన్నాహక సమావేశం

నవతెలంగాణ-కంటోన్మెంట్
బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కీలక సమావేశంలో కార్యకర్తలతో సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా చేపట్టాల్సిన కార్యాచరణపై పార్టీ సీనియర్ నేతలు, క్యాడర్‌కు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలంతా జై కేసీఆర్, జోహార్ సాయన్న నినాదాలతో హెూరెత్తించారు. లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకునే వరకు శ్రమిస్తామని నాయకులంతా తేల్చి చెప్పారు. ఆరునూరైనా కంటోన్మెంట్ లో మరోసారి గులాబీజెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కీలక సమా వేశంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీలను బీఆర్ఎస్ నెరవేర్చి ఎన్నికల్లో పోటీ చేయాలి



- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ

నవతెలంగాణ-బంజారాహిల్స్
రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చి ఎన్నికల్లో పోటీ చేయాలనీ అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మెన్ మాజీ ఎమ్మెల్యే కటకం మత్యుంజయ రావు అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అర్ వి ప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే ఎన్నో హామీలు నీటి బుడగలు చేశారని అన్నారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్,ఇంటింటికీ మంచి నీరు, వ్యవసాయనికి నీరు, 24 గంటల వ్యవసాయ కరెంటు అన్నారు. రుణమాఫి అన్నిటికంటే పెద్ద మోసమన్నారు. రాబోయే కాలంలో ప్రజలు తిరగబడితే వారికి అండగా ఉండేది కేవలం పోలీసులే అని, అందుకే కేవలం 40 వేల మంది పోలీసులు ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని తెలిపారు. బీజేపీ కన్నా ఎక్కువ సీట్లు గెలుస్తామని సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేయడానికి భయపడుతున్న కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు హామీలకు సుమారు రూ. 93 వేల కోట్లు ఖర్చు అవుతుంది.ఇప్పుడున్న పరిస్థితిలో ఎక్కడనుండి తీసుకు వస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న వారు పంజాగుట్ట నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం, పాత జర్నలిస్ట్ కాలనీలో కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తమ పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. తమ సీఎం అభ్యర్థి కూడా జాతీయ నాయత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు రామరాజు, అలి,శ్రీకాంత్, కృష్ణ,రాజేష్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

'అమ్మ తరువాత అమ్మ గోవు'



నవతెలంగాణ- బంజారా హిల్స్...
సష్టిలో అమ్మ తరువాత అంత గొప్పది గోమాతయేనని, అన్ని పోషక పదార్థాల తయారీకి మూలం కూడా గోమాతనేనని ఆవు నెయ్యి అందుకు గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని ఉదయకష్ణ ఆవు నెయ్యి సౌత్ ఇండియా హెడ్ రాంచందర్ రావు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధులు షర్మిల, దివకర్, విష్ణులతో కలిసి ఆ సంస్థ నూతనంగా ఉత్పత్తి చేసిన ఉదయకష్ణ నెయ్యి ప్యాకెట్‌ను ఘనంగా ప్రారంభించి మాట్లాడారు. 1990 లో ఇద్దరి కషి వల్ల ప్రారంభం అయిన ఉదయకష్ణ నెయ్యి నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. శుద్ధమైన,పరిపూర్ణమైన నెయ్యిని అందుబాటులోకి తేవాలన్న సత్సంకల్పంతో ఉదయకష్ణ నెయ్యిని ప్రారంభించారని, ఏ వంటకానికి అయిన ఈ నెయ్యి తోడైతే ఆ రుచిని ప్రజలందరు గొప్పగా ఆస్వాదిస్తారన్నారు. దక్షిణ భారతదేశంలో ఉదయ కష్ణ నెయ్యి ఇప్పటికే మంచి ప్రాచుర్యంలోకి వచ్చిందన్నారు.

బీసీలకు జనాభా ప్రాతిపదికన టికెట్లివ్వాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ
కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు జనాభా దమాషా ప్రకా రం టికెట్‌లు ఇవ్వాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. టికెట్ల కేటాయింపులో బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించకపోతే బీసీలను ఓట్లు అడిగే హక్కును ఆ పార్టీలు కోల్పోతాయని అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ లాగా వారు కూడా బీసీలకు టికెట్లు ఇవ్వకుండా మోసం చేస్తే బీసీలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఉదయ పూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 34 అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మార్చి బీఆర్ఎస్ కంటే ఎక్కువ ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం చూస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ బీసీల విషయంలో ఒకటేనని అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ బీసీలకు 60 టికెట్లు, ముఖ్యమంత్రి పీఠం ఇస్తేనే అధికారంలోకి వస్తుందని లేదంటే ప్రతిపక్ష హెూదా కూడా దక్కదని హెచ్చరించారు. తక్షణమే రాహుల్ గాంధీ జోక్యం చేసుకొని బీసీలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలని కోరారు. బీసీలకు ఎన్ని టికెట్లు ఇస్తారో బీజేపీ కూడా స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



విద్యార్థుల్లో కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి

- చైర్మెన్ శ్రీనివాస్ ఆచార్య

నవతెలంగాణ-ఓయూ
విద్యార్థుల్లో కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ ,కమిట్మెంట్ ఉంటే జీవితంలో రాణిస్తారని విశ్వ విశ్వాని ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ చైర్మెన్ శ్రీనివాస్ ఆచార్య అన్నారు. బుధవారం ఓయూ కామర్స్ కళాశాల ఎంబీఏ విద్యార్థుల ఇంటరాక్షన్ కార్యక్రమంలో అయిన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఓయూ ఎంబీఏ విభాగం అందిస్తున్న సేవాలను అభినందించారు. విద్యార్థులు విద్యా జీవితంలో ఎలా రాణించాలో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండ్ హెడ్ ప్రో. డి.శ్రీరాములు,ప్రో.స్మిత సాంబ్రాణి, ప్రో.సుధ, ప్రో.జహంగీర్, డా.వి.సమున్నత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లావ్యాప్తంగా నోడల్ అధికారులు



- 16 విభాగాలకు 22 మంది నోడల్ అధికారులను
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్

బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్

1.ఈటీపీబీఎస్	వంశీమోహన్ ఎస్డీసీ,	యూఎల్సీ
2.మీడియా	కిరణ్ కుమార్	డీపీఆర్వో
3.కమ్యూనికేషన్ ప్లాన్	మోహన్ రావు	సీపీవో
4.ఎలక్టోరల్ రోల్స్	రమణమూర్తి	డీపీవో
5.ఫిర్యాదులు, పరిష్కారం	చంద్రావతి	లా-ఆఫీసర్
6.పరిశీలకులు	రాజేంద్ర	పౌరసరఫరాల డీఎం

నవతెలంగాణ-సిటీబ్యూరో
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 16 విభాగాలకు ప్రత్యేకంగా 22 మంది నోడల్ అధికారులను నియమించినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయా విభాగాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వెల్లడించారు.

నోడల్ విభాగం	నోడల్ అధికారి	హెూదా/పోస్టు
1.మ్యాన్పవర్ మేనేజ్మెంట్	విజయకుమారి	డీఈవో
	రామ్మోహన్‌రావు	అడ్మిన్ ఆఫీసర్
2.శిక్షణ నిర్వహణ	దేవసహాయం	జెడ్పీ సీఈవో
	కేశురామ్	బీసీ సంక్షేమ అధికారి
3.మెటీరియల్ మేనేజ్మెంట్	తనూజ	డీఎస్వో
4.రవాణా నిర్వహణ	కిషన్	జిల్లా రవాణాధికారి
5.కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ	సుహాసిని	జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి
	భానుప్రకాశ్‌రెడ్డి	ఈ-జిల్లా మేనేజర్
6.స్వీప్	పద్మజారాణి	డీఆర్డీవో
	వి.అనిల్‌కుమార్	మెప్మా పీడీ
7.లా అండ్ ఆర్డర్, వీఎమ్, సెక్యూరిటీ ప్లాన్	జి.వినోద్ కుమార్	జిల్లా ఎస్సీడీవో
8.ఈవీఎమ్ మేనేజ్మెంట్	విజయేందర్‌రెడ్డి	అదనపు కలెక్టర్
9.మోడల్ కోడ్ కండక్టు (ఎంసీసీ)	కృష్ణారెడ్డి	డబ్ల్యుసీడీ, ఎస్
	రవీందర్	జీఎం డీఐసీ
10.ఎక్స్పెండేచర్ మానిటరింగ్ (వ్యయపర్యవేక్షణ)	నర్సింహ	డీటీవో
	శ్రీనివాసరావు	డీసీవో

ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ జార్ విడుదల



నవతెలంగాణ-బంజారాహిల్స్
జెమిని ఎడిబుల్స్ అండ్ ఫాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్) 10 లీటర్ల ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ జార్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. బుధవారం బంజారాహిల్స్ లోని హయత్ ప్యాలెస్ హెూటల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ యాంకర్ సుమ, సంస్థ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు జారును అందుబాటులోకి తెచ్చారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పది లీటర్ల జారును అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే కల్తీ నూనె అంటే వినియోగించిన నూనెను మళ్ళీ మళ్ళీ వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకునేది వంటింటి మహారాణులేనని అటువంటి వంటింటి మహారాణులకు ఈ సన్‌ఫ్లవర్ ఆయిల్ వరం లాంటిదని తెలిపారు. ఫ్రీడమ్ రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ కొత్త పునర్వినియోగ మల్టీ యూజ్ జార్‌ను పరిచయం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలకు నచ్చే విధంగా అద్భుతమైన ప్యాక్ లో జార్ ను రూపొందించారని సుమ అన్నారు. నాణ్యమైన వంట నూనెలను అందించడంలో ఫ్రీడం ముందు వరుసలో ఉంటుందని ఆమె చెప్పారు. అలాగె ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఆఫర్‌లకు సరికొత్త జోడింపు ఈ కొత్త 10 లీటర్ ఎస్‌కేయూ ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్రస్తుతం 200ఎంఎల్, 500 ఎంఎల్ పౌచ్ , 1-లీటర్ పౌచ్, 500 ఎంఎల్ పీఈటీ బాటిల్, 1 లీటర్ పీఈటీ బాటిల్, 2 లీటర్ పీఈటీ బాటిల్, 5 లీటర్ల హెచ్‌డీపీఈ జార్, 10 లీటర్ల హెచ్‌డీపీఈ జార్, 15 కేజీ టిన్, 15 లీటర్ టిన్ మరియు 15 లీటర్ హెచ్‌డీపీఈ జార్ వంటి వివిధ ప్యాక్ సైజులలో అందుబాటులో ఉన్నాయని ప్రకటించారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు.

బాలికల హక్కులపై అవగాహన ఉండాలి

- మానసిక వైద్య నిపుణులు డాక్టర్.జి.మహేంద్ర కుమార్ రెడ్డి , డా.హిప్నో పద్మా కమలాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో
బాలికల జీవితాల్లో మార్పు రావాలంటే హక్కులపై అవగాహన ఉండాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్.జి.మహేంద్ర కుమార్ రెడ్డి, డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. బుధవారం డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముషిరాబాద్ ఎస్సీ బాలికల హాస్టల్లో బాలికల హక్కులు, నాయకత్వం, శ్రేయస్సు" పై అవగాహన కల్పించారు. బాలికల హక్కులు, నాయకత్వం, శ్రేయస్సు" పై వ్యాస రచన పోటీలలో గెలుచుకున్న బాలబాలికలకు లయన్ 2వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్‌లి, స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ జే.టి.విద్యా సాగర్, జోనల్ చైర్ పర్సన్ లయన్ సి.హెచ్. గోపాలకృష్ణ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నవభారత్ అధ్యక్షులు లయన్ బెల్లంకొండ వినయ్, డా.పి.స్వరుపా రాణి, లయన్ జి.కృష్ణవేణి, లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్ బహుమతులు, పుస్తకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. లయన్ జి.కృష్ణవేణి స్పాన్సర్ చేయగా 50 మంది బాలికలకు లంచ్ బాక్స్‌లు అందజేశారు.

నవతెలంగాణ
హైదరాబాద్ HMDA
గురువారం | అక్టోబర్ 12, 2023 | www.navatelangana.com

బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు ఒక్కటే

-కాంగ్రెస్ నేత మధుయాష్కీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

బీజేపీ, బీఆర్ఎస్, పార్టీలు ఎప్పటినుండో కలిసే ఉన్నాయని, ఎంఐఎం పార్టీ వారికి తొత్తుగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేత మధు యాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో చైర్మెన్ మదిశెట్టి అజయ్ బాబు, అధ్యక్షతన టీపీసీసీ కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన యూత్ డిక్లరేషన్ మేనిఫెస్టో కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి మాట్లాడారు. సోనియాగాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాకముందు జనం మనం అని ఎన్నుకుని ఆయుక్త ధనం మనం అని, తెలంగాణ ఆస్తులన్నీ కొల్లగొట్టిన కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ గాలి వీస్తుందని తెలంగాణ ప్రజలు ఈ ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం,వినోద్,మద్దిశెట్టి సామేల్, మహమ్మద్ ఫయాద్, సలీం పాషా,కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలో రూ.లక్ష 75 వేల నగదు..కిలో బంగారం సీజ్

నవతెలంగాణ - ముషీరాబాద్



ఎన్నికల కోడ్ అమలు ఉన్న నేపథ్యంలో దోమల గూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేశారు. ఎటువంటి సంబంధిత పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న ఒక్క లక్ష 75 వేల రూపాయలు నగదుతో పాటుకిలో బంగారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గాంధీనగర్ ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ రవి కుమార్ వివరాలు తెలిపారు. సెంట్రల్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. హిమాయత్‌నగర్ వై జంక్షన్ ప్రాంతంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఎటువంటి పత్రాలు లేకుండా రూ.లక్ష 75 వేల నగదుతో పాటు కిలో బంగారం సీజ్ చేశామని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదని తెలిపారు.

అమీర్‌పేట్ డివిజన్‌లో

కాంగ్రెస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ సమక్షంలో అమీర్‌పేట్ డివిజన్‌లో సుమారు 300 మంది యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డాక్టర్ కోట నీలిమ అందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు తమను అధికారంలోకి తీసుకు వస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ప్రకటించారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని అమీర్‌పేట్ డివిజన్ కు చెందిన మధుగౌడ్, విక్కీగౌడ్, నరేందర్ గౌడ్, జగదీష్ యాదవ్ ల ఆధ్వర్యంలో దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ కోట నీలిమ సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో వారికి కచ్చితంగా మంచి స్థానం లభిస్తుందని నాయకులు పార్టీలో చేరిన వారికి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజలు భారీగా ఆకర్షితులవుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లకు బహుమతిగా అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రభుత్వంపై ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉందని అన్నారు. అవినీతిపరమైన కేసీఆర్ ప్రభుత్వంను గద్దె దించాలని సూచించారు. ఈ కార్యక్రమం చూస్తే కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు గల అభిమానం తెలుస్తుందని ప్రకటించారు. కార్యక్రమంలో సాయి ప్రవీణ్ గౌడ్, రాజేష్ గౌడ్, భీమ్ గౌడ్ లింగేష్ యాదవ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE XXVII ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD PROCLAMATION OF SALE BY PUBLIC AUCTION E.P. No. 105 of 2018

BETWEEN:

Dr. M. SATYANARAYANA RAO ....Decree Holder

And

SHEIK BABU SAHEB ....Judgment Debtors

The general public is hereby informed that the schedule property in the above case will be sold in Public auction by the Court/Bailiff of the Court on 16.11.2023 at 10.30 a.m, onwards at the above court premises at Secunderabad.

SCHEDULE OF PROPERTY

All that Residential portion consisting of a Flat No.405 in premises No.1-1-58/1 to 58/11, situated at Sarojini Devi Road, known as Srinath Residential Complex, Secunderabad, having a built-up area of 1000 Sq.ft. along with undivided share of land 11 Sq. Yards or 9.24 Sq. meters, bounded by **North** : Open to sky, **South** : Flat No. 406, **East** : Open to Sky, **West** : Passage to Stairs and Lift

(Note: The term and conditions of the sate may be ascertained from the bailiff of the Court.)

"BY ORDER OF IE COURT"

Sd/-

ZEESHAN ADNAN MAHMOOD Advocate

MAHMOOD & CO. ADVOCATES # 1-7-347 to 349, II Floor, Suite A. Mahmood Complex, Parklane, Secunderabad-500003

LOST OF PASSPORT

It is to inform the general public that, Mr. Sagara Prateep Singh Holder of Indian Passport No. N4266486 issued at Shimla, India on 16/12/2015 has been lost. If any person/s who finds it, are requested to return to us at the below mentioned address.

C/o. Sagara Subhakaran Singh, P.No.25/A, Srinivasa Nagar Colony, Bowenpally, Tirumalagiri, Hyderabad, TS - 500 011.

Mob: 85209 57121

PUBLIC NOTICE

The General Public is hereby cautioned that MY Client is absolute owner and possessor of H.No. 8-4-371/191 and part of 8-4-371/192, admeasuring 146.66 Sq. Yards, situated at Baba Sailani Nagar, Borabanda, Hyderabad Telangana by Mr. MOHAMMED ARSHAD S/o. AHMED MOHAMMED, Present owner of the said property has lost the ORIGINAL LINK GIFT DEED bearing Document No. 9042/2016, Registered at SRO Banjara Hills, which Registered by Mr. Mohammed Fahiemuddin S/o. Late Mohammed Sahab in favour of Mrs. Fareeda Begum W/o. Mr. Mohammed Faheemudin Vide GIFT DEED bearing document No. 9042/2016. Any person who finds the said Documents should intimate to the undersigned and if any person, bank, financial institution have any claim or right in respect of the said property by way of inheritance, share sale, mortgage, lease, lien, licence, gift possession or encumbrance howsoever having about documents is here by call upon to the intimate to the undersigned within 10 days from date of publication of this notice of such claim of any with all supporting documents failing which the transaction in favour of our client shall be completed without reference to such claim and the claims, if any of such person shall be treated as waived and not binding on our clients.

Sd/-

SHAIK ZAKEER HUSSAIN, Advocate

Contact No: 92465 36716

Dated: 12/10/2023. Place : Hyderabad.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE : R.R.DISTRICT : AT : HAYATHNAGAR O.S.NO. 185 OF 2021

BETWEEN:

Chillampally Srinivas ..PLAINTIFF

AND

K.Santhosh Kumar ..DEFENDANT

To,

K.Santhosh Kumar S/o.late K.Kumara Swamy Aged about 40 years Occ:Software employee R/o.H.No.2-2-185/39/A Bagh Amberpet Community Hall Sree Rama Apartment, Amberpet Hyderabad

The defendant may please take notice that the plaintiff filed the above suit against you for Perpetual Injunction which is pending on the file of the Hon'ble VII Addl. Metropolitan Magistrate cum Junior Civil Judge, R.R.District at Hayathnagar and the above case is posted on 13-10-2023 at 10:30 A.M. for your appearance and filing written statement. You may appear in person or through pleader duly instructed, failing which, the proceedings shall proceed ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT/ /

M/ S. VEMPATI MALLIKARJUNA SASTRY, D.SANTOSH KUMAR V.GANGADHAR, ADVOCATES,

14-3-213 86 181, NEAR NEW SANTOSH DHABA, OPP: BHAGWATHI STORE LANE, ADJ.TO VANDEMATARAM BAL VATIKA GOSHA MAHAL ROAD, BEGUM BAZAR, HYDERABAD-12, T.S.

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD E.P.No. 26 OF 2023 IN O.S.No. 546 OF 2007

Between:-

S. Venkatamma, W/o. Late Balaiah, R/o. Westernside Portion of the II Floor in Plot No. 6/8, Sri Sairamnagar Colony, West Marredpally, Secunderabad. ...Decree Holder/Plaintiff

AND

Madhusudhan Rao ...Judgment Debtor/ Defendant

To,

Madhusudhan Rao, S/o. Ramalingam, R/o. H.No. 6/7, II Floor, Sairamnagar Colony, West Marredpally, Secunderabad-500026 TS ...Judgment Debtor/Defendant

Please take notice that the DHr/Plaintiff filed the above EP for execution of the Decree passed in the above suit dated 07.12.2017 for execution of Sale Deed in respect of the Schedule mentioned property on behalf of the JDr/Defendant herein. The said EP stands posted to 30.10.2023, for your appearance either in person or through you Advocate at 10.30 a.m. Failing which, the matter will be heard and decided expate.

SCHEDULE OF THE PROPERTY

All that the Western side of portion of the Property Adm. 400 Sft. along with proportionate undivided share of land situated in the II Floor constructed over Plot No. 6/8 in Sy.No. 72, situated at Sri Sai Ramnagar Colony, West Marredpally, Secunderabad, bounded on the **North** by: Stair case and Deft.'s property, **South** by: Neighbour's Property, **East** by: Eastern side of II Floor, **West** by: Deft.'s property

Land Boundaries:

North by: Plot No. 6/7, **South** by: Picket Road, **East** by: 30 Ft Road, **West** by: Plot No. 6/1.

(BY ORDER OF THE COURT)

Sd/-

P. RAMCHANDER, Advocate, Counsel for DHr/Plaintiff F.No.B, 1 st Floor, Chiranjeevi Apts., West Marredpally, Secunderabad-26. Cell No. 9246537118

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDITIONAL METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT, AT: RAJENDRANAGAR O.S.NO. 270 OF 2018

Between:

Borra Gyaneshwar ....Plaintiff

AND

Syeda Waheedunnisa and others ....Defendants

To,

V. Abraham Rao,S/o. V. Venkaiah, Aged about 58 years, Occ: Employee, R/o. H.No.12-2-709/25/27, Gudimalkapur, Hyderabad.

My client Borra Gyaneshwar S/o. B.Venkat Swamy, filed the above suit in OS No.270 of 2018 which is pending before the Hon'ble Principal Junior Civil Judge Cum XI Additional MM Court at Rajendranagar, R.R.District. My client sought the relief of perpetual injunction in respect of plot bearing Nos. 286 and 287 total admeasuring 656.66 sq.yds, in B-Block with house numbers 13-B-286 and 287 in Sy.Nos. 96/2 and 96/3 of Bandlaguda Jagir Village, Gandipet Mandal, R.R.District. In the above said suit my client also sought the relief to declare the registered document Nos. 1324/01, 1325/01, and 1326/01, all dated 19.03.2001, registered at SRO, Rajendranagar, as null and void.

In the above said suit you are arrayed as Defendant No. 5. The above said suit is posted on **6.11.2023 at 10:30 a.m.**, before the above said court for your appearance. Hence you are required to appear in the above said suit on the above said date and time either in person or through an advocate duly authorized.

Hence, this notice.

//BY ORDERS OF THE COURT// (B.BAL REDDY) Advocate

Flat No.302, 3rd Floor, Devi Midtown, Dwaraka Honda Showroom Building, Main Road, Suncity, Bandlaguda Jagir Muncipal Corporation, Gandipet Mandal, Ranga Reddy Dist. Telangana State. PIN-500091 Cell No: 8121007007.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Gowlikar Ramesh S/o Late G.Gouraji,** has approached M/s Shriram Finance Ltd, Chikkadapally Branch,Hyderabad for depositing her title deed (s) Registered Sale Deed vide Doct.No.232/2023 Dated: 11-01-2023, by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to **Sri. Gowlikar Ramesh S/o Late G. Gouraji,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the House property bearing Municipal No.13-3-389/2/1, (PTI No. 1071322301), (corresponding to its old H.No. 13-3-389/2 & 13-3-389), admeasuring an area of 124.00Sq.Yds equivalent to 104.16Sq.Mtrs, situated at Iqbalgunj, Puranapul, Hyderabad, Telangana State and Bounded as follows:North : H.No.13-3-389/1

South : H.No.13-3-389/2/A

East : Road

West : H.No.13-3-389/5

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO

C-701Skyline & Sterling Residency, Dt:- 11-10-2023 Basheerbagh, Hyderabad 29. Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR I.A.NO.1 & 2 OF 2022 IN O.S. NO.126 OF 2016

BETWEEN:

P.Yashaskar Reddy ...PETITIONER/ PLAINTIFF

AND

P.Janardhan Reddy died & Others ...RESPONDENTS/DEFENDANTS

Orsu Renuka W/o. Narsimha @ Narsa iah, age 42 years, Occ: House wife, R/o.H.No. 23-2-591/2, HMT hills, near Ramalayam Temple, Opp: JNTU, Medchal-Malkajigiri Dist.

...RESPONDENTS/ PROPOSED DEFENDANT NO.8

NOTICE

Take notice that the above said case I.A.No.1 of 2022 AND I.A.NO 2 OF 2022 are filed under order 1 rule 10 CPC and Order 6 rule 17 CPC against you to implied as one of the defendant and consequential amendments and you are intentionally avoiding to receive the court notice by court and R.P.A.D. as such court ordered to publish your notices in daily paper.

Hence please take notice that above said I.As are posted for your appea rance on 20-11-2023 at 10.30AM for your appearance and if you failed to appear either personally or through an advocate on above said date, you will be set exparte and matter will be decided as per law. Hence this notice for your information.

// BY ORDER OF THE COURT// VANCHA DAMODAR REDDY Advocate,Bhongir.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE YADADRI BHUVANAGIRI DISTRICT AT: CHOUTUPPAL O.S. No. 121 of 2023

Between:-

T. Savitha & others ..Plaintiffs

AND

All concerned & 2 Others ...Defendants

To,

1. All Concerned
2. The Tahasildar, Saroor Nagar Mandal, Office at Saroornagar, R.R. District.

NOTICE

Please take Notice that, the Plaintiffs in O.S. No. 121 of 2023 on the file of the Hon'ble Junior Civil Judge, Yadadri Bhuvanagiri District, at Choutuppal, have filed a Suit for Declaration to Declare the Plaintiffs as Legal Heirs of deceased Late T. Praveen Kumar. Wherein, the Hon'ble Court was pleased to Order Notice. As such, if anybody have an objection please attend the Hon'ble Court with relevant Documents on 09-11-2023., at 10.30 a.m. before the Hon'ble Court. Otherwise, the matter will be decided on merits.

Hence the Notice.

[By Order of the Court] M/s P. SANDEEP GOUD Advocate, A.P. 1915/2006

Flat No. 101, 1 st Floor, Venkata Lakshmi Residency, Road No.4, Sagar Hills, Haripuri Colony, kothapet, R.R. District. Ph. No. 9948221055

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE::R.R.DISTRICT AT : KUKATPALLY O.S.NO. 783 OF 2022

BETWEEN:

SRI DR.K.V.RAJASEKHAR ...Plaintiff

AND

SRI Y.R.H.V.SUBRAMANYAM ...Defendant

TO

SRI Y.R.H.V.SUBRAMANYAM, S/o.Not Known, A/a : 50 years, Occ: Private Employee, R/o.Flat No.47/3, SyNo.89 & 90, 3rd Floor, Madhu Park Ridge Apartment, Near Tipukhan Bridge, I.B.Lines, Langerhouse, Hyderabad-500 031. T.S.

Please take notice that the above Named Plaintk have filed a Suit for Recovery of Money Rs.5,50,000/- (Rupees Five Lakhs Fifty Thousand only), along with interest @ 24% per annum against the Defendant. The said case is posted in 18-10-2023 for your appearance. You are hereby required to appear on the said date at 1030 A.M. either in person or through Advocate before the above said court , failing which the matter will be decided in your absence.

// By order of the Hon'ble Court // YETURU SRINIVASULU, Advocate & Notary V.SRAVYA ,

Office: 25-35/3/C, Sekhes Arcade, Ramachandra Reddy Nagar, Ramachandra Puram, llyderabad - .502 032. T.S. Cell No:9440080503

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: CHEVELLA: . AT: CHEVELLA O.S. NO. 338 OF 2022

Between:

Nallavallay Venkat Reddy and others .... Plaintiffs

AND

Nallavallay Narsinha Reddy and others .... Defendants

To,

D-4. SRI. YAALA SRIRAM REDDY S/o Late Venkat Reddy, Aged about 58 years, Occ: Business, Rio H.No. 8-2-293/28/F/1/B/6,Flot. No. 102, Plot No. 5, Swaarnamuki Ashoka Aparts, Road No.5, Phase-2, Film Nagar, Sheikpet, Jublihills, Hyderabad-500033.

D-5. SRI. POLISHETTI NAVEEN KUMAR S/o P Narsimlu, Aged about 44 years, Occ: Business, R/o HNo.MIG-29, Flot No.G1, KS Towers, Dharmareddy colony, Near Puja Hospital, Kukatpally, Hyderabad-500072.

.....Defendants No. 4 and 5

NOTICE

Whereas the above named Plaintiffs has filed the above Suit against you for Partition and Separate Possession and also filed IA No.1 of 2022 for restarting the respondents from alienating the suit scheduled property. You are hereby summed to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit and IA or who shall be accompanied by some person able to answer all such questions on 09-11-2023 at 10-30 '0' clocks. In the forenoon to answer the claim, and further you are hereby directed to tile your written statement within 30 days from the date of service of summons. 'fake notice in default of your appearance which the matter will be heard and decided in your absence.

// By order of the Hon'ble Court // P.MALLESH YADAV ADVOCATE

Office at: Opp: HP Petrol Pump, Hyd Road, Chevella, R.R. Dist. Cell No. 9885051277

IN THE COURT OF THE ADDL. CHIEF JUDGE,CITY SMALL CAUSES COURT , AT: HYDERABAD I.A NO.77 OF 2022 IN R. A NO. 1 OF 2011

Between :-

Satyanarayan Soni Seva Sansthan .... Petitioner

AND

United Wire Products ....Respondents

To

United Wire Products Rep by Prop Shri Rajchandra, aged major Occ Business, R/o "Soni Bhavan" Shop No.15, H No.15.2.612, Maharaj gunj, Hyderabad

Whereas the Petitioner named above has made an application to this Court under Order XLI Rule 27 of CPC.,

YOU are hereby wanted to appear in this Court in person or by a pleader duly instructed on the 13 day of October 2023 at 10.30 O'clock to show cause against the application failing which the said application will be heard and determined ex-parte. GIVEN under my hand and seal of this Court this the 19th day of September 2023 Seal

// BY ORDER// Basant Kumar Soni (Adv.)

H. No.15-2-204, Maharajgunj, Hyderabad '500 012

IN THE COURT OF THE HON'BLE PRL II ADDL JUNIOUR CIVIL JUDGE CUM VI ADDL METROPOLITAN MAGISTRATE, AT L.B.NAGAR, R.R.DISTRICT O.S.NO. 611 Of 2023

Between :-

Smt Bavirthi Surya Kala W/o Late Bavithi Veeraju, Aged about 44 years, Occ: House hold, R/o H.No. 2-24-102/2, Laxminarayana Colony, Ramanthapur, Uppal, Medchal-Malkajgiri District, Telelnagana State-500039. ...Plaintiff

AND

1. Tasildhar Ghatkesar Ghatkesar mandal, Medchal-Malkajgiri District-500039 ....Defendant No.1
2. To All Concerned. .....Defendant No.2

NOTICE TO D2

All Concerned

The general public hereby take notice that the above case is filed by the Plaintiffs to declare the legal heirs of Late Sri Bavirthi Veeraju Died on 30-12-2019. during his lifetime, he purchased an Open Plot No. 40 Part and 41, in Survey No. 91, Admeasuring 137 Sq.yards Situated at Cherlapally Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District Vide Doct No.6825/2013 Registered on 29-05-2013., by leaving the Plaintiff is the one and sole legal heir and successor of the above property. The Scheduled of property mentioned below.. Who ever having any objections or claims over the said issue may appear before the above said court on 18-10-2023 at 10:30 AM either in person or through an Advocate, otherwise the matter will be decided according to law as treated that no objections received.

SHEDULED OF PROPERTY

All that the Open Plot No. 40 Part and 41, in Survey No. 91, Admeasuring 137 Sq.yards Situated at Cherlapally Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District and bounded by:

NORTH: Plot No.40 part, **SOUTH**: 25ft Wide Road, **EAST**: Plot No.36 & 37, **WEST**: 25ft Wide Road.

//BY ORDER OF COURT// P.KRISHNA ADVOCATE

H.NO 11-8-167/B, SAI SRI KRISHNANAGAR. SAROOR NAGAR, R.R.Dist–500035, CELL NO: 9885355250

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY O.S.NO. 1063 OF 2021

BETWEEN:

Sudarsana Rao Akunuri and another ...Petitioners / Plaintiffs

AND

P. Sharada and others ...Respondents/Defendants

To,

D2. A.Subramanyam S/o. Sri. Brahmaiah, Aged 30 years, Occ: Business, R/o. H.No.8-3-884/1, A-28, Madhura Nagar, S.R.Nagar, Hyderabad.

NOTICE

Take notice that our client Sudarsana Rao Akunuri and another filed the above suit O.S.No. 1063 of 2021 before the Hon'ble III Addl. Junior Civil Judge, At: Sangareddy. The above suit. is posted on 01-11-2023 for your appearance. On that day you may appear before Hon'ble III Addl. Junior Civil Judge, At: Sanga reddy. by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT// J. RAM REDDY, M. VINOD KUMAR, Advocates Patancheru, Sangareddy

IN THE COURT OF HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD O.P.No. 470 of 2023

Between:

C.Padma ....Petitioner

AND

N.Siva N.Siva Prasad and others ..Respondents

To,

E.Madhu, R/o,C/o, D.No:12-1-230, Bandlaguda , Nagole, Ranga Reddy District-500068 ...Respondent No.3

Take notice that the above petitioner had filed the case against you for grant of compensation for the injuries sustained by him in motor accident and the case is posted to 01/11/2023 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT) M.RAJESH KHANNA Advocate

H.No. 16-2-146/14/3, Malakpet, Hyderabad. Counsel for the Petitioner

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. DISTRICT & SESSIONS JUDGE CUM MSJ CUM ADDL. FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI O.S.NO. 568 OF 2022

Between:-

Sri THOTA SREEHARI S/o Sri Thota Venkataiah, Age: 65 yrs Occ: Retd. Employee, R/o: H.No. 14-35/5, Kummari Basthi Ward No.14, Lothukunta, Trimulgherry Secunderabad. .....Plaintiff

AND

Smt. BYRAM REKHA W/o B.Satyanarayana Age 39 yrs, Occ: House wife. R/o : Flat no.203, Raghava Residency, Saraswathi Srinagar Colony, Boduppal village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District. ....Defendant

To,

Smt. BYRAM REKHA W/o B.Satyanarayana, Age 39 yrs, Occ: House wife. R/o : Flat no.203, Raghava Residency, Saraswathi Srinagar Colony, Boduppal village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.

Whereas the above named Plaintiff has filed a suit before the Hon'ble HON'BLE 1st ADDL. DISTRICT & SESSIONS JUDGE CUM MSJ CUM ADDL.FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI for SPECIFIC PERFORMANCE against the defendant. Inspite of issue of notice by the Hon'ble Court, the same could not be served on the defendant and the above matter is posted on 07.11.2023 for appearance of the defendant . The Hon'ble Court was pleased to direct to take out notice through Paper Publication, hence take notice as the above O S no. 568/2022 is posted on 07.11.2023. Kindly appear in person or through your counsel on the said date or otherwise the Hon'ble court shall proceed accordingly.

"BY ORDER OF COURT" (M. VIJAYAKANTH) Advocate & Associates

Flat no. 101, 1st floor, Lahari Homes, Street No.1,Tarnaka, Hyderabad-17. Cell : +919246573431

గౌరవనీయ III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు

O.S. నం.1063 ఆఫ్ 2021

దిగువ వారి మధ్య:

సుదర్శన్ రావు అకునూరి మరియు ఇతరులు. ...పిటీషనర్లు / వాదులు ...

మరియు

P. శారద మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

దిగువ వారికి:

D2. ఎ.సుబ్రహ్మణ్యం S/o. శ్రీ. బ్రహ్మయ్య, వయస్సు 30 సంవత్సరాలు, Occ: వ్యాపారం, R/o. H.No.8-3-884/1, A-28, మధురా నగర్, S.R. నగర్, హైదరాబాద్

నోటీసు

గౌరవనీయ III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు O.S.No. 1063 ఆఫ్ 2021. నా క్లయింట్ సుదర్శన్ రావు ఆకునూరి మరియు ఇతరులు దావా దాఖలు చేసారని గమనించగలరు. సదరు కేసు మీరు హాజరగుటకు 01-11-2023కి వాయిదా వేయబడినది. ఆ రోజున గౌరవనీయ మెజిస్ట్రేట్ ఎట్ సంగారెడ్డి సమక్షంలో ఉ.10.30 గం.లకు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా మీరు హాజరుకావలెను. లేనిచో కేసు మీ పరోక్షంలో నిర్ణయించ బడుతుంది. న్యాయస్థానం ఉత్తర్వు మేరకు

జె. రామ్ రెడ్డి

M. వినోద్ కుమార్

న్యాయవాదులు

పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా.

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE CUM VII ADDL.METROPOLITAN MAGISTRATE JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATH NAGAR O.S.NO. 783 Of 2023

Between:-

01) Mogudampally Sunitha W/o Late M.Venkatesh, Aged about 49 years, Occ: House wife, 02) Mogudampally Varun Kumar S/o Late M.Venkatesh, Aged about 30 years, Occ: Private Job, Sl.No.1 & 2 are R/o Plot No.30, Sheshachala Colony, West Marredpally, Secunderabad, Telangana State-26.

03) Alladi Shravani @ Mogudampally Shravani W/o Alladi Kaushik, D/o Late M.Venkatesh, Aged about 28 years, Occ: House wife, R/o Sy.No.240, 242 & 243, China Thokatta, New Bowenpally, Tirumalagiri, Secunderabad, Telangana State-11. .....Plaintiffs

AND

All Concerned ....Defendants

To,

All concerned

Whereas the Plaintiffs have filed the above suit to declare them as legal heirs/Successors of Late Mogudampally Venkatesh. The above said case is posted to **03-11-2023 at 10.30 a.m** before the above said Hon'ble Court. If any person(s) are having any objections for granting the legal heirs certificate to be appeared in person on the above mentioned date and time before the above said Hon'ble Court. If any objections are not received, the Hon'ble Court will decide the matter on merits.

(By order of the Hon'ble Court) Sd/-

RAMADASU MOTE, E.VENUGOPAL, Advocates

O/o Plot No.23, H.No.3-8-273/A, Road No.2 B, Chandrapuri Colony, L.B.Nagar, Hyderabad. Ph: 98488 33155, 98488 70359 Counsel for plaintiffs

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX ADDL METROPOLITAN MAGISTRATE: AT: MEDCHAL O.S.No. 596 of 2023

Between:-

Marumamula Ramva ....Plaintiff

And

The Tahsildar. Shamirpet Mandal. Medchal Malkajgiri District & others ....Defendants

To,

All concerned

Take notice that the plaintiff filed the above suit for declaration as legal heir of the deceased Late Marumamula Padmavathi @ Padmamma w/o.late Chandramouli who died on 12-11-2016. The above suit is posted to **20-11-2023**. If any person or persons are having any objection in respect of the claim made by the plaintiff may appear before the said Hon'ble Court at 10.30 a.m. bv person or through an Advocate. failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT // AMARAGANI MALSOOR GOUD, Advocate.

H.NO.2-1-18, 4th Floor. Road No.2, Mamatha Nagar, Nagole, Hyderabad-500068, Ph.No. 9642667345 Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY I.A. NO. 471 OF 2021 IN O.S.NO. 1063OF 2021

BETWEEN:

Sudarsana Rao Akunuri and another ...Petitioners / Plaintiffs

AND

P. Sharada and others ...Respondents/Defendants

To,

R2. A.Subramanyam S/o. Sri. Brahmaiah, Aged about 30 years, Occ: Business, R/o. H.No.8-3-884/1, A-28, Madh ura Nagar, S.R.Nagar, Hyd.

NOTICE

Take notice that our client Sudarsana Rao Akunuri and another filed the above suit and filed I.A.No. 471 of 2021 in O.S.No. 1063 of 2021 before the Hon'ble III Addl. Junior Civil Judge, At: Sanga reddy. The above I.A. is posted on 01-11-2023 for your appearance. On that day you may appear before Hon'ble III Addl. Junior Civil Judge, At: Sangareddy. by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT// J. RAM REDDY, M. VINOD KUMAR. Advocates Patancheru, Sangareddy

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mr. RASHEED AHMED, S/O LATE GULAM AHMED, R/o H.NO. 18-7-198/A/3, SILTAN SHAHI, HYDERABAD, TELANGANA STATE,** has approached M/s Shriram Finance Ltd , Attapur Branch Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned that Mr. **RASHEED AHMED, S/O LATE GULAM AHMED,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing No.18-59/1, On Plot No.41, In Survey No.210/1/A, admeasuring 150.00 Sq Yards, equivalent to 125.41 Sq Meters, Situated at HAMZA COLONY, BALAPUR VILLAGE, SAROOR NAGAR MANDAL, R.R. DISTRICT, TELANGANA STATE, morefully described in the plan in the plan RED Colour, And annexed to this Sale Deed.

Boundaries of property:

NORTH : Plot No. 50;

SOUTH : Road 20' .0" Wide;

EAST : Plot Nos. 41/B & 41/A;

WEST : Plot No. 42P;

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO

C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29. Mob:- 9849091266

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL.CHIEF JUDGE: C.C.C; AT: SECUNDERABAD : O.P. No. 133 OF 2022

Between:

Smt. Gouni Yesumani & Others ....Petitioners

and

Sri Eedigi Anil Goud & Others ....Respondents

To,

1. Sri Eedigi Anil Goud S/o Eedigi Baswa Goud, Aged about: 26 years, Occ: Driver of the Hire RTC Bus, Plot No. 333, Vinayaka rao nagar, Borabanda, Balanagar Mandal, Medchal District, T.S — 500018.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 1) for compensation of Rs.6,00,000/- and the same is posted for your appearance on 13-10-2023.

You are advised to appear on 13-10-2023 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT) K.S. JAYA BABU RAO. Advocate

Counsel for Petitioner Off #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16. Cell: 9849531963

గౌరవనీయ III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు

I.A. నం 471 ఆఫ్ 2021

IN

O.S. నం.1063 ఆఫ్ 2021

దిగువ వారి మధ్య:

సుదర్శన్ రావు అకునూరి మరియు ఇతరులు ...పిటీషనర్లు / వాదులు ...

మరియు

P. శారద మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

దిగువ వారికి:

R2. ఎ.సుబ్రహ్మణ్యం S/o. శ్రీ. బ్రహ్మయ్య, వయస్సు 30 సంవత్సరాలు, Occ: వ్యాపారం, R/o. H.No. 8-3-884/1, A-28, మధురా నగర్, S.R. నగర్, హైదరాబాద్

నోటీసు

గౌరవనీయ III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు , సంగారెడ్డి నందు I.A. నం 471 ఆఫ్ 2021 లో O.S.No. 1063 ఆఫ్ 2021 నా క్లయింట్ సుదర్శన్ రావు ఆకునూరి మరియు ఇతరులు దావా దాఖలు చేసారని గమనించగలరు. సదరు కేసు మీరు హాజరగుటకు 01-11-2023కి వాయిదా వేయబడినది. ఆ రోజున గౌరవనీయ మెజిస్ట్రేట్ ఎట్ సంగారెడ్డి సమక్షంలో ఉ.10.30 గం.లకు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా మీరు హాజరుకావలెను. లేనిచో కేసు మీ పరోక్షంలో నిర్ణయించబడుతుంది. న్యాయస్థానం ఉత్తర్వు మేరకు

జె. రామ్ రెడ్డి

M. వినోద్ కుమార్

న్యాయవాదులు

పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12
గురువారం | అక్టోబర్ 12, 2023 | www.navatelangana.com

హైదరాబాద్ సీపీ బదిలీ..



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముగ్గురు సీపీలను బదిలీకి ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా బుధవారం రాత్రి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ను బదిలీ చేశారు. ఇన్‌చార్జి సీపీ విక్రమ్ సింగ్ మాన్‌ను నియమించారు. 21 డిసెంబర్ 24న హైదరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ పోలీస్ శాఖలో పలు కీలక మార్పులు తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని ప్రోత్సహిం చారు. నగరంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు ఇతర పండుగలను ప్రశాంత వాతావరణం లో పూర్తి చేశారు.



తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మెన్ నియమితులైన గోలి శ్రీనివాస్ రెడ్డిని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంద గోపాల్ తదితరులు ఉన్నారు. నవతెలంగాణ-ముషీరాబాద్

ఎన్నికల ప్రక్రియపై ప్రత్యేక నిఘా

- ఎలాంటి పొరపాట్లు లేకుండా సమన్వయంలో పనిచేయాలి
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ డీసీపీ కార్యాలయంలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ పోలీస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణకు లోబడి పని చేయాలని, ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని సీపీ అన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతీ అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలాన్నారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాట చేయాలని, భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అవసరమైన చోట సీపీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలను సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, అనుమానితుల కదిలకలను ఆరా తీయాలన్నారు. అవసరమైతే కరుడు గట్టిన నేరస్తులను బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ కాకుండా చూసుకోవాలని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ అంబర్ కిషోర్ ఝ, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, రాచకొండ ట్రాఫిక్ డీసీపీలు అభిషేక్ మహంతి, దరావత్ జానకి, గిరిధర్, డీ. శ్రీనివాస్, బాలస్వామి, అనురాధ, ఇందిరా, సాయి శ్రీ, శ్రీనివాసులు, ఉషా విశ్వనాథ్, అరవింద్‌లతోపాటు అడిషనల్ డీసీపీలు పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వని పార్టీలను ఓడిస్తాం



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ

నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వని పార్టీలన్నింటిని చిత్తుచిత్తుగా ఓడిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. బీసీల డిమాండ్‌లు టికెట్‌ల కేటాయింపునకై అన్ని రాజకీయ పార్టీలను సంసిద్ధం చేయడానికి ఈనెల 15 జరిగే "బీసీ రాష్ట్ర మహాసభ"లో తీర్మానం ఉంటాయని పేర్కొన్నారు. బుధవారం విద్యానగర్ బీసీ భవన్ లో జరిగిన ఈ మహాసభ పోస్టర్‌ను ఆర్ కృష్ణయ్య, ఎర్ర సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలు అధికారంలోకి రావడంలో అడుగడుగునా నిలబడే బీసీలకు వాళ్ల వాటా ప్రకారం కూడా సీట్లు ఇవ్వరా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 సీట్లు ఇస్తామనే రేవంత్ రెడ్డి అహంకార ప్రకటన పట్ల బీసీలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. ఇదే రకంగా వ్యవహరిస్తే ముఖ్యమంత్రి రేసులో ఉన్న నాయకులందరిని ఆయనతో సహా అందరిని ఓడిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల పార్టీ అనే ముఖ్యమంత్రి కూతురు వాఖ్యలను ప్రస్తావిస్తూ బీసీలను అణగదొక్కడంలో మొదటి పార్టీ ఆమెదేనని తెలిపారు. బీసీ మహిళా రిజర్వేషన్ల కోటా పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ 8 సంవత్సరాలు బీసీ గణనను ఎందుకు ప్రకటించలేదో తెలపాలని, అందుకే బహిరంగ క్షమాపణలు తన తండ్రితో చెప్పించాలని తెలిపారు. అవినీతి గురించి అమితంగా ప్రచారం చేస్తున్న అమిత్ షా, అధికారం ఇస్తే కేసీఆర్ అవినీతిని అంతమొందిస్తామని మోడీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ లక్ష కోట్ల అవినీతిని బయటపెట్టే వారి బాధ్యత కంటే అధికారం ఓట్లే ప్రధానమన్న వైఖరి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ ,గుజ్జ సత్యం, బర్క కృష్ణ, నీల వెంకటేష్, అంజి, నాగుల శ్రీనివాస్ యాదవ్, అనంతయ్య, సతీష్, వేముల రామకష్ణ , చెన్నయ్య, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ వేడుకలు



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- బతుకమ్మ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ వేడుకలు అని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఈనెల 19వ తేదీన అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ సంబరాలకు సంబంధించిన పోస్టర్ ను బుధవారం బాగ్ అంబర్ పేట డివిజన్‌లోని సోమసుందర్ నగర్ పార్కులో కార్పొరేటర్లు పద్మ వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. బతుకమ్మ సంబరాలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్ రావు, పులిజల గెలవయ్య దిలీప్ కుమార్, అడ్వకేట్ మధు సుదన్ రెడ్డి, చంద్ర మోహన్, రమేష్ నాయక్, కనివేట నర్సింగ్ రావు, మిరియాల రవీందర్, మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



'ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రపంచంలో అన్నిటికన్నా గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నరసింహారెడ్డి అన్నారు.మాస్టర్ మైండ్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శారద విద్యాలయ అధ్యాపకురాలు జక్కుల విఘ్నాత ఉత్తమ టీచర్ అవార్డు-2023 అందుకున్న సందర్భంగా ఆమెను తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్, కార్పొరేటర్ పి.సుదర్శన్ రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ పాండు రమావత్, డాక్టర్ జగన్మోహన్ రావు, ప్రిన్సిపల్ నవనిత, శ్యామ్ రావు తదితరులు కలిసి శాలువాతో సత్కరించారు. పలువురు ఉపాధ్యాయులను సర్టిఫికెట్లు, మెమొంటోలను అందజేసి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను సరైన మార్గంలో తీసుకెళ్లడమే కాకుండా విద్యార్థులు వారి భవిష్యత్తులో ఏ వృత్తి ఎంచుకోవాలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రముఖ విద్యావేత్త జి.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల సంపూర్ణ లక్షణాన్ని, వ్యక్తిత్వాన్ని పెంపొందించాలని, ఇది విద్యార్థుల ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యక్తిగా మారుస్తుందని, విద్యార్థుల జీవితంలోని అన్ని రకాల సమస్యలను ఎదుర్కోవడానికి శక్తిని అందిస్తుందన్నారు.

నల్ల బ్యాడ్జీలతో అడ్వకేట్ల నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ అడ్వకేట్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించారని ఆరోపిస్తూ పలువురు అడ్వకేట్లు నల్ల బ్యాడ్జీలతో ప్రదర్శన నిర్వహించారు సోమవారం కుషాయిగూడ లోని మేడ్చల్ మల్కాజ్గిరి లోని బార్ అసోసియేషన్ కూకట్‌పల్లి కోర్టులో కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేరువేరుగా నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి కి చెందిన అడ్వకేట్ కైరుకొండ బిక్షపతి పై మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసు బనాయించాలని ఆరోపించారు.

ఎరుకలకు రాజ్యాంగ రక్షణ కల్పించాలి



- మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర వ్యాప్తంగా పందులపై ఆధారపడి జీవిస్తున్న ఎరుకల జాతికి రాజ్యాంగ రక్షణ కల్పించాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఎరుకల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కుర్ర సత్యనారాయణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌ను కోరారు. "ఎరుకల సాధికారత పథకం" ప్రారంభించిన సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షులు, నాయకులు రాష్ట్ర సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, టి.హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్ లకు కతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎరుకల జాతిని గుర్తించి ఎరుకల ఎంపవర్మెంట్ స్కీంను ప్రవేశపెట్టి నందుకు సీఎం కేసీఆర్, సహకరించిన మంత్రులకు, ట్రైకార్ చైర్మెన్ రామచంద్రనాయక్,ట్రైబల్ కార్యదర్శి క్రిస్టియనాలకు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు, ప్రధాన కార్యదర్శి లోకిని రాజు మాట్లాడుతూ గవర్నర్ కోటాలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను గుర్తించి సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే రాష్ట్ర గవర్నర్ తిరస్కరించడం జరిగిందని గుర్తు చేశారు. దాంతో ఎరుకల జాతి ఆవేదనకు గురైందని వారు పేర్కొన్నారు. కావున ఇప్పటికైనా పున:పరిశీలించి కుర్ర సత్యనారాయణకు ఇచ్చిన ఎమ్మెల్సీ స్థానాన్ని వెంటనే అమలు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పందుల పెంపకాల సహకార సంఘాలకు (సొసైటీ) 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. హైదరాబాద్ కేంద్రంగా ఎరుకలకు నిజాంపేట్‌లో ఎకరం భూమి కేటాయించి భవన నిర్మాణం కోసం రూ.5 కోట్లు మంజూరు చేయడం, ఎరుకల జాతిని గుర్తించి ప్రతిష్టాత్మకంగా తెలంగాణలో కొత్తగా ఎరుకల సాధికారత పథకం ప్రారంభించి అందుకు రూ.60 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.గోపాల్, ఆనంద్, కేంసారపు నాగులు, మల్లేశం, యాదగిరి, కోశాధికారి కుతాడి రవికుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.నరసింహ, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్యామల తదితరులు పాల్గొన్నారు.



విమలక్క ఆధ్వర్యంలో బహుజన బతుకమ్మ పోరాటంలో భాగం కండి

- ప్రొ. కొండా నాగేశ్వర్

నవతెలంగాణ-ఓయూ

మద్యం మత్తును చిత్తు చేస్తూ, స్త్రీలపై అఘాయిత్యాలను ఎదిరిస్తూ, ఊరూరున జరిగే బహుజన బతుకమ్మ కార్యక్రమం సంబంధిత గోడపత్రికలను ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట బుధవారం సాయంత్రం విద్యార్థి సంఘాల అధ్యాపకుల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం డా. దుబ్బ రంజిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొ. కొండా నాగేశ్వర్, కామ్రేడ్ విమలక్కలు మాట్లాడుతూ. ప్రజల నుంచి ప్రజలకు అనే సైదాంతిక పునాదిని స్వీకరించి, పువ్వులను స్త్రీలుగా భావించే మహోన్నత చారిత్రక నేపథ్యమున్న తెలంగాణ సమాజంలోని గొప్ప సాంస్కృతిని స్వీకరించి తెలంగాణ సమాజాన్ని పీడన, దోపిడీ, అణిచివేత ఆధిపత్యం అఘాయిత్యాల నుంచి జాగృతం చేయడం కోసం, పోరాట చైతన్యాన్ని నింపడం కోసం జరిగే ఈ బహుజన బతుకమ్మ పోరాటంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర దోపిడి, పీడన, సాంస్కృతిక ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగా 2010సంవత్సరంలో ప్రారంభమైన బహుజన బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర సాధనకై విశేషంగా కృషి చేసింది. స్వరాష్ట్రం సిద్ధించాక, బంగారు తెలంగాణ పల్లకిలో ఆగమవుతున్న బతుకులను మార్చే మహా చైతన్యంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. దుబ్బ రంజిత్,డా. నలిగంటి శరత్, చే రంజిత్, మల్సూర్ అడ్వకేట్ సాదిక్, ఉదయ్, రవి నాయక్ పోతుల రమేష్, మహేందర్, విశాల, అరుంధతి, అశ్విని పాల్గొన్నారు.

యువకుడిపై బీఆర్ఎస్ కార్యకర్త దాడి


నిందితుడు భాస్కర్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యూసుఫ్ గూడా డివిజన్, ఎల్ ఎన్ నగర్ లో శనివారం అర్ధరాత్రి తర్వాత సినిమాలో పని చేస్తున్న చందు అనే వ్యక్తిపై అదే ప్రాంతంలో ఉంటున్న బీఆర్ఎస్ కార్యకర్త భాస్కర్ సుమారు పదిమంది స్నేహితులతో కలిసి కర్రలతో కొడుతూ అమా నుషంగా దాడి చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో వివిధ మాధ్యమాల్లో వైరల్ కావడంతో స్పందించిన జూబ్లీహిల్స్ పోలీసులు కేసును సుమోటోగా తీసుకున్నారు. భాస్కర్, అతని అనుచరులు ఐదుగురిపై 306,307, సెక్షన్ లపై కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితులైన భాస్కర్, లలిత్‌లను అదుపులోకి తీసుకున్నామని మరో ముగ్గురిని త్వరలో అరెస్టు చేస్తామని జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అయితే బాధితుని నుండి ఎలాంటి ఫిర్యాదు రాలేదని, అతని స్వగ్రామమైన గుంటూరు వెళ్లినట్టు ఆధారాలు సేకరిం చామని చెప్పారు. త్వరలో అతనిని కూడా పిలిపించి ఫిర్యాదు తీసుకుంటామన్నారు. భాస్కర్ ఎమ్మెల్యే పీఏగా చేస్తున్నట్టు ఎలాంటి ఆధారాలు లేవన్నారు. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తగా అన్ని కార్యక్రమాలలో ఎమ్మెల్యేతో పాటు ఉంటున్నానని రాతపూర్వకంగా భాస్కర్ రాసి ఇచ్చినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. త్వరలో అన్ని విషయాలు తెలుసుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



- ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఈనెల 15 నుంచి 17 వరకు జరిగే డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ అసోసియేషన్ రజతోత్సవాలను విజయవంతం చేస్తూ సమ సమాజానికి దారి చూపే ఉపాధ్యాయులు ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రయివేటికరణ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించడంలో విఫలం అయ్యారని అన్నారు. ప్రభుత్వ విద్యలో నాణ్యత నియంత్రణ పద్ధతులు అందు బాటులోకి తీసుకురావడంతో పాటు కమాన్ స్కూల్,విద్యాసంస్థలు ప్రభుత్వ ఆధ్వర్యంలో తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులు సోమయ్య,ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, రాఘవాచారి,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సనత్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రవిందర్ గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం బన్సీలాల్ పేట డివిజన్‌లోని పద్మారావునగర్‌లో యుత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి ఆయన ప్రచారం నిర్వహిస్తూ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల్లో అనూహ్య స్పందన వచ్చిందని,ఈసారి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు విజయం అందించడం ఖాయమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ప్రజలంతా ఏకత్రాటిపై ఉన్నారని, ఎలగైన కాంగ్రెస్ పార్టీకి ఓటు చేసి భారీ మెజార్టీని అందించాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. బస్తీ, కాలనీలలో మహిళలు, విద్యార్థులు ముందుకు వస్తున్నారని, వారంత స్వంతగా కాంగ్రెస్ పార్టీకి మద్దతును తెలియజేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన రెండు నెలలుగా తాము సనత్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతీ డివిజన్‌లో పర్యటించామని, ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలలో పూర్తి వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్ పార్టీ అంటే ఎనలేని అభిమానం ఉందన్నారు. పేదలకు అండగా ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్‌ను ప్రజలు గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవమాయ, అమర్. రోషన్, ముస్తఫా, సోహేల్, మనసా తదితరులు పాల్గొన్నారు.

15న హైదరాబాద్‌లో క్యాట్ షో



నవతెలంగాణ-బంజారాహిల్స్

పెంపుడు జంతు ప్రేమికుల కోసం ఈ నెల 15 న ఫెలైన్ క్లబ్ అఫ్ ఇండియా, విస్కస్ సంస్థల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అత్తాపూర్ లోని హెచ్ ఎఫ్ కన్వెన్షన్ సెంటర్‌లో దేశ విదేశాల నుంచి పన్నెండు రకాల జాతుల పిల్లుల ప్రదర్శన క్యాట్ షోను నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నో దేశాల నుంచి విభిన్న మైన పిల్లి జాతులను ఈ ప్రదర్శన లో ఉంచనున్నట్టు అందులో ఉత్తమమైనదానికి బహుమతి ప్రదానం చేయనున్నట్టు ఆయన తెలిపారు. మన దేశం నుంచి ఈసారి రెండు విభిన్న జాతుల పిల్లులను ప్రదర్శనలో అందరు వీక్షించవచ్చున్నారు. హుస్సేన్ అబ్దుల్,అబ్దుల్ మన్నార్,మధు, లక్ష్మి, జుల్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయం

- బీఆర్ఎస్ అంబర్‌పేట అధికార ప్రతినిధి మహేశ్ ముదిరాజ్

నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని, అంబర్‌పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మరోసారి విజయం సాధించాలని బుధవారం బీఆర్ఎస్ అంబర్ పేట అధికార ప్రతినిధి మహేశ్ ముదిరాజ్, పలువురు మహిళలు జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండు దశాబ్దాల పాటు పెండింగ్ లో ఉన్న అనేక పనులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహకారంతో పూర్తి చేశారని తెలిపారు. నియోజకవర్గం మరింత అభివద్ధి చెందాలంటే మరోసారి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గెలుపొందాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వస్తుందని, వచ్చిన వెంటనే మరోసారి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోని జరగని అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతుందని చెప్పారు.

13న అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగే పొదుపు సంఘాల "మహిళా చైతన్య సదస్సును" జయప్రదం చెయ్యాలని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పిలుపునిచ్చారు. అంబర్ పేటలో ఉన్న మహిళల సమస్యలను పరిష్కరించడం కోసం, మహిళలను అభివృద్ధిలో భాగస్వామ్యం చెయ్యడం కోసం ఈ సమావేశం కీలకంగా మారుతుందని గౌతమ్ రావు పేర్కొన్నారు. అదే విధంగా ఈ నెల 20 వ తేదీన మున్సిపల్ గ్రౌండ్ లో జరిగే బతుకమ్మ పండుగ ఏర్పాట్ల గురించి కూడా చర్చించడం జరుగుతుందని తెలిపారు. నల్లకుంట కార్పొరేటర్ అమృత, బీజేపీ అంబర్ పేట అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజ్, ఆర్తీ, జ్యోతి, విజయ, అనురాధ, రమ్య, స్వప్న, డివిజన్ అధ్యక్షులు వరలక్ష్మి, సునంద, సావిత్రి, సరోజినమ్మ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే పీఏ రౌడీయిజం



- బీజేపీ జూబ్లీహిల్స్ నాయకురాలు కీర్తి రెడ్డి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ వద్ద గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న పీఏలు అనేక మందిని అనేక రకాలుగా హింసించి దాడి చేసిన సంఘటనలు తన వద్ద ఉన్నాయని బీజేపీ జూబ్లీహిల్స్ నాయకురాలు కీర్తి రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ లోని తన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తన పీఏలతో అనేకమంది పై దాడి చేయించారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం భాస్కర్ అనే వ్యక్తి పదిమందితో కలిసి ఒక వ్యక్తిని అతి కిరాతకంగా యూసుఫ్‌గూడ డివిజన్, ఎల్ఎన్ నగర్ లో కొట్టిన సంఘటనలు అన్ని టీవీలలో, పేపర్లలో వచ్చాయి అన్నారు. అన్ని ఆధారాలు ఫోటోలతో సహా తన వద్ద ఉన్నాయని , పోలీసులు వెంటనే స్పందించలేదని, టీవీలలో ప్రచారం జరిగితేనే నిందితులపై సుమోటోగా కేసు నమోదు చేశామని తెలుపుతున్నారన్నారు. అసలు బాధితుడు ఎక్కడకు వెళ్లాడో కూడా పోలీసులకు సమాచారం లేదని మీడియాకు తెలపటం హాస్యాస్పదంగా ఉందన్నారు. .జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సొంత మనుషుల్లాగా జూబ్లీహిల్స్ పోలీసులు పని చేస్తున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు అన్ని గమనిస్తున్నారని, అందరికీ బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. తన వంతు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన, టోల్ ఫ్రీ నెంబర్ 7331100676 కు ఫోన్ చేయాలని చెప్పారు. వెంటనే తమ కార్యకర్తలు మీ ఇంటి వద్దకే వచ్చి అండగా ఉంటారని తెలిపారు. ఈరోజునుండి జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తలపై దాడులు చేసినా, దౌర్జన్యాలు చేసినా సహించబోమని ,అదేవిధంగా పోలీస్ అధికారులు కూడా న్యాయబద్ధంగా పనిచేయాలని ,అధికార పార్టీ ఎమ్మెల్యే కు అనుకూలంగా పనిచేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు .

నవతెలంగాణ మానవి 13
హైదరాబాద్
గురువారం
12 అక్టోబర్ 2023
www.navatelangana.com

మొదటి మహిళా చైర్‌పర్సన్

1905లో స్థాపించబడిన రైల్వే బోర్డు(సిఆర్‌బి)కు ఈ 118 ఏండ్ల కాలంలో ఇప్పటి వరకు ఒక్క మహిళ కూడా చీఫ్‌గా నాయకత్వం వహించలేదు. అలాంటి నేపథ్యంలో బోర్డు చైర్‌పర్సన్‌గా, భారతీయ రైల్వే సిఇఒగా నియమితులైన తొలి మహిళగా జయ వర్మ సిన్హా చరిత్ర సృష్టించారు. ఈ అత్యున్నత స్థానానికి ఇటీవలె ఆమె అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. భారతీయ రైల్వే నాయకత్వ స్థానంలో కొనసాగుతున్న లింగ వివక్షను బద్దలు కొట్టారు.



జయ వర్మ అలహాబాద్ యూనివర్శిటీ పూర్వ విద్యార్థి. 1988లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (IRTS)తో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. వృత్తి పరంగా చూపిన నైపుణ్యం ఆమెను రైల్వే బోర్డ్‌లో, మంత్రిత్వ శాఖ కింద కార్యకలాపాలు, వ్యాపార అభివృద్ధిలో మెంబర్‌గా పని చేయడమే కాదు ఇప్పుడు ఏకంగా బోర్డుకు మొదటి మహిళా చైర్‌పర్సన్‌గా ఎదిగేందుకు దారితీసింది. విస్తారమైన భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో సరుకు రవాణా, ప్రయాణీకుల సేవల సమగ్ర రవాణాను పర్యవేక్షిస్తుంది. ముఖ్యంగా జయ వర్మ తన సభ్యు రాలు (ఆపరేషన్స్ అండ్ బిజినెస్ డెవలప్ మెంట్) పాత్రలో దాదాపు 300మంది ప్రాణాలను బలిగొన్న విషాదకరమైన బాలాసోర్ ప్రమాదం తర్వాత సంక్లిష్ట మైన సిగ్నలింగ్ సిస్టమ్‌పై దృష్టి పెట్టి ప్రజలను ఆకర్షించింది. ఆమె అధికారికంగా సెప్టెంబరు 1న తన కొత్త నాయకత్వాన్ని చేపట్టారు. ఆగస్టు 31, 2024 ఆమె పదవీ విరమణ వరకు ఆమె ఈ బాధ్యతల్లో ఉంటారు.

35 ఏండ్ల కెరీర్

భారతీయ రైల్వేలో 35 ఏండ్లకు పైగా ఆమెకు సుదీర్ఘ అనుభవం వుంది. ఆమె మెంబర్ (ఆపరేషన్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్) రైల్వే బోర్డ్, అడిషనల్ మెంబర్, ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్, రైల్వే బోర్డ్ వంటి వివిధ ముఖ్యమైన బాధ్యతల్లో పనిచేశారు. ఆమె కార్యకలాపాలు, వాణిజ్య, ఐటీ, విజిలెన్స్‌తో పాటు విభిన్న వర్టికల్స్‌పై పనిచేశారు. సౌత్ ఈస్టర్న్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా నియమితులైన మొదటి మహిళ కూడా ఆమె. కోల్‌కతా నుండి ఢాకా వరకు ప్రసిద్ధ మైత్రి ఎక్స్‌ప్రెస్ ప్రారంభించబడిన సమయంలో ఆమె బంగ్లాదేశ్‌లోని ఢాకాలోని భారత హైకమిషన్‌లో రైల్వే సలహాదారుగా పనిచేశారు.

గొప్ప ఆసక్తి

జయ 1988లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌లో చేరారు. ఉత్తర రైల్వే, ఎస్‌ఇ రైల్వే, తూర్పు రైల్వేలలో పనిచేశారు. ఆమెకు ఫొటోగ్రఫీ అంటే చాలా ఆసక్తి ఉంది. ఆమె నియామకం ఆమె అసాధారణమైన సామర్థ్యాలను మాత్రమే కాకుండా భారతదేశ రైల్వేలలో నాయకత్వ పాత్ర లలో మహిళలను మరింత ముందుకు తీసురావడంలో సహాయం చేస్తుందని చెప్పుకోవచ్చు.

ఇట్ల చేద్దాం



పండ్లు ఆరోగ్యానికి మంచిదని తెగ తినేస్తుంటాం. అయితే పుల్లగా ఉండే సిట్రస్ జాతి పండ్లను పరగడుపున తినకపోవడమే మంచిది.



స్వీట్‌కార్న్... ఒకప్పుడు సీజనల్‌గా మాత్రమే అందుబాటులో ఉండే ఈ కార్న్ ఇప్పుడు అన్ని కాలాల్లోనూ లభ్యమవుతోంది. ఇక ఇందులోని పోషకాల విషయానికొస్తే... విటమిన్ బి1, బి6, ఇ, లినోలిక్ యాసిడ్, నియాసిన్, ఫోలిక్ యాసిడ్, రిబోఫ్లావిన్ వంటివి పుష్కలంగా లభిస్తాయి. ఇది మధుమేహం ఉన్న వారికి మంచి ఆహారం. రక్తలేమిని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. చిన్న ప్రేవుల తీరును క్రమబద్ధం చేస్తుంది. కొలెస్టరాల్‌ను నియంత్రిస్తుంది. మూత్రపిండాల పని తీరును అభివృద్ధి చేస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. అందుకే ఇది బలవర్థకమైన ఆహారం. అందరికీ ఇష్టమైన ఆహారం... సినిమాకి వెళ్తే ఇంటర్వెల్ టైమ్‌లో స్వీట్ అండ్ మసాలా స్వీట్‌కార్న్... స్వీట్‌కార్న్ సమోసా... రెస్టారెంట్‌కి వెళ్తే ఫుడ్ ఆర్డర్‌కి ముందు స్వీట్‌కార్న్ సూప్.. ఇలా వేడివేడిగా లాగించేయడం మనకు అలవాటే... అయితే స్వీట్‌కార్న్‌తో ఇంకా చాలా రకాల వెరైటీలు చేయవచ్చు.

స్వీట్‌కార్న్‌తో వేడివేడిగా...

కట్‌లెట్

కావాల్సిన పదార్థాలు : ఉడికించిన నూడుల్స్ – కప్పు, స్వీట్‌కార్న్ – ముప్పావు కప్పు, పచ్చిమిర్చి– రెండు (సన్నగా తరగాలి). కొత్తిమీర కట్ట, టమాట కెచప్ – మూడు చెంచాలు, ఉల్లి కాడల తరుగు – కొద్దిగా, చీజ్ తురుము – అర కప్పు, ఉప్పు– తగినంత, మిరియాలపొడి– చెంచా, నూనె – పావు కప్పు, బ్రెడ్ పొడి – అరకప్పు.

తయారు చేసే విధానం : ఓ గిన్నెలో నూనె, బ్రెడ్‌పొడి తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో కట్‌లెట్ల ఆకారంలో చేసుకోవాలి. ఒక్కో కట్‌లెట్‌ను బ్రెడ్ పొడిలో అద్దాలి. ఇప్పుడు స్టవ్ మీద పెనం పెట్టి కట్‌లెట్‌లను ఉంచి రెండు వైపులా నూనె వేసుకుంటూ ఎర్రగా కాల్చుకోవాలి. వీటిని వేడి వేడిగా కెచప్ లేదా గ్రీన్ చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి.





బుల్లెట్లు

కావాల్సిన పదార్థాలు : మరీ మెత్తగా కాకుండా ఉడికించిన స్వీట్ కార్న్– కప్పు, సాధారణ మొక్కజొన్న – అరకప్పు, ఉడికించిన ఆలుగడ్డ – నాలుగు, మొక్కజొన్నపిండి– రెండు చెంచాలు, బ్రెడ్ స్లైస్‌లు – మూడు లేదా నాలుగు, వెల్లుల్లి రెబ్బలు– ఐదారు, అల్లం – చిన్నముక్క, పచ్చిమిర్చి – మూడు లేదా నాలుగు, చక్కెర – అరచెంచా, నల్ల ఉప్పు– అరచెంచా, కారం– పావు చెంచా, ఉప్పు– తగినంత, కొత్తిమీర తరుగు – అరకప్పు, నూనె – వేయించడానికి సరిపడా

తయారు చేసే విధానం : రెండు రకాల మొక్కజొన్నలను వేర్వేరుగా ఉడికించి, మరీ మెత్తగా కాకుండా రుబ్బుకుని పక్కన పెట్టుకోవాలి. ఓ గిన్నెలో ఉడికించిన ఆలుగడ్డలు, మొక్కజొన్నల మిశ్రమాన్ని తీసుకుని కలపాలి. మిక్సీ జార్‌లో వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి వేసుకుని మెత్తగా చేసుకుని కార్న్ మిశ్రమంలో కలపాలి. తర్వాత నూనె, ఉప్పు, కొత్తిమీరతో పాటు మిగిలిన పదార్థాలన్నీ వేసుకుని బాగా కలపాలి. వీటన్నింటినీ బుల్లెట్లు ఆకారంలో చేసుకుని కాగుతున్న నూనెలో వేయాలి. దోరగా వేయించుకుని తీసేస్తే సరి.

కర్రీ

కావాల్సిన పదార్థాలు : స్వీట్ కార్న్– కప్పు, క్యాప్సికం – ఒకటి, అల్లం వెల్లుల్లి ముద్ద– చెంచా, ఉల్లి పాయలు – రెండు, టమాటలు – రెండు, జీల కర్ర, ధనియాల పొడి– చెంచా చొప్పున, కారం– చెంచా, గరం మసాలా– చెంచా, ఉప్పు – తగినంత, నూనె – పావుకప్పు, కొత్తిమీర తరుగు – కొద్దిగా, తాజా క్రీం– కొద్దిగా.


తయారు చేసే విధానం : కడాయిలో నూనె వేసి వేడయ్యాక జీలకర్రను వేయాలి. చిటపటలాడాక ఉల్లిపాయ ముక్కల్ని వేసి వేయించాలి. తర్వాత సన్నగా తరిగిన క్యాప్సికం ముక్కలు, అల్లం వెల్లుల్లి ముద్ద వేయాలి. మెత్తగా చేసుకుని పక్కన పెట్టుకున్న టమాటాలను అందులో వేయాలి. టమాటాలు పచ్చి వాసన పోయాక, ధనియాల పొడి, గరం మసాలా పొడి, కారం తగినంత ఉప్పు వేసి కలపాలి. నిమిషమయ్యాక బాగా కలిపి కొద్దిగా నీళ్లు పోసి మంట తగ్గిం చేయాలి. గ్రేవీ ఉడికి, నూనె పైకి వచ్చాక, ఉడికించిన కార్న్ వేసి కలపాలి. కూర మొత్తం దగ్గరగా అయ్యే వరకు సన్న మంట మీద ఉడికించి, చివరగా క్రీం, కొత్తిమీర తరుగు వేసి దింపేస్తే సరిపోతుంది. ఈ కూర పూరీ, చపాతీల్లోకి బాగుంటుంది.



కార్న్‌రైస్

కావాల్సిన పదార్థాలు : అన్నం – కప్పు, ఉడికించిన స్వీట్‌కార్న్ – ముప్పావు కప్పు, కొబ్బరి తురుము– పావు కప్పు, పచ్చిమిర్చి– రెండు లేదా మూడు, ఎండుమిర్చి – రెండు, శనగపప్పు, మినపప్పు – చెంచా చొప్పున, కరివేపాకు రెబ్బలు – రెండు, మిరియాలపొడి – చెంచా, ఉప్పు– తగినంత, నెయ్యి– రెండు మూడు చెంచాలు.

తయారు చేసే విధానం : కడాయిలో నెయ్యి కరిగించి శనగపప్పు, మినపప్పు, ఎండుమిర్చిని వేయించుకోవాలి. తర్వాత కొబ్బరి తురుము, పచ్చిమిర్చి ముక్కలు, స్వీట్‌కార్న్, కరివేపాకు రెబ్బలు వేసుకుని వేయించుకోవాలి. అందులో స్వీట్ కార్న్ వేసి, కొంచెం ఉడికాక, తగినంత ఉప్పు, తర్వాత అన్నం వేసి బాగా కలపాలి. పదార్థాలన్నీ బాగా కలిశాక మిరియాల పొడి వేసి కలిపి రెండు నిమిషాలాగి దింపేస్తే సరిపోతుంది.



ఇవేం ఎండలు!

(మొదటిపేజీ తరువాయి)

సాధారణం కంటే ఐదారు డిగ్రీలు ఎక్కువ. రాష్ట్రంలో నాలుగైదు రోజులుగా రికార్డవుతున్న ఉష్ణోగ్రతలను చూస్తే ఇదే విషయం అవగతం అవుతున్నది. మంగళవారం రాష్ట్రంలో గరిష్ఠంగా నల్లగొండ, జగిత్యాల జిల్లాల్లో 39 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. అదే సమయంలో 14 జిల్లాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల కంటే అధికంగా నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సరూర్‌నగర్ జోన్‌లో 37.8 డిగ్రీలు నమోదు కావడం గమనార్హం. సాధారణంగా ఈ స్థాయి ఉష్ణోగ్రతలు మార్చిలో నమోదవుతాయి. కానీ, దానికి భిన్నంగా ఈ నెల మొదటి వారంలో ఎండల తీవ్రత పెరిగింది.

దీంతో పాటు ఉక్కపోత కూడా తీవ్రమైంది. గ్రామీణ ప్రాంతాల్లో మెట్ట పంటలు వానలు లేక వాడుముఖం పట్టాయి. వచ్చే రెండు మూడు రోజులు కూడా పగటి పూట ఉష్ణోగ్రలు 35 డిగ్రీలపైనే చాలా జిల్లాల్లో నమోదయ్యే అవకాశముంది. నైరుతి రుతుపవనాల తిరోగమనం వల్ల వచ్చే ఐదు రోజులు పొడి వాతావరణమే ఉంటుందనీ, ఒకటెండ్రు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఒకటెండ్రు రోజుల్లో రాష్ట్రం నుంచి వాటి ఉప సంహరణ పూర్తవుతుందని వెల్లడించింది. అయితే, అక్టోబర్‌లో ఇప్పటిదాకా(1 నుంచి 11వ తేదీ వరకు) సాధారణం కంటే 87 శాతం లోటు వర్షపాతం నమోదవటం గమనార్హం. అన్ని జిల్లాల్లోనూ కురవాల్సిన దాని కంటే తక్కువ వాన పడింది. 18 జిల్లాల్లో 90 శాతానికిపైగా లోటు వర్షపాతం ఉంది.

60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, వ్యవసాయ సంక్షోభం, రైతు ఆత్మహత్యలు, తాగునీటి కొరతతో దుర్భర పరిస్థితులేననీ, అలాంటి పరిస్థితి కావాలా అని అడిగారు. 33 నియోజకవర్గాల్లో తిరిగినా తనకు ఎక్కడా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదని తెలిపారు. గిరిజనులకు ఆరు నుంచి 10 శాతానికి రిజర్వేషన్ పెంపు, తండాలను గ్రామ పంచాయతీలను చేసి స్వపరిపాలనా అధికారం కల్పించామని గుర్తుచేశారు. దేవరకొండ ప్రస్తుత ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, బిల్యానాయక్ కలిసిన తర్వాత అక్కడ ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నియంత భయపడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

నియంతృత్వాన్ని వ్యతిరేకించే ఇండియా కూటమి నాయకులను ఈడీ, సీబీఐ, ఐటీ శాఖ లక్ష్యంగా చేసుకుంటుందని, అయితే ఇలాంటి చర్యల ద్వారా ఇండియా కూటమిని మోడీ ప్రభుత్వం బలహీనపరచలేదని తెలిపారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని, ఇండియా కూటమిలో ఐక్యత చూసి ఆ పార్టీ భయపడుతోందని సంజయ్ రౌత్ చెప్పారు. బీజేపీ నేతలు గర్విష్టులని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే జర్నలిస్టులను సైతం వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 'ఇప్పుడు నియంత భయపడుతున్నాడు. అందుకే ప్రతిపక్షాలపై అన్ని అస్త్రాలు ప్రయోగిస్తున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అరెస్ట్ ఇండియా కూటమిని బలహీనపరచలేదు' అని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోనూ, బీజేపీ పాలిత రాష్ట్రాలలోనూ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్య తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనినిబట్టి చూస్తే కేంద్రంలోని బీజేపీ నాయకత్వం భయపడుతోందని అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. నియంతృత్వ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు లోక్‌సభ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని సంజయ్ రౌత్ అన్నారు.

సారూ..మాకేం చేశారు?

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం కొత్త ఆరోగ్య పథకాన్ని తీసుకొచ్చింది. అయినప్పటికీ ఒకటో తేదీన జీతాలు చెల్లించకపోవడం, మూడు డీఏలు పెండింగ్‌లో ఉంచడం, ఐదు శాతమే ఐఆర్‌ను ప్రకటించడం వంటి కారణాలతో బీఆర్ఎస్ సర్కారు తీరుపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇది ప్రభావం చూపే అవకాశమున్నది.

సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న కాంగ్రెస్

ఇక కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దు అంశం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అంశంగా మారనుంది. రాష్ట్రంలో మొత్తం 4,49,516 మంది ఉద్యోగులున్నారు. వారిలో 18,832 మంది తాత్కాలిక ఉద్యోగులు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో 1.72 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులున్నారు. వారికి సామాజిక భద్రత లేదు. వారంతా సీపీఎస్ రద్దు కోసం ఎదురుచూస్తున్నారు.

ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఢిల్లీ, పంజాబ్ ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేశాయి. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వమే సీపీఎస్‌ను రద్దు చేయడం గమనార్హం. తాజాగా కర్నాటకలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీంతో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తెలంగాణలో సీపీఎస్ రద్దు అంశం కీలకంగా మారనుంది. అధికారంలోకి వస్తే సీపీఎస్‌ను రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఇది ఎన్నికల మ్యానిఫెస్టోలోనూ చేర్చనుంది. ఇది కాంగ్రెస్ పార్టీకి సానుకూల అంశంగా ఉండనుంది. అయితే అధికార బీఆర్ఎస్ పార్టీ మాత్రం సీపీఎస్ రద్దుపై ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు.

ఇటీవల అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఓవైసీ అడిగిన ప్రశ్నకు 'పాత పెన్షన్ పునరుద్ధరణ పట్ల సానుకూల దృక్పథంతో ప్రభుత్వం ఉంది. ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం'అని సీఎం కేసీఆర్ సమాధానమిచ్చారు.

అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటిస్తుందో వేచిచూడాలి. ఇక బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేయడం లేదు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) బిల్లును రద్దు చేయాలంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధ్యాయుల్లోనూ అసంతృప్తి ఎక్కువే...

(మొదటిపేజీ తరువాయి)

ఇతర జిల్లాలకు స్థానికేతరులుగా ప్రభుత్వం బదిలీ చేసింది. దీంతో స్థానికత సమస్యతో బాధితులుగా ఉన్న వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాష్ట్రంలో స్పౌజ్ బదిలీలు పూర్తిస్థాయిలో చేయకపోవడంతో మిగిలిపోయిన ఉపాధ్యాయులు మానసిక ఆవేదనకు గురవుతున్నారు. గతేడాది జనవరిలో ప్రభుత్వం కేవలం 615 స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్ బదిలీలను మాత్రమే చేపట్టింది. ఇంకా 1,500 మంది ఎస్జీటీ, భాషాపండితులు, పీఈటీల స్పౌజ్ బదిలీలు పెండింగ్‌లోనే ఉన్నాయి.

దీంతో వారు కుటుంబాలకు దూరంగా ఉంటూ, రోజూ ప్రయాణం చేయలేక సతమతమవుతున్నారు. ఇలా అనేక కారణాలతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికల్లో వారు ఏ రాజకీయ పార్టీని ఆదరిస్తారన్నది వేచిచూడాల్సిందే.

న్యూస్‌క్లిక్‌పై ఇక సీబీఐ వంతు

(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థ ఇల్లు, ఆఫీసులో బుధవారం సోదాలు చేపట్టింది. ఈ సంస్థపై తాజాగా సీబీఐ కేసు నమోదు చేసింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ) నిబంధనలను ఉల్లంఘించిందని సీబీఐ ఆరోపిస్తుంది. బుధవారం ఉదయం ప్రబీర్ నివాసానికి, కార్యాలయానికి చేరుకున్న సీబీఐ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఇటీవల ప్రబీర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. న్యూస్ క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందాయన్న ఆరోపణలపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు.. ఇటీవల ప్రబీర్ నివాసం సహా ఆ సంస్థ కార్యాలయం, అందులో పనిచేసే సీనియర్ జర్నలిస్టుల ఇళ్లల్లో సోదాలు చేపట్టారు. అనంతరం ప్రబీర్‌ను, సంస్థ హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని అరెస్టు చేశారు. వీరికి కోర్టు కస్టడీ విధించిన విషయం తెలిసిందే. భారత్ వ్యతిరేక ప్రచారం కోసం, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీ మొత్తాల్లో నిధులు వచ్చాయంటూ ఢిల్లీ పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులతో కలిసి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు వీరు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. హింస, వేర్పాటువాదం, మరే విధమైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తామెన్నడూ పాల్పడలేదని, తమ వార్తా కథనాల్ని చూసినా ఈ విషయం తెలుస్తుందని పేర్కొంది. చైనా నుంచి ఒక్క పైసా కూడా రాలేదని స్పష్టం చేసింది.

డిసెంబర్ 27న సింగరేణి ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

సింగరేణి యాజమాన్యం రాతపూర్వకంగా హామీ పత్రాన్ని గురువారం అందజేయాలని ఆదేశించింది. గతంలో హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల ప్రకారం అక్టోబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఆ తర్వాత కేంద్ర కార్మిక శాఖ ఈనెల 28న ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించింది. అయితే ఎన్నికలను వాయిదా వేయాలని సింగరేణి యాజమాన్యం సింగిల్ జడ్జిని మరోసారి కోరితే ఫలితం లేకపోయింది. దీంతో అప్పీల్ పిటిషన్ దాఖలు చేయగా, దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారణ చేపట్టింది. ఎన్నికలను వాయిదా వేయాలన్న సింగరేణి యాజమాన్యం అభ్యర్థనను అంగీకరించింది. ఎన్నికలను డిసెంబరు 27కి వాయిదా వేసింది. అదే రోజున ఓట్ల లెక్కింపు చేపట్టి... ఫలితాలను వెల్లడించాలని సూచించింది. ఈలోగా తాజా ఓటర్ల లిస్టును సిద్ధం చేసి వచ్చే నవంబర్ 30 నాటికి కేంద్ర కార్మిక శాఖకు యాజమాన్యం అందజేయాలని ఆదేశించింది. నవంబర్ 30లోపు ఓటర్ లిస్ట్ అందుకున్న తర్వాత చట్ట ప్రకారం ప్రక్రియ పూర్తి చేసి డిసెంబర్ 27న ఎన్నికలు నిర్వహించాలని తెలిపింది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయినప్పటికీ, గుర్తుల కేటాయింపు జరిగి ఉంటే వాటన్నింటినీ తిరిగి తాజాగా చేపట్టాలని ఆదేశించింది.

ఇదీ నేపథ్యం...

ఈ నెల 28న సింగరేణిలో ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర కార్మిక శాఖ సిద్ధం అయ్యింది. ఎన్నికలపై హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సింగరేణి యాజమాన్యం అప్పీల్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల కారణంగా సింగరేణి ఎన్నికలు వాయిదా వేయాలని సింగరేణి యాజమాన్యం కోరింది. గత ఏడాది నుంచి హైకోర్ట్‌లో సింగరేణి ఎన్నిక వివాదం జరుగుతోంది. ఎన్నికల నిర్వహణపై గడువు పొడిగింపు జరుగుతూ వచ్చింది. జూన్ 23న సింగరేణి ఎన్నికలపై హైకోర్టు సింగిల్ జడ్జి కీలక ఉత్తర్వులను జారీ చేయడంతో ఎన్నికలు వాయిదా వేయాలని యాజమాన్యం చేసిన అప్పీల్‌ను డివిజన్ బెంచ్ అనుమతించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వుల తర్వాత అసెంబ్లీ ఎలక్షన్ల షెడ్యూల్ వెలువడిందనీ, నవంబర్‌లో ఎన్నికలు ఉంటాయని వెల్లడించిందనీ, ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అందరూ ఎన్నికల ఓటర్ల జాబితా తయారీ, ఇతర వ్యవహారాల్లో ఉంటారని డివిజన్ బెంచ్ గుర్తు చేసింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకునే అక్టోబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలనే సింగిల్ జడ్జి ఉత్తర్వులను డిసెంబర్ 27న నిర్వహించేలా ఆర్డర్స్‌ను సవరిస్తున్నట్టు తెలిపింది. అసెంబ్లీ అయ్యాక లోక్‌సభ ఎన్నికల పేరుతో వాయిదా వేయాలని కోరే అవకాశం ఉందని యూనియన్ల తరపు సీనియర్ లాయర్ విద్యాసాగర్ చెప్పారు. రాష్ట్రం ఇచ్చిన హామీకి అనుగుణంగా ఎన్నికల తేదీలను వెల్లడించాలని కేంద్రం కోరింది. వాదనల తర్వాత ఉత్తర్వులు జారీ చేసిన బెంచ్ తదుపరి విచారణను డిసెంబర్ 29కి వాయిదా వేసింది.

ఈసీ కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

వివాహాలు జరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. దాంతో ఓటింగ్ శాతం తగ్గిపోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాజస్థానీలు దేవ్ ఉథాని ఏకాదశి రోజున పెండ్లిళ్లు జరిపేందుకు ఆసక్తి చూపుతారు. ఈ నేపథ్యంలోనే పోలింగ్ తేదీని మార్చాలంటూ పలు రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థల నుంచి ఈసీకి విజ్ఞప్తులు వచ్చాయి. అలాగే, రవాణా సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో పాటు ఓటర్లు పోలింగ్‌కు దూరమయ్యే అవకాశాలు ఉండొచ్చని.. అందువల్ల పోలింగ్ తేదీ మార్చాలంటూ మీడియా సంస్థల వేదికగా వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మేరకు రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 25కి మార్పు చేస్తూ కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది.

ఎలక్షన్ కోడ్‌లో జోరుగా మద్యం అమ్మకాలు

(మొదటిపేజీ తరువాయి)

నడిబొడ్డులోని కాలనీల్లో సైతం నడుస్తోంది. ఇదంతా వైన్ షాపుల కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంతోపాటు 22 గ్రామపంచాయతీల్లో సుమారు 650 బెల్ట్ షాపులున్నాయి. ఇవన్నీ నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు, లిక్కరు దందాను కొనసాగించేందుకు బెల్ట్ షాపులను వారే ఏర్పాటు చేస్తున్నట్టు తెలుస్తోంది. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న, గుడుంబా అమ్మకాలు జరుపుతున్న వారిని గుర్తించి వారికి.. గొర్రెలు, బర్రెలు, ట్రాలీ, ప్యాసింజర్ ఆటోలు, కిరాణా షాపులు తదితర స్వయం ఉపాధి పనుల కోసం ప్రభుత్వం ఆర్థిక చేయూతనందించింది. అయితే లబ్ది పొందిన వారు తమ వ్యాపారాలు చేసుకుంటూనే బెల్ట్ షాపులనూ నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ దందాను కట్టడి చేసేందుకు ఎక్సైజ్ శాఖ తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహిస్తుండటంతో బెల్ట్ దందా జోరుగా కొనసాగుతూనే ఉంది.

వైన్ షాపుల కనుసన్నల్లోనే..

వైన్ షాపుల కనుసన్నల్లోనే బెల్ట్ దందా కొనసాగుతున్నట్టు ఆరోపణలు వినివస్తున్నాయి. మండల కేంద్రంలో రెండు బ్రాండ్ షాపులున్నాయి. అందులో ఒకటి రిటైల్, రెండవది బ్రాండ్ షాప్. ఓ వైన్ షాపు ఓనర్ తనకు కావాల్సిన వారి బెల్ట్ షాపునకు నేరుగా స్టాకు పంపిస్తున్నట్టు బాహటంగానే ప్రచారం సాగుతోంది. వైన్ షాపు యజమానులే గ్రామాలు, తండాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అక్కడికి నేరుగా సరఫరా చేస్తున్నట్టు సమాచారం. నిబంధనల మేరకు ఒక్కరికి ఆరు ఫుల్ బాటిళ్లనే విక్రయించాలి. అందుకు విరుద్ధంగా పదుల సంఖ్యలో ఫుల్ బాటిళ్లను, క్వాటర్లు, నచ్చిన బ్రాండ్లు బెల్ట్ షాపునకు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. వైన్ షాపుల యజమానుల నిర్వాకంతో పలు గ్రామాలు, తండాలు, కాలనీల్లో రోజుకో కొత్త బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నట్టు ప్రజలు వాపోతున్నారు. కానీ ఏ ఒక్క అధికారి కూడా బెల్ట్ షాపులపై కేసు నమోదు చేసిన పాపానపోలేదని పలు ప్రజాసంఘాల నాయకులు, డ్వాక్రా మహిళలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎలక్షన్ కోడ్‌లో మందు అమ్మకుండా కట్టడి చేయాలని వాళ్లు డిమాండ్ చేశారు.

నిరంతరం తనిఖీలు చేస్తున్నాం : బి. భాస్కర్, తొర్రూర్ ఎక్సైజ్ సీఐ



బెల్ట్ షాపులు నిర్వహించడం నేరం. ఎప్పటికప్పుడు దాడులు చేస్తూనే ఉన్నాం. దొరిన మద్యాన్ని సీజ్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. అయితే వైన్ షాపులే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఆధారాలు మాకు దొరకడం లేదు. ఆధారాలతో ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత వైన్ షాపులపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదు. ప్రజలు అప్రమత్తంగా ఉండి బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేయాలి.

మరిన్ని పతకాలు సాధించాలి

- కోచ్ గోపీచంద్ ఆశాభావం
- ప్రణయ్, సాత్విక్‌కు ఘన సన్మానం



హైదరాబాద్: ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన తెలుగు రాష్ట్ర షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్, సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డికి ఘనంగా సత్కరించారు. పుల్లెల గోపాచంద్ అకాడమీలో బుధవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో వీరిని అకాడమీ అధికారులు, తోటి షట్లర్లు పూల దండలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా కోచ్ గోపీచంద్ మాట్లాడుతూ.. పురుషుల డబుల్స్‌లో చిరాగ్-సాత్విక్ టాప్-1కు చేరుకోవడం చిరస్మరణీయమని, సింగిల్స్‌లో ప్రణయ్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడని అన్నారు. ఇక ఆసియా క్రీడల పురుషుల డబుల్స్‌లో సాత్విక్.. చిరాగ్ శెట్టితో కలిసి స్వర్ణ పతకం సాధించగా.. హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ సింగిల్స్‌లో కాంస్య పతకం నెగ్గాడు. భారత్ బ్యాడ్మింటన్ జట్టుకు టీమ్ విభాగంలో రజత పతకం దక్కింది.

మరో ఐదేండ్లు మహిళల సింగిల్స్‌లో
ప్లేయర్స్ వెలుగులోకి రావడం కష్టమే..

పుల్లెల గోపీచంద్ అకాడమీలో సౌకర్యాలు భేష్..
మాజీ నంబర్‌వన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్



మహిళా బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ షాకింగ్ కామెంట్స్ చేశారు. పుల్లెల గోపీచంద్ అకాడమీలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో మరో ఐదేండ్లు ప్లేయర్స్ వెలుగులోకి రావడం కష్టమేనన్నారు. తనకు, పివి సింధుకు ఆకాశానికి, భూమికి మధ్య ఉన్న వ్యత్యాసం ఉందని, పుల్లెల గోపీచంద్ అకాడమీలో సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ఆసియా క్రీడల్లో భారత్‌కు బ్యాడ్మింటన్ విభాగంలో మూడు పతకాలు దక్కాయని, అవన్నీ పురుషుల విభాగంలో దక్కాయి కానీ.. మహిళల కేటగిరీలో ఒక్క పతకం దక్కకపోవడానికి ఇదే నిదర్శనమని ఆమె తెలిపారు. తాను ఒకప్పుడు సింగిల్స్ విభాగంలో నంబర్‌వన్‌గా వెలుగొందానని, ఒలింపిక్స్‌లోనూ పతకం సాధించగలిగానని తెలిపారు. అలాగే పివి సింధు ఒలింపిక్స్‌లో రెండుసార్లు పతకం సాధించిందని, అలాగే సింగిల్స్‌లో చిరస్మరణీయ విజయాలను సొంతం చేసుకొని టాప్-2 చేరుకోగలిగిందని కొనియాడారు. ఆ తర్వాత సింధు ఫామ్ కోల్పోవడం, తాను గాయాలబారిన పడి ఫామ్ కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసియా క్రీడల్లో మహిళల సింగిల్స్, టీమ్ విభాగాల్లో ఒక్క పతకం సాధించకపోవడానికి ఇవే ప్రధాన కారణాలని పేర్కొంది. ఈ కార్యక్రమంలో సైనా నెహ్వాల్ భర్త పారుపల్లి కశ్యప్, సలహాదారు గురుసాయిదత్, మాజీ అంతర్జాతీయ క్రీడాకారులు విజయ్ లాన్సే, అనుప్ శ్రీధర్ పాల్గొన్నారు.



రోహిట్

సెంచరీతోపాటు అత్యధిక సిక్సర్లు బాదిన హిట్‌మన్
ఆఫ్ఘనిస్తాన్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు
బుమ్రాకు నాలుగు వికెట్లు

న్యూఢిల్లీ: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. అరుణ్‌జైట్లీ మైదానంలో బుధవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన రోహిత్ శర్మ తొలిగా బౌలింగ్ ఎంచుకోగా.. ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 272పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో భారత్ 35ఓవర్లలో కేవలం 2వికెట్లు కోల్పోయి 273పరుగులు చేసి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. ఆఫ్ఘన్ జట్టులో కెప్టెన్ షాహిదీ(80), అజ్మతుల్లా(62) అర్ధసెంచరీలు నమోదు చేయగా.. భారతజట్టులో కెప్టెన్ రోహిత్ శర్మ(132) హవా నడిచింది. ఆ తర్వాత విరాట్ కోహ్లి(55నాటౌట్) టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఆఫ్ఘన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆఫ్ఘన్ జట్టు 63 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న దశలో అజ్మతుల్లాతో కలిసి 4వ వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. షాహిది 88 బంతుల్లో 8ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో 89 పరుగులు చేసి కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అజ్మతుల్లా 69బంతుల్లో 62పరుగులు చేశాడు. అతడి స్కోరులో 2 ఫోర్లు, 4 సిక్సర్లున్నాయి. చివర్లో నబీ(19), రషీద్ ఖాన్(16), ముజీబ్(10) ఇలా వచ్చి అలా వెళ్లారు. బుమ్రాకు నాలుగు, హార్దిక్‌కు రెండు, కుల్దీప్, శార్దూల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

రోహిత్ రికార్డుల మోత..

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీతో వన్డే ప్రపంచకప్‌లో మూడు రికార్డులను తన పేర లిఖించుకున్నాడు. వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా తరఫున తక్కువ బంతుల్లో సెంచరీ చేయడంతోపాటు, అత్యధిక సెంచరీలు చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. అలాగే ఓవరాల్‌కే వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన తొలి బ్యాటర్‌గానూ రోహిత్ నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్‌పై కేవలం 63 బంతుల్లోనే సెంచరీ కొట్టిన రోహిత్.. ప్రపంచకప్‌లో ఏడో శతకం కొట్టిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్(6 సెంచరీలు) రికార్డును అధిగమించాడు. సచిన్ 44 ఇన్నింగ్స్‌లో 6 సెంచరీలు చేయగా.. రోహిత్ శర్మ కేవలం 19 ఇన్నింగ్స్‌లోనే 7సార్లు శతకాలు బాదాడు. ఇక భారత్ తరఫున వన్డే ప్రపంచకప్‌లో వేగవంతమైన సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా కూడా రోహిత్ నిలిచాడు. రోహిత్ 63 బంతుల్లో సెంచరీ చేయగా.. అంతకుముందు కపిల్ దేవ్ 72 బంతుల్లో సెంచరీ ఫీట్‌ను తుడిచేశాడు. అలాగే మూడుఫార్మాట్‌లలో కలిపి 551 సిక్సర్లు కొట్టిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో క్రిస్ గేల్(550సిక్సర్లు) రికార్డును తుడిచేశాడు.

కట్టడి చేసిన బుమ్రా

బ్యాటర్ల స్వర్గధామైన అరుణ్‌జైట్లీ మైదానంలో ఆఫ్ఘనిస్తాన్ జట్టును కట్టడి చేయడంలో బుమ్రా సఫలీకృతుడయ్యాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆఫ్ఘనిస్థాన్ జట్టు తొలి మూడు వికెట్లను 63పరుగుల్లోపే చేజార్చుకుంది. ఆ తర్వాత 4వ వికెట్‌కు కెప్టెన్ షాహిదీ(80), అజ్మతుల్లా(62) కలిసి 121పరుగులు జతచేశారు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత బుమ్రా ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్లను కట్టడి చేశాడు. తొలుత జద్రాన్ వికెట్‌ను కూల్చిన బుమ్రా.. చివర్లో నబీ, ముజీబుర్, రషీద్‌లను పెవీలియన్‌కు పంపి ఆ జట్టు భారీస్కోర్ చేయకుండా నిరోధించాడు. పేసర్ బుమ్రా ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి ఆఫ్ఘన్ జోరుకు కళ్లెం వేశాడు. 4 వికెట్లు తీసిన బుమ్రాకు తోడు.. హార్దిక్ పాండ్యాకు రెండు, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. 9 ఓవర్లలో ఒక్క వికెట్ తీయకపోగా.. 76పరుగులు సమర్పించుకొన్నాడు. దీంతో ఆఫ్ఘన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 272 పరుగులు చేసింది.

స్కోర్‌బోర్డు..



ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి)శార్దూల్ (బి)హార్దిక్ 21, జద్రాన్ (సి)రాహుల్ (బి)బుమ్రా 22, రహమత్ (ఎల్‌బి)శార్దూల్ 16, షాహిదీ (ఎల్‌బి)కుల్దీప్ 80, అజ్మతుల్లా (బి)హార్దిక్ 62, నబీ (ఎల్‌బి)బుమ్రా 19, నజీబుల్లా (సి)కోహ్లి (బి)బుమ్రా 2, రషీద్ (సి)కుల్దీప్ (బి)బుమ్రా 16, ముజీబ్ (నాటౌట్) 10, నవీన్-ఉల్-హక్ (నాటౌట్) 9, అదనం 15. (50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 272పరుగులు.

వికెట్ల పతనం: 1/32, 2/53, 3/63, 4/184, 5/225, 6/229, 7/235, 8/261

బౌలింగ్: బుమ్రా 10-0-39-4, సిరాజ్ 9-0-76-0, హార్దిక్ 7-0-43-2, శార్దూల్ 6-0-31-1, కుల్దీప్ 10-0-40-1, జడేజా 8-0-38-0

ఇండియా ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (బి)రషీద్ ఖాన్ 131, ఇషాన్ కిషన్ (సి)జద్రాన్ (బి)రషీద్ ఖాన్ 47, విరాట్ కోహ్లి (నాటౌట్) 55, శ్రేయస్ (నాటౌట్) 25, అదనం 15. (35ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 273పరుగులు.

వికెట్ల పతనం: 1/156, 2/205

బౌలింగ్: ఫరూఖీ 6-0-50-0, ముజీబ్ 8-0-64-0, నవీన్-ఉల్-హక్ 5-0-31-0, అజ్మతుల్లా 4-0-34-0, మహ్మద్ నబీ 4-0-32-0, రషీద్ ఖాన్ 8-0-37-2.

పాయింట్ల పట్టిక

వ.స.	దేశం	ఆ	గె	ఓ	పా	నె.ర.
1.	న్యూజిలాండ్	2	2	0	4	+1.95
2.	భారత్	2	2	0	4	+1.50
3.	పాకిస్తాన్	2	2	0	4	+0.92
4.	దక్షిణాఫ్రికా	1	1	0	2	+2.04
5.	ఇంగ్లండ్	2	1	1	2	+0.55
6.	బంగ్లాదేశ్	2	1	1	2	-0.65
7.	ఆస్ట్రేలియా	1	0	1	0	-0.88
8.	శ్రీలంక	2	0	2	0	-1.16
9.	నెదర్లాండ్స్	2	0	2	0	-1.80
10.	ఆఫ్ఘనిస్తాన్	2	0	2	0	-1.90

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర:నెట్‌రన్‌రేట్



ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ
హాకీ మహిళల జట్టు ఇదే!

భువనేశ్వర్: 6వ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే భారత మహిళల జట్టును హాకీ ఇండియా(హెచ్‌ఐ) బుధవారం వెల్లడించింది. హాకీ ఇండియా ప్రకటించిన 20మంది ఆటగాళ్లతో కూడిన జట్టుకు గోల్ కీపర్ సవిత పునియా కెప్టెన్, డీప్ గ్రేస్ ఎక్కా వైస్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో భారత్‌తోపాటు జపాన్, చైనా, కొరియా, మలేషియా, థాయ్‌లాండ్ జట్లు పాల్గొనున్నాయి. మొత్తం 6జట్లు ఉన్న పూల్ లీగ్‌లో ఒక్కో జట్టు మిగిలిన ఐదు జట్లతో ఒక్కో మ్యాచ్‌లో తలపడనుంది. ఇటీవల ముగిసిన ఆసియా క్రీడల్లో సవిత నేతృత్వంలోని భారత మహిళలజట్టు కాంస్య పతకాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఇక బ్యాకప్ ప్లేయర్స్‌గా షర్మిలా దేవి, విఠల్ ఫల్కేలకు చోటు దక్కింది. భారత్ ఆతిథ్యమిచ్చే ఈ టోర్నమెంట్ ఈనెల 27నుంచి నవంబర్ 5వరకు జరగనుండగా... టీమ్ కోచ్‌గా జన్నెకే స్కోప్‌మన్ వ్యవహరించనున్నారు. డిఫెండింగ్ ఛాంపియన జపాన్ జట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌ను కొరియాతో తలపడనుండగా.. కొరియా జట్టు 2010, 2011, 2016లలో టైటిల్ విజేతగా నిలిచింది.

జట్టు...

గోల్‌కీపర్స్ : సవిత(కెప్టెన్), బిచూ దేవి ఖరిబన్
డిఫెండర్లు : నిక్కీ ప్రధాన్, ఉదిత, ఇషికా చౌదరి, డీప్ గ్రేస్ ఎక్కా(వైస్ కెప్టెన్)
మిడ్‌ఫీల్డర్లు : నిషా, సలీమా తెతె, నేహా, నవ్‌నీత్ కౌర్, సోనికా, మౌనిక, జ్యోతి, బల్జీత్ కౌర్
ఫార్వర్డ్స్ : లాల్‌రెమిసిమి, సంగీత కుమారి, దీపిక, వందన కటారియా
బ్యాకప్ ప్లేయర్స్: షర్మిలా దేవి, వైశాలి విఠల్

షెడ్యూల్..

28(శని)	: భారత్ X మలేషియా
30(సోమ)	: భారత్ X చైనా
31(మంగళ)	: భారత్ X జపాన్.
నవంబర్ 2	: భారత్ X కొరియా
4(శని)	: సెమీఫైనల్స్
5(ఆది)	: ఫైనల్


అమితాబ్ బచ్చన్

కల్కిలో..
గురూజీగా అమితాబ్

ప్రభాస్, నాగ్‌అశ్విన్, వైజయంతి మూవీస్ వంటి క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న మైథాలజీ ఇన్స్పైర్డ్ ఫ్యూచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ గ్లోబల్ ఫిల్మ్ 'కల్కి 2898 ఎడి'. ఇందులో బాలీవుడ్ బిగ్‌బి అమితాబ్ బచ్చన్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. బుధవారం బిగ్ బి బర్త్‌డే సందర్భంగా ఓ ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా ఈ చిత్ర బృందం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది.
పోస్టర్‌లో అమితాబ్ బచ్చన్ ఒక గుహలో తన ముఖాన్ని గుడ్డతో కప్పి, చేతిలో కర్రతో నిలబడి ఉన్న సాధువుగా కనిపించారు. ఆయన కళ్ళను చూస్తే ఫెరోషియస్ కనిపిస్తున్నారు. బిగ్ బి కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటాని కూడా ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.
ఈ చిత్ర ఫస్ట్ గ్లింప్స్ 2023 శాన్ డియాగో కామిక్-కాన్‌లో లాంచ్ చేశారు. ఫస్ట్ గ్లింప్స్‌కి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభించింది.
వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్విన్ దత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2024 ప్రథమార్థంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

నవచిత్రం

హే.. బుజ్జి బంగారం

పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల కలయికలో తొలి సారిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రం 'ఆదికేశవ'. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. శ్రీకాంత్ ఎన్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే 'సిత్తరాల సిత్రావతి' అనే పాట విడుదలై, వైరల్‌గా మారింది. ఆ పాటలోని శ్రీలీల, పంజా వైష్ణవ్ తేజ్ డ్యాన్స్ మూమెంట్‌లు కూడా వైరల్‌గా మారి ప్రేక్షకుల మెప్పు పొందాయి.
ఇప్పుడు, ఈ చిత్ర బృందం 'హే బుజ్జి బంగారం' అనే మెలోడీని రిలీజ్ చేసింది. ఈ పాట అబ్బాయి ప్రేమను తెలుపుతూ సాగింది. జి.వి.ప్రకాష్ సంగీతం ఈ రొమాంటిక్ పాటకి ఓ కొత్త అనుభూతిని జోడించింది.
ఈ పాటకు సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి ఎంతో అర్థవంతమైన, అద్భుతమైన సాహిత్యాన్ని అందించగా, అర్మాన్ మాలిక్, యామిని ఘంటసాల ఎంతో అందంగా ఆలపించారు. జోజు జార్జ్, అపర్ణా దాస్ ఈ సినిమాతో తెలుగు సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.


వైష్ణవ్ తేజ్, శ్రీలీల

నీతోనే నేను
రిలీజ్‌కి రెడీ


వికాశ్ వశిష్ట, మోక్ష

వికాశ్ వశిష్ట హీరోగా, మోక్ష, కుషిత కళ్లపు హీరోయిన్లుగా శ్రీమామిడి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అంజిరామ్ దర్శకత్వంలో ఎమ్.సుధాకర్ రెడ్డి నిర్మించిన చిత్రం 'నీతోనే నేను'. ఈనెల 13న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మెదక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
నిర్మాత ఎమ్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, 'నా టీమ్‌తో కలిసి సినిమాను చూశాం. సినిమా చాలా బావుందని చెప్పారు. కచ్చితంగా ఈ సినిమాను చూసిన మెదక్ వాళ్లందరూ...మా ప్రాంతవాసి చేసిన సినిమా అని గొప్పగా చెప్పుకుంటారు. మంచి సినిమా చూశామని ప్రేక్షకులు చెబుతారు' అని అన్నారు. "మెదక్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించటం చాలా ఆనందంగా ఉంది. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నామని గర్వంగా చెప్పగలం' అని దర్శకుడు అంజిరామ్ చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎమ్.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "సమాజాన్ని గొప్పగా తీర్చి దిద్దే టీచర్స్‌కి సంబంధించిన కథతో ఈ సినిమా చేశాం. సెన్సార్ సభ్యులు కూడా మూవీని అప్రిషియేట్ చేశారు' అని తెలిపారు.

సార.. ఓ ఛాలెంజింగ్ రోల్


నూపుర్ సనన్

రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ వంటి భిన్న కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్స్. ఈనెల 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన నూపుర్ సనన్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..
'ఇందులో నా పాత్ర పేరు సార. మార్వాడీ అమ్మాయి. సోల్ ఫుల్ క్యారెక్టర్. తను ఎవరినైనా ప్రేమిస్తే వారి కోసం ఏదైనా చేసే అమ్మాయి. ఇది నా మొదటి సినిమా. నా పాత్ర కమర్షియల్‌గా ఉంటూనే నటనకు కూడా స్కోప్ ఉన్న రోల్. మొదటి సినిమాకే ఇలాంటి ఛాలెంజింగ్ పాత్ర దొరకడం ఆనందంగా ఉంది. రవితేజ సినిమాలో చేయడం, 'కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2' లాంటి పాన్ ఇండియా విజయాలు ఇచ్చిన అభిషేక్ అగర్వాల్ ప్రొడక్షన్‌లో ఈ సినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు వంశీ నా పాత్ర కోసం దాదాపు 200 మందిని ఆడిషన్స్ చేశారని తెలిసింది. ఈ పాత్రకు నేను యాప్ట్‌గా ఉంటానని ఆయన బిలీవ్ చేయడం నాకు చాలా నమ్మకాన్ని ఇచ్చింది. సాయి పల్లవి అంటే చాలా ఇష్టం. 'ఫిదా' చూసి ఫిదా అయిపోయాను. అలాగే అనుష్క శెట్టి, కీర్తి సురేష్, ఇక హీరోల్లో నాని, రామ్ పోతినేని, విశ్వక్ సేన్ కూడా ఇష్టం. భవిష్యత్‌లో అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. అలాగే ఒక బలమైన ఫీమేల్ ఓరియంటెడ్ సినిమా చేయాలనేది నా కల. ప్రస్తుతం నవాజుద్దీన్ సిద్ధిఖీతో ఓ సినిమా చేస్తున్నాను'.

ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే సినిమా


మల్లి

శివ కంఠమనేని హీరోగా 'భద్రాద్రి', 'కత్తి' చిత్రాల ఫేమ్ మల్లి దర్శకత్వం వహించిన సినిమా 'మధురపూడి గ్రామం అనే నేను'. క్యాథలిన్ గౌడ హీరోయిన్‌గా నటించింది. ముప్పా వెంకయ్య చౌదరి సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మల్లి మీడియాతో సంభాషించారు.
'ప్రతీ మనిషికి ఒక ఆత్మ ఉంటుంది. అలానే ఓ ఊరికి కూడా ఆత్మ ఉంటే ఎలా ఉంటుంది? ఉంటే దాని కథ ఏంటి? అనేది సినిమాలో చూపించాం. డిఫరెంట్ స్క్రీన్ ప్లే బేస్ట్ సినిమా ఇది. అలాగే పూర్తిగా రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది. ఇది ఒక ఊరిలో జరిగిన కథ కాబట్టి ఇందులో స్నేహం, పాలిటిక్స్, యాక్షన్, ఎమోషన్ ఇలా ఒక ఊరిలో ఏమైతే ఎగ్జైటింగ్ అంశాలు ఉంటాయో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. అలాగే హీరో హీరోయిన్ల మధ్య ఒక మంచి లవ్ స్టోరీ కూడా ఉంటుంది. మణిశర్మతో నాకు చాలా ఏళ్ల అనుబంధం ఉంది. సినిమా అద్భుతంగా వచ్చిందని ఆయన ప్రశంసించడం చాలా ఆనందంగా అనిపించింది. ఆయన సంగీతం సినిమాకు ప్రధాన బలం. హీరో శివ కంఠమనేని నా కథకు పర్‌ఫెక్ట్‌గా సెట్ అవుతారు కదా? అని అప్రోచ్ అయ్యాను. కథ విన్నారు. ఆయనకు బాగా నచ్చింది. ఇందులో సూరి పాత్రని ఆయన అద్భుతంగా పోషించారు. ఆ క్యారెక్టర్ కోసం నెల్లూరు యాసను ప్రాక్టీస్ చేశారు. సినిమా మొదలు కాగానే మధురపూడి గ్రామంలోకి ప్రేక్షకుడు ప్రయాణిస్తాడు. ఏదో ఒక పాత్రతో ప్రతీ ఒక్కరూ కనెక్ట్ అవుతారు. గంట నలభై నిమిషాలు నెక్స్ట్ ఏం జరగబోతుందా అని ఉత్కంఠతతో చూస్తారు. బయటకు వచ్చేటప్పుడు ఒక మంచి సినిమా చూశాం అనే ఫీల్‌తో వస్తారు. హీరోయిన్ క్యాథలిన్ గౌడ పూర్తిగా డీ గ్లామరస్ రోల్‌లో అద్భుతంగా నటించింది'.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



కత్రినా కైఫ్

జోయా తప్ప ఇంకెవ్వరూ చేయలేరు

బాలీవుడ్ కథానాయిక కత్రినా కైఫ్ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో తొలి లేడీ స్పై ఆఫీసర్‌గా నటించారు. వైఆర్ఎఫ్ బ్యానర్‌లో రూపొందిన టైగర్ ఫ్రాంచైజీలో సల్మాన్ ఖాన్ పోషించిన టైగర్ పాత్రకు దీటుగా ఉండే జోయా పాత్రలో కత్రినా అద్భుతంగా ఒదిగిపోయారు. ఈ ఫ్రాంచైజీలో ఇప్పటి వరకు 'ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై' చిత్రాలు రూపొందితే, అందులో జోయా పాత్రలో కత్రినా నటించిన తీరుకి యావత్ సినీ ప్రపంచం ప్రశంసల వర్షాన్ని కురిపించాయి. ఈ టైగర్ ఫ్రాంచైజీలో జోయా పాత్రను కత్రినా కైఫ్ తప్ప మరొకరు చేయలేరనేలా యష్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ ఆమెను ప్రశంసిస్తూ 'టైగర్ 3' చిత్రం నుంచి జోయా పాత్రలో నటిస్తోన్న కత్రినా కైఫ్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా కత్రినా మాట్లాడుతూ, "వైఆర్ఎఫ్ సంస్థ రూపొందిస్తోన్న స్పై యూనివర్స్‌లో తొలి లేడీ స్పై పాత్ర జోయా. ఆ పాత్రను నేను పోషించటం ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను. భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగిపోయే జోయా క్యారెక్టర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అంతే కాదు.. ఆమె సహృదయం కలది. తనవారిని రక్షించుకుంటూనే విధేయతను చూపగల మనస్తత్వం ఆమె సొంతం. తన అవసరం ఉన్న ప్రతీ చోట ప్రత్యక్షం కావటంతో పాటు అక్కడ మానవత్వాన్ని చూపుతుంటుంది. జోయా పాత్రను పోషించటం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ప్రతి సినిమా నాకొక పరీక్షగానే భావిస్తాను. అందులో ఈ సినిమా కూడా ఉంది. ఈసారి ఇందులో యాక్షన్ సన్నివేశాలు నెక్ట్స్ లెవల్లో ఉండాలని ముందుగానే భావించాం. ఇప్పటి వరకు నేను చేసిన సినిమాల్లో శారీరకంగా ఎక్కువ కష్టపడింది ఈ సినిమాకే. నా పాత్ర ధైర్యంతో, సవాళ్లను ఎదుర్కొనేలా, బలంగా ముందుకు సాగేలా ఉంటుంది. ఈ జోయా పాత్రను స్క్రీన్స్‌పై చూసేటప్పుడు ఆడియెన్స్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అని అన్నారు. ఈ చిత్రాన్ని ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. మనీష్ శర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా దీపావళి సందర్భంగా విడుదలకు రెడీ అవుతోంది.

నవచిత్రం

సీట్ ఎడ్జ్ థ్రిల్లర్.. గాడ్



నయనతార, జయం రవి

'తనీ ఒరువన్' వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ తర్వాత జయం రవి, నయనతార హీరో, హీరోయిన్లుగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'గాడ్'. ఐ.అహ్మద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సుధన్ సుందరం, జి.జయరాం, సి.హెచ్.సతీష్ కుమార్ నిర్మాతలు. తమిళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రం ఈనెల 13న తెలుగులో రిలీజ్ కానుంది.

ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైన సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, 'క్రైమ్ థ్రిల్లర్ చిత్రాలకు ప్రేక్షకుల్లో ఎప్పుడూ ఓ ఆదరణ ఉంటుంది. ఆ కోవలో తమిళంలో విడుదలైన మంచి విజయాన్ని సాధించిన 'ఇరైవన్' చిత్రాన్ని తెలుగులో 'గాడ్' అనే పేరుతో విడుదల చేస్తున్నాం. సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. రన్ టైమ్‌ను 2 గంటల 16 నిమిషాలుగా ఫిక్స్ చేశాం. హిట్ పెయిర్‌గా పేరు తెచ్చుకున్న జయం రవి, నయనతార ఇందులో మళ్లీ జత కట్టారు. ఈనెల 13న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఆసాంతం సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా మెప్పిస్తుంది' అని చెప్పారు.



కార్తికేయన్, ఎస్.జె.సూర్య, రాఘవ లారెన్స్, కార్తీక్ సుబ్బరాజు

డబుల్ థ్రిల్ ఇచ్చే చిత్రం

రాఘవ లారెన్స్, ఎస్.జె.సూర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హై యాక్షన్ డ్రామా చిత్రం 'జిగర్ తండ డబుల్ ఎక్స్'. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని కార్తికేయన్ నిర్మించారు. తమిళ్, తెలుగు, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని మేకర్స్ దీపావళికి రిలీజ్ చేస్తున్నారు. మంగళవారం ఈ చిత్రం నుంచి 'కోరమీసం' అనే పాటను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత కార్తికేయన్ మాట్లాడుతూ, ' ఇది చాలా మంచి సినిమా. వంద కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తీసుకొస్తున్నాం. ఈ సినిమా ఒక పండుగలా ఉంటుంది. అందుకే దీపావళికి ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాం' అని తెలిపారు.

'నా గత చిత్రాల మాదిరిగానే 'జిగర్ తండ డబుల్ ఎక్స్'ను ఆదరిస్తారని ఆశిస్తున్నాను. నా కంటే ఎక్కువగా నా సినిమా మాట్లాడాలి. 'జిగర్ తండ'లో చూసిన దానికంటే డబుల్ ఎక్స్ రేంజ్‌లో సినిమా ఉంటుంది. ఇది సీక్వెల్ అని చెప్పలేం. ఫస్ట్ పార్ట్‌లో సేతు పాత్ర (బాబీ సింహా క్యారెక్టర్)ను లారెన్స్ చేయాల్సింది. కానీ అప్పుడు కుదర్లేదు. ఈ సినిమా కోసం మళ్లీ లారెన్స్‌ని అడిగాను. ఈ సినిమాలో లారెన్స్ గ్యాంగ్ స్టర్‌లా.. ఎస్ జే సూర్య ఫిల్మ్ మేకర్‌లా కనిపిస్తారు. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయి' అని దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ అన్నారు. ఎస్ జే సూర్య మాట్లాడుతూ, 'ఈ సినిమా నాకు ఎంతో స్పెషల్. మొదటి పార్ట్ ఫుల్ సక్సెస్ అయింది. కార్తీక్ సుబ్బరాజ్ అంటే ఏంటో ఆ సినిమా నిరూపించింది. ఇప్పుడు లారెన్స్ చేస్తుండటంతో అది తమిళ, తెలుగు, హిందీ సినిమాగా మారింది' అని చెప్పారు. 'ఈ సినిమా కోసం ఓ ఊర్లో రోడ్డు, బ్రిడ్జ్ నిర్మించారు మా నిర్మాత. ఆయన మంచి మనసు కోసమైనా ఈ చిత్రం బాగా ఆడాలి' అని రాఘవ లారెన్స్ తెలిపారు.

నా లుక్‌కి మార్లిన్ మన్రో ప్రేరణ - మెహరీన్

అర్నాబ్ రే రచించిన 'సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ: అసెన్షన్' పుస్తకం ఆధారంగా 'సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ' సిరీస్‌ను రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది. దీనికి సుపర్న్ వర్మ సహ-దర్శకత్వం, సహ-రచయిత. మిలన్ లుథ్రియా తొలిసారిగా ఓటీటీ దర్శకుడిగా ఈ భారీ మాస్ ఎంటర్‌టైనర్‌తో అరంగేట్రం చేశారు. ఇది ఈనెల 13 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ప్రసారం కానుంది. తాహిర్ రాజ్ భాసిన్, అంజుమ్ శర్మ, వినయ్ పాఠక్, నిశాంత్ దహియా, అనుప్రియ గోయెంకా, మౌని రాయ్, హర్లీన్ సేథీ, మెహరీన్ పిర్జాదా ముఖ్య పాత్రలు పోషించారు.



మెహరీన్

తన పాత్ర గురించి మెహరీన్ మాట్లాడుతూ, 'నా లుక్‌కి ఆడ్రీ, మార్లిన్ మన్రో ప్రేరణ. మిలన్ లుథ్రియా దర్శకత్వానికి సంబంధించిన సిగ్నేచర్ స్టైల్‌లలో ఇదొకటి. తను ప్రతి పాత్రకి ఓ ప్రత్యేక రూపాన్ని క్రియేట్ చేశారు. నేను పోషించిన సంజన పాత్ర లుక్ కోసం విగ్ ధరించాను. 50, 60ల నాటి దుస్తులే మంచి కూల్ లుక్‌ని ఇచ్చాయి. ఎంతో అమాయకత్వంతో ఉండే సంజన వంటి పాత్రకు తటస్థ రంగులు, సహజమైన మేకప్ కరెక్ట్ అని దర్శకుడు భావించారు. అందుకే నా లుక్ సింపుల్‌గా ఉంది' అని చెప్పారు.

చాలా సహజంగా ఉండే యాక్షన్

బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం 'భగవంత్ కేసరి'. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీలీల కీలక పాత్ర పోషిస్తున్నారు.



వెంకట్

దసరా కానుకగా ఈనెల 19న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ అందించిన ఫైట్ మాస్టర్ వెంకట్ విలేకరులతో మాట్లాడుతూ, 'దర్శకుడు అనిల్ రావిపూడి ఈ కథ అనుకున్నప్పుడే బాలకృష్ణని కొత్తగా చూపించాలని అనుకున్నారు. బాలకృష్ణ స్పీడ్‌ని పట్టుకొని హాలీవుడ్ స్టైల్‌లో చాలా సహజంగా యాక్షన్‌ని డిజైన్ చేశాను. ఇందులో ఎక్కువ కట్స్‌ని ప్లాన్ చేసుకోలేదు. స్లో మోషన్ షాట్స్‌ని తగ్గించేశాం. బాలకృష్ణ ప్రతి సినిమాలో ఒక ప్రత్యేక ఆయుధం ఉంటుంది. ఇందులో ఉన్న ఆయుధం ఆలోచన డైరెక్టర్ అనిల్ గారిదే. కథ, పాత్ర రాసుకున్నప్పుడే ఆ వెపన్ గురించి ఉంది. ఆయన ఫ్యాక్టరీలో పని చేస్తారు. దీని కోసం చాలా అద్భుతమైన సెట్ చేశారు. అక్కడ ఉన్న వాటితోనే ఒక ఆయుధం తయారు చేస్తారు. ఆ ఎపిసోడ్ టెర్రిఫిక్‌గా వచ్చింది. ఇందులో ఇంటర్వెల్‌కి ముందు వచ్చే సీక్వెన్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉంటుంది. బాలకృష్ణతో 'పైసా వసూల్, వీరసింహారెడ్డి' చిత్రాలు చేశాను. ఆయన బాడీ లాంగ్వేజ్ మీద పట్టు దొరికింది. యాక్షన్ సీక్వెన్స్‌లు చాలా క్రిస్ప్‌గా ఉంటాయి.. అదే సమయంలో చాలా ఇంపాక్ట్ ఫుల్‌గానూ ఉంటాయి. బాలయ్యతో పాటు అర్జున్ రాంపాల్‌తో ఇంటెన్స్ క్లైమాక్స్ సీక్వెన్స్ ఉంది. వీళ్లిద్దరి మధ్య వచ్చే యాక్షన్ సీన్ ..టగ్ ఆఫ్ వార్‌గా ఉంటుంది. షైన్ స్క్రీన్స్ నిర్మాతలు హరీష్, సాహు మాపై పూర్తి నమ్మకం ఉంచారు. ఎక్కడా రాజీపడలేదు. ప్రతి యాక్షన్‌కి సెట్ వేశాం. ఏడు అద్భుతమైన సెట్స్, దాదాపు ఎనిమిది యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. అన్నీ అద్భుతంగా వచ్చాయి' అని అన్నారు.

ఫిదా పాటకి అనూహ్య స్పందన

కార్తీక్ రత్నం హీరోగా , సుప్యర్థ సింగ్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్న చిత్రం 'లింగోచ్చా'. ఆనంద్ బడాని దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీకాల ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై యాదగిరి రాజు నిర్మించారు. జె నీలిమ ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, మల్లేష్ కంజర్ల సహ నిర్మాతగా వ్యవహరించారు.

వరల్డ్ వైడ్‌గా ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది. నిర్మాత మాట్లాడుతూ,' ఈనెల 27న రిలీజ్ అవుతున్న మా సినిమా మంచి సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

సినిమా బాగా వచ్చింది. ప్రొడ్యూసర్లు ఎక్కడా కాంప్ర మైజ్ అవ్వకుండా సినిమాని చాలా గ్రాండ్‌గా నిర్మించారు. అలాగే కార్తీక్ రత్నాన్ని చాలా కొత్తగా చూడొచ్చు. తనకి మంచి ఫ్యూచర్ ఉంది' అని దర్శకుడు ఆనంద్ చెప్పారు. హీరో కార్తీక్ రత్నం మాట్లాడుతూ, 'ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుంది. దర్శక, నిర్మాతలు అద్భుతంగా తెరకెక్కించారు. ఇప్పుడు రిలీజ్ అయిన 'ఫిదా..' సాంగ్ కూడా మంచి ఆదరణ పొందడం ఆనందంగా ఉంది' అని తెలిపారు. ఉత్తేజ్, తాగుబోతు రమేష్, కునాల్ కౌషిక్ . కె, ఫిదా మౌగాల్, ప్రేమ్ సుమన్, భల్వీర్ సింగ్, పటాస్ సద్దామ్, కె. నరసింహ(మిమిక్రి ఆర్టిస్ట్), ఇస్మాయిల్ భాయ్, ఫిష్ వెంకట్, కళా సాగర్, శరత్ కుమార్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి సంగీతం : బికాజ్ రాజ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ ఆర్. సౌర్య.



కార్తీక్ రత్నం

చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టారు?

- నారా లోకేశ్‌ను అడిగిన కేంద్ర మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బుధవారం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం జగన్ కక్ష సాధింపు చర్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. చంద్రబాబుపై కేసులు, ట్రయల్ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు పరిధిలో వివిధ కేసులకు సంబంధించి జరుగుతున్న విచారణ గురించి లోకేశ్ వివరించారు. చంద్రబాబును అరెస్ట్ చేసి విచారణ పేరుతో వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఆఖరికి తన తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణీని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రికి తెలిపారు.

'చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టారు? మీపై ఎన్ని కేసులు పెట్టారు' అని ఈ సందర్భంగా అమిత్ షా లోకేశ్‌ను అడిగారు. చంద్రబాబు ఆరోగ్యంపై కూడా ఆయన ఆరా తీశారు. 73 ఏండ్ల వయసున్న వ్యక్తిని కేసుల పేరుతో ఇబ్బంది పెట్టడం మంచిది కాదని అమిత్ షా అభిప్రాయపడ్డారు. ఏపీలో జరుగుతోన్న పరిణామాలను తాను గమనిస్తున్నట్లు లోకేశ్‌కు చెప్పారు. ఈ సమావేశంలో లోకేశ్ వెంట కేంద్రమంత్రి.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఉన్నారు.

రెండో రోజు 6 గంటలు.. 47 ప్రశ్నలు

- ముగిసిన లోకేష్ సిఐడి విచారణ

అమరావతి : అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రెండో రోజు విచారణ బుధవారం ముగిసింది. ఉదయం పది గంటలకు ముందే తాడేపల్లిలోని సిఐడి క్యాంపు కార్యాలయానికి చేరుకున్న లోకేష్‌ను పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విచారించారు. మధ్యాహ్నం గంట భోజన విరామం ఇచ్చి ఆరు గంటలపాటు లోకేష్‌ను సిఐడి విచారించింది. మొదటి రోజు 50 ప్రశ్నలను అడిగిన సిఐడి, రెండో రోజు ఇన్నర్‌రింగ్ రోడ్డును పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో చూపుతూ.. 47 ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది.

నా తల్లి ఐటి రిటర్న్‌లు ఎలా వచ్చాయి? : లోకేష్

సిఐడి విచారణ అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. తమను ప్రభుత్వం వేధిస్తోందన్నారు. ఇప్పటి వరకూ స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి సాక్ష్యాలను సిఐడి చూపలేకపోయిందన్నారు.

మొదట రూ.3,200 కోట్లు అని ఆ తర్వాత రూ.370 కోట్లు అని, ఇప్పుడు తమ పార్టీ సభ్యత్వ రుసుముల మొత్తం రూ.27 కోట్లను చూపి ఇదే ఆధారమంటున్నారని అన్నారు. ఈ కేసులో ఎగ్జిక్యూటివ్ అధికారులు అయిన అజయ్ కల్లాం, గుజరాత్‌కు వెళ్లి సిమెన్స్ ప్రాజెక్టు బాగుందని నివేదిక ఇచ్చిన ప్రేమచంద్రారెడ్డి పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు లేవన్నారు. పాలసీ మేకర్ అయిన నాటి ముఖ్యమంత్రిని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తమకు గానీ, తన తల్లీదండ్రుల ఖాతాల్లోగానీ, చివరకు బంధువుల ఖాతాల్లోగానీ ఒక్క రూపాయి వచ్చినా చూపించాలని సవాల్ చేశారు. విచారణ సందర్భంగా ఈ కేసులో సంబంధం లేని తన తల్లి భువనేశ్వరి ఐటి రిటర్న్‌లు చూపారని, వారు ఐటి రిటర్న్‌లు ఎలా తీసుకున్నారో చట్టపరంగా పోరాటం చేస్తామని అన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో భాగంగా రెండో రోజు కూడా మొదటి రోజు ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారని అన్నారు. అప్పట్లో ప్రభుత్వం ప్రతిపాదించిన ఇన్నర్ రింగ్ రోడ్డు వస్తే హెరిటేజ్ భూములు పోతున్నాయని తనకు ఓ నిజం ఈ విచారణలో తెలిసిందన్నారు. లింగమనేని రమేష్‌కు అద్దె చెల్లింపులపై తనను ప్రశ్నించారని, అద్దెకు తీసుకోవడం క్విడ్ ప్రోకో కిందకు ఎలా వస్తుందని అన్నారు. సిఆర్‌డిఎ, రాజధాని ఎంపిక నిర్ణయం వంటి తన శాఖకు సంబంధం లేని ప్రశ్నలు అడిగారని తెలిపారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయాలు, జిఓలు కోర్టు ఆదేశాలతో 99 ప్లాట్లకు ఇచ్చిన రిలాక్సేషన్ గురించి అడిగారన్నారు.

కేంద్రం కౌలు రైతులను ఆదుకోవాలి

రాష్ట్ర సదస్సులో సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



కాకినాడ: కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి ఆదుకోవాలని సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కౌలు రైతులు లేకుండా ఏ వ్యవసాయమూ సాగడం లేదని, నూటికి 80 శాతం మంది వాస్తవ సాగుదారులుగా కౌలు రైతు రైతులే ఉన్నారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని షాదీఖానా భవనంలో బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అధ్యక్షతన కౌలురైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో వి.శ్రీనివాసరావు ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. కౌలు రైతులను గుర్తించడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత రైతుల అప్పులు, ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని తెలిపారు. కనీసం బడ్జెట్లో కూడా కౌలు రైతుల ప్రస్తావన తీసుకురాకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రం అసమర్థత, చేతకానితనం, వివక్షత వల్ల కౌలు రైతులకు అన్నింటా అన్యాయం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కూడా కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కనీస గుర్తింపు కార్డులివ్వకుండా అన్యాయం చేస్తోందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలో 25 లక్షల కౌలు రైతులు ఉంటే, వారిలో 5.20 లక్షల మందికి మాత్రమే గుర్తింపు కార్డులు ఇచ్చారని తెలిపారు. 1.80 లక్షల మందికి మాత్రమే బ్యాంకులు రుణాలు వచ్చాయన్నారు. అవి కూడా నకిలీ గుర్తింపు కార్డులు తెచ్చుకుని భూస్వాములు, ధనికులు మాత్రమే లబ్ధి పొందుతున్నారని విమర్శించారు. ఇలాంటి ఫేక్ కార్డులన్నీ తీసేస్తే లక్షలోపే వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు రుణాలు అందుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ఏడాది వర్షాభావంతో పంటలు సక్రమంగా పండని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఉత్పత్తి కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కౌలు రైతులను ఆదుకోవడానికి చట్ట సవరణ చేయాలని, ప్రభుత్వం రుణ విమోచన చట్టాన్ని తీసుకొచ్చి ఆదుకోవాలని, ప్రత్యేక కౌలు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలూ కౌలు రైతుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. మరో ముఖ్యవక్త, రైతు స్వరాజ్య వేదిక జాతీయ నాయకులు విస్సా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో కౌలు రైతులకు రుణాలు అందని పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు తమ సర్వేలో తేలిందన్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందని పరిస్థితుల్లో అప్పుల పాలవుతున్న సందర్భాలను గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,200 మంది రైతులను సర్వే చేయగా వీరిలో 366 మందికి (8.8 శాతం) మాత్రమే గుర్తింపు కార్డులు అందాయన్నారు. మూడు శాతం మందికి మాత్రమే రైతు భరోసా అందుతోందని వివరించారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా స్పందించలేదన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో చర్చకు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడంలో, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఈ సదస్సులో సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్ర మాల్యాద్రి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా నాయకులు కె.కృష్ణవేణి, సీపీఐ(ఎం) నాయకులు, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంతకంతకూ మాంద్యంలోకి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

- హెచ్చరించిన ఐఎంఎఫ్



న్యూయార్క్ : అధిక వడ్డీ రేట్లు, ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, పెరుగుతున్న భౌగోళిక, రాజకీయ విభేదాలు వీటన్నింటి ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంతకంతకు మాంద్యంలోకి జారుతోందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) హెచ్చరించింది. 2024లో అంతర్జాతీయ ఆర్థిక వృద్ధిరేటు 2.9శాతానికి పరిమితం అవుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఈ ఏడాది ఇది మూడు శాతంగా వుంటుందని భావించింది. 2022లో 3.5శాతగా వున్న వృద్ధిరేటు అంచనాలు ఈ ఏడాదికి 3శాతానికి తగ్గాయి. అయితే ఈ ఏడాది జులైలోని అంచనాలకు ఇప్పటికీ ఎలాంటి మార్పు లేదు.

2020లో ప్రపంచవ్యాప్తంగా సంభవించిన కోవిడ్ మహమ్మారితో మొత్తంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఛిద్రమైందని, దాన్నుండి ఇంకా పూర్తిగా కోలుకోవాల్సి వుండగానే ఈ ఎదురు దెబ్బలు తగులుతున్నాయని పేర్కొంది. కరోనాకు ముందుకాలంతో పోలిస్తే, 2020 నుండి కరోనా, ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో సహా పలు ఎదురు దెబ్బలతో ప్రపంచ ఆర్థిక ఉత్పత్తి 3.7 లక్షల కోట్ల యూరోల మేరకు కుదించుకుపోయిందని ఐఎంఎఫ్ పేర్కొంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కుంటుతోందని ఐఎంఎఫ్ ముఖ్య ఆర్థికవేత్త పియర్రె ఆలీవర్ ఈ వారంలో హెచ్చరించారు. మొరాకోలోని మరకేష్ నగరంలో ఈ వారంలో ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ సమావేశాలకు ముందు ఆయన విలేకర్లతో మాట్లాడారు.

ఇదిలావుండగా, చైనా ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది 5శాతం పెరుగుతుందని అంచనా వేశారు. వచ్చే ఏడాదికి ఇది 4.2శాతమే వుంటుందని భావిస్తున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది 2.1శాతం వృద్ధి చెందుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. వచ్చే ఏడాదికి ఇది 1.5శాతంగానే వుంటుందని పేర్కొంది.


పట్టాలు తప్పిన నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్

- ఢిల్లీ నుంచి కామాఖ్య వెళ్తుండగా ప్రమాదం





బక్సర్ : ఢిల్లీ నుంచి కామాఖ్య వెళ్తున్న బక్సర్‌లో నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది , సమాచారం ప్రకారం, రైలులోని ఒక బోగీ బోల్తా పడింది . రెండు ఏసీ కోచ్‌లు ట్రాక్‌పై నుంచి దూసుకెళ్లాయి. రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే రైల్వే శాఖ అధికారులు, రిలీఫ్ రెస్క్యూ టీం ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రస్తుతం ఘటనకు గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంలో 70 మంది ప్రయాణికులు గాయపడినట్టు సమాచారం. క్షతగాత్రులను ప్రభుత్వఆస్పత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నదని అధికారులు తెలిపారు.



బీహార్‌లోని బక్సర్ జిల్లాలో ఢిల్లీలోని ఆనంద్ విహార్ స్టేషన్ నుంచి గౌహతిలోని కామాఖ్య స్టేషన్‌కు వెళ్తున్న నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైంది. ఇక్కడ మూడు కోచ్‌లు పట్టాలు తప్పాయి. ప్రస్తుతం ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. హెల్ప్‌లైన్ నంబర్లు పీఎన్‌బీకు 9771449971, డీఎన్ఆర్ ు 8905697493, ఏఆర్ఏ ు 8306182542, సీఓఎంఎల్ - 7759070004 జారీ చేశారు.

17, 18 తేదీల్లో బీజింగ్‌లో బెల్ట్ అండ్ రోడ్ ఫోరం సమావేశాలు



బీజింగ్ : ఈ నెల 17, 18 తేదీల్లో బీజింగ్‌లో జరగనున్న బెల్ట్ అండ్ రోడ్ ఫోరమ్ మూడవ సమావేశానికి చైనా ఆతిథ్యమిస్తుందని విదేశాంగ శాఖ బుధవారం తెలిపింది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బిఆర్ఐ) 10వ వార్షికోత్సవం సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. లాటిన్ అమెరికా, ఆఫ్రికాలతో సహా వర్ధమాన దేశాలకు చెందిన పలువురు ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరవుతారని భావిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా బీజింగ్‌లో జిన్‌పింగ్‌తో స మావేశమై ఆ తర్వాత ఈ సమావేశాలకు హాజరవుతారని భావిస్తున్నారు. భూ, సముద్ర మార్గాల ద్వారా ఆఫ్రికా, యూరప్‌లతో ఆసియాను అనుసంధానించేందుకు దశాబ్ద కాలం క్రితం చైనా బిఆర్ఐ పేరుతో అంతర్జాతీయ మౌలిక వసతుల అభివృద్ధి వ్యూహాన్ని ప్రారంభించింది. ఇప్పటివరకు 150కి పైగా దేశాలతో, 30కి పైగా అంతర్జాతీయ సంస్థలతో బిఆర్ఐ సహకార పత్రంపై సంతకాలు చేసినట్లు చైనా విదేశాంగ శాఖ తెలిపింది.